ఆంధ్ర సచిత్ర వారపత్రిక




30-11-79
75 పైసలు

ఎన్నో కప్పుల కమ్మని
చిక్కని టీ కోసం


మా కుటుంబానికి,
ఎన్నో కప్పుల కమ్మని
చిక్కని టీ--రుబీకి
మా కృతజ్ఞతలు !





లిప్టన్
రుబీ
డస్ట్

LRDC/CAS.1/78 TEL



" కొట్టొచ్చేటట్లున్న రూపం!"

లోకం పోకడ

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938 – 1972]
శుక్రవారం : 30-11-'79
సిద్ధార్థినామ సం. మార్గశిర శు. ద్వాదశి
సంపుటము 73 : సంచిక 14
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
*
పోస్టులో ఏడాది చందా రు. 41-60
ఆరు మాసాల చందా రు. 20-80
విడి ప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ఉత్తరాలు

ముఖచిత్రం

ఈవారం 9.11.79 అందాలొలికించే సుజాత సుమధుర శృంగారంతో ఒలికిన ముఖచిత్రంగల 'ఆంధ్రసచిత్రవారపత్రిక' చాలా ఆకర్షణీయంగా వుంది. ముఖ్యంగా వీరు సాహిత్య ప్రాకారాలను [illegible] ప్రతిబింబించే కవితలు ప్రచురిస్తున్నందుకు మీకు మా అభినందనలు!

అక్కరాజు ప్రఫుల్లచంద్ర, వి. రాజేంద్రప్రసాద్, నాగభూషణం, శ్రీమతి వెంకటరమణ దేవి [ధర్మవరం]

అం. బా. నం.

అంతరాలు మరచి
త్యాగాలు చేయక, ద
ర్పాలు మాని జీవితాన్ని పూలబాటలా
తీర్చిదిద్దుకో... అప్పుడే ఆ
యుగమైనా ధైర్యంగా ఎదిరించు!
బాధల మరచిపోవి
ఒంటిగా [illegible]
అయినప్పటికీ జయించు
సంపాదనకోసం [illegible]
స్వేచ్ఛ సంతృప్తితో మన, మ
త్సరాలు మాని నీ జీవితానికి
రంగులు దిద్దుకో!!. . . .
—బి.వి.యల్ యన్. ప్రసాదరావు [[illegible]]

కథలు

సుజాత ముఖచిత్రంతో వెలువడిన సచిత్రవారపత్రిక [9.11.79] చూడముచ్చటగా వున్నది. ఊహల్లోని లోకంలోపల చాలా బాగున్నది. గల్పిక కథ కూడా బాగానే వున్నది.

కె. పద్మావతమ్మ [ఒంగోలు]

శీర్షికలు

16.11.79 ఆంధ్రపత్రిక [సీ.పీ.] లో కథలు మా మాదిరిగానే వున్నాయి. ఊహల్లోని కొన్ని అంశాలను కూడా లోకంలో చూస్తున్నారు. ఈవారం మధ్యపేజీలో ఫోటోలు బాగున్నాయి. బహుమతులు ఎక్కువగా నిర్ణయించారు. కొత్త సీరియల్ కొరకు ఎదురుచూస్తున్నాము.

కాండం రమేష్ [పరకాల]

శ్రీ తెన్నేటి విశ్వనాథం అస్తమయం

'విశ్వనాథంగార్ని' వరించని పదవి లేదు— కాని ఆయన "నీతి" కోసం "ప్రజల"కోసం వదులుకొనని పదవి లేదు. రాజకీయాలలో నీతి సూత్రాలకి తావు కల్పించిన నిష్కళంక దేశనాయకుడు, గాంధేయవాది, ప్రకాశం పంతులు గారి వెలికాగా — ఆంధ్రులు గర్వించదగ్గ నాయకుడు — శ్రీ 'తెన్నేటి' తన 84 వ ఏట నవంబర్ పదవ తేదీ రాత్రి విశాఖపట్నంలో "గుండెపోటు"తో కీర్తిశేషులైనారు. వారి "మృతి" యావత్ తరుణంలో ఆంధ్రులకే గాక భారత దేశానికే తీరని లోటు, అని రాష్ట్రపతి మొదలు సామాన్య పౌరుని వరకూ అంతా ఆ మహనీయుని దివ్య స్మృతికి శ్రద్ధాంజలి ఘటించారు— ఈ "ప్రజల మనిషి" చివరి రోజు దాకా ప్రజాహిత కార్యక్రమాలలో పాల్గొంటూనే వున్నారు. ★

సీరియల్

9.11.79 వారపత్రిక ముఖచిత్రం అయిన సుజాత ముఖచిత్రం చాలా అందముగా వున్నది. మీరు ప్రచురిస్తున్న సీరియల్సు 'ప్రేమపాశం', 'సుదూర తీరాలు' చాలా ఆసక్తికరంగా వున్నవి.

పి. రమణమ్మ [పిఠాపురం]

30-11-1979 శుక్రవారం మొదలు
6-12-1979 గురువారం వరకు

వారఫలం

మేషం : [illegible] సహాయం [illegible] లాభి. ఈవారం తీరికలేదు. ప్రోత్సాహం లభిస్తుంది. [illegible] వేసేలా అవకాశమున్నది. స్నేహితుల [illegible], [illegible] అదనం, ప్రయాణం, [illegible] వారం. రాజకీయ [illegible] [illegible] సమయం లభిస్తుంది. స్త్రీలకు [illegible] [illegible] గలదు.

వృషభం : మాటకు విలువ [illegible], పలుకుబడిలో మంచి పేరు, మంచితో [illegible] వారం. మీకు గల ప్రజ్ఞ [illegible] వారం. కృషి చేయండి. వ్యాపారస్తులైతే అధిక లాభం పొందండి. ఉద్యోగంలో [illegible].

[illegible] తగదు. ముఖ్య మిత్ర సంప్రదింపు, అందు వల్ల తలంపు [illegible] సుముఖత కనిపిస్తుంది. ఆయుర్వేద [illegible] కూడా లభించే వారం. స్త్రీలకు కళారంగ [illegible], సంతాన లాభం గలదు.

మిథునం : [illegible] [illegible], ధన విష [illegible] [illegible] [illegible] వీలు. [illegible] [illegible] కలదు. [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] గాని, [illegible] తీరిగాన్నైనా మీ తాలూకు వస్తు [illegible] [illegible] స్త్రీలకు: ఉద్యోగంలోని వారికి మరీ అనుకూల ఫలితాలుంటాయి.

కర్కాటకం : మంచినా, మనలు కొత్త ప్రవృత్తి మీది. అలాగే నడుచుకోండి. అనుకూల పరిస్థితులుంటాయి. రచనా విధానంలో, లాభ దాయకమయిన వారం. ఏ విధంగా చూసినా రాశి, మూలింటి స్థితిగతులను శత్రు గ్రహాల [illegible] తలంచిన పనులు సాఫీగా జరుగుటయే గాక, ఆనందోత్సాహాలుంటాయి. స్త్రీలకు: సర్వత్ర సుఖాభివృద్ధి, ద్రవ్య లాభం చెప్పవచ్చు.

సింహం : [illegible] కొంతకాలం [illegible], ఆరోగ్యం కూడా [illegible] [illegible]. [illegible] [illegible] విధాల లాభదాయకం. వ్యాపారానుకూలత చెప్పవచ్చు. అప్రయత్నంగా ధనం సమకూరే వార్త [illegible]. ముఖ్య బంధువులు ఇంటికి [illegible], ప్రముఖంగా ముఖ్య విషయాన్ని గూర్చి చర్చించటం జరుగుతుంది. స్త్రీలకు : ప్రతి విషయంలో మేలే జరుగుతుంది.

వారఫలం

కన్య : ఆరోగ్య విషయం జాగ్రత్త! ఉద్యోగ సంబంధంగా కొంచెం అననుకూలత సంభవించవచ్చు. ఋణదాతల వత్తిడి చెప్పుకోవచ్చు. అధిక వ్యయం కూడా సంభవమే. మనోవేదనకు, వికలతకు, ఈవారం దారితీయవచ్చు. స్త్రీలకు: ఉద్యోగ వృత్తులలో సామాన్య ఫలం సమకూరుతుంది.

తుల : వ్యయ రాశిలో స్థితుడైన అంగారకుని బాధ, వేధ సమకూడే కాలం ప్రారంభించింది. వ్యయం అధికంగా ఉండే అవకాశం కూడా ఉండవచ్చు. ప్రతిపక్షంవారి, కక్ష తీర్చుకొనే ప్రయత్నిస్తారు. అనేక విధాల జాగ్రత్త పడటం న్యాయం. స్వల్పాదాయం లేకపోలేదు. స్త్రీలకు: మనోవాంఛిత కార్యం అనుకూలమయ్యే వారం.

వృశ్చికం: పోయిన వారానికన్నా, అన్ని విషయాలలో, సుగుణమేర్పడే అవకాశమున్నది. కనిపించకపోయిన వస్తువులు గాని, అప్పుగా ఇచ్చిన ద్రవ్యంగాని, చేతికందే గ్రహబలమున్నది. ఇరుగు పొరుగులతో, వాద ప్రతివాదాలుండవచ్చు. ఉద్యోగం సాఫీగా నడుస్తుంది. వ్యాపారంలో చెప్పుకోదగిన అనుకూలత ఏర్పడవచ్చు. స్త్రీలకు: గృహ కార్యభారం అధికం. లాభం, ఉత్సాహం ఈవారం సంభవం.

ధనుస్సు : రాజకీయవాదులకు మేలైన వారం. గ్రామాల్లోగాని, పట్టణాల్లోగాని, వ్యాపారం చేసే వారికి, అనేక విధాల లాభంచేకూరుతుంది. ముఖ్య మిత్రులతో, బంధువులతో, ఇంటికి రాగలరు. శాంతంగా, విషయ పరిష్కారానికి దిగండి. స్త్రీలు: ప్రయత్నించి, ప్రతికార్యాన్ని సాధించుకోగల్గుతారు. ఉద్యోగాభివృద్ధి చెప్పవచ్చు.

మకరం : ఆరోగ్య లోపం లేకుంటే, ఇదివరకటి, రాశ్యాధిపతి బాధ కొంత తగ్గుతుంది. చవకా మీరు కోరిన పనులు నెరవేరేసమయం. వారాంతంలో, మీ మనోరథం నెరవేరే మార్గమున్నది. అధికారుల వలన సమకూడవలసిన పనులు నెరవేరుతాయి. స్త్రీలకు: ఉద్యోగాభివృద్ధి చెప్పవచ్చు. ధనయుక్తులైతే, కృషి రాణించగలరు.

కుంభం : తీర్థయాత్రా ప్రసంగం చాలామంది విషయంలో చెప్పవచ్చు. సరదాగా వారం గడిచిపోతుంది. నిర్మాణ కార్యక్రమం అంతరాయం లేకుండా నెరవేరుతుంది. వృత్తి, ఉద్యోగాలలో అనుకూలత చెప్పవచ్చు. అభిలాషలు, వ్యాపారరీత్యా చాలామంది ఈ రాశిచెందినవారు ఆర్జించగలరు. స్త్రీలకు: తలచిన కోరికలు నెరవేరుతాయి.

మీనం : రాశికి, అధిపతి గురు గ్రహానుకూల్యత వలన వారం మధ్యలో ధనమార్జించవచ్చు. వృత్తిలో చాలమందికి అభివృద్ధి చెప్పవచ్చు. కొందరు ముఖస్తుతి చేసేవారు దగ్గర చేరవచ్చు. వారివారి నుండి తప్పించుకోవాలి. స్త్రీలకు: సర్వదా అనుకూలమైన వారం ఈ వారం.

— విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రి

ప్రాక్టీసు పెట్టాడు



శ్రీరంగం

సీరియల్

(గత సంచిక తరువాయి)

డాక్టర్ పొద్దున్నే తయారయి తొమ్మిది న్నరకు క్లినిక్ తెరిచేడు. షట్టర్ తనే తీసి ఖాళీ కప్పులు తీసుకుపొమ్మని హోటలు కుర్రాడికి కబురు పెట్టేడు. ఇంజక్షను సిరింజీలూ, నీడిల్సూ బాయిల్ చేసి సరిగ్గా తొమ్మిదింటికి కుర్చీలో కూర్చున్నాడు. బోర్డు మీద తొమ్మిదినుంచి అని ఉంది. 'ఇక యిప్పుడో అప్పుడో పేషంటు వస్తాడు!' అని చూస్తూ 'ఏవాళ యిద్దరు వస్తే చాలు. కొద్దిగా ఎంకరేజింగ్‌గా ఉంటుంది' అని ఆలోచిస్తూ రోడ్డు వైపు చూసేడు. రోడ్డు మీద వచ్చివెళ్ళే వాళ్ళు తన్నే చూసుకుంటూ వెళ్తున్నారు. కొద్దిగా యిబ్బంది అనిపించింది. అసలు క్లినిక్ అంటే యిలా ఉండకూడదు. కనీసం రెండు గదులు అయినా ఉండాలి. ముందర గది పేషంట్లు వెయిట్ చేసేందుకు. రెండోగది డాక్టరిది. యిలా వొక్క గదిలో డాక్టరూ పేషంట్లూ అవస్థ పడాలంటే కొద్దిగా కష్టమే. తను యీ గది చూసినప్పుడే రెండు గదులు ఉంటే బాగుంటుంది అనుకున్నాడు. మనసులోని ఆ మాటను బయట పెట్టకుండా 'అద్దె ఎంతండీ?' అన్నాడు.

'డబ్బై' అన్నాడు వోనరు.

ఇక రెండోగది గురించి మాట్లాడలేదు. ఇంటి యజమానే తనతో 'మీకు ఈ ఒక్క గదే సరిపోదనుకుంటే వెనక యింకోగది ఉంది. అదికూడా తీసుకోవచ్చు!' అన్నాడు.

తను 'ప్రస్తుతం సరిపోతుందిలేండి.' అని వెంటనే జవాబిచ్చి అద్దె డబ్బైనుంచి అరవైకి దింపేందుకు అష్టకష్టాలూ పడవలసి వచ్చింది. తను తాళం తీసుకున్నప్పుడే యింటి వోనరు 'డాక్టరుబాబూ మీరు వచ్చే ముందు యీ గదిలో నూనె దుకాణం వొకడు పెట్టుకున్నాడు. అతను చాలా యిబ్బంది పెట్టేడనుకోండి. వొక్క నెలా అద్దె సరిగ్గా యిచ్చిన పాపాన పోలేదు. అప్పుడో ఐదు — అప్పుడో పది—అతని దగ్గరనించి తీసుకోవలసి వచ్చేది. యిచ్చింది రాసుకోడు. జ్ఞాపకం పెట్టుకోడు. పైగా అనుకున్న అద్దెకంటే చిల్లరమల్లరగా ఎక్కువే తీసుకొంటారు! అని దెబ్బలాట. మూనెళ్ళు చాలా బాధపడి పోయేను. మొదట, వాడు అద్దె యివ్వడానికే పనికి రాడనుకున్నా! దివాలా తీసిన తర్వాత తెలిసింది వాడు నూనె అమ్ముకోడానికి కూడా పనికిరాడని! వాడు ఖాళీ చేసిన రోజున పండుగే చేసుకున్నా. ఇంతకూ చెప్పొచ్చేది ఏంటంటే, నేను రిటైరైపోయేను. నా కుటుంబం అంతా ఈ అద్దెల మీదే ఆధారపడ్డవాళ్ళం. ఫస్టు అయిందంటే, పాలవాడూ, రేషనువాడూ, చాకలివాడూ, బొగ్గులవాడూ, అందరూ యింటి ముందరే నిలబడ్తారు. నువ్వు ఫస్టు ఉదయం అయినా, సాయంత్రం అయినా అద్దె ఇవ్వకపోతే చాలా యిబ్బంది పడిపోతాం. నేను ప్రతి ఫస్టుకూ వొక రోజు ముందే వచ్చి నీకు జ్ఞాపకం చేస్తానులే' అన్నాడు.

ఫర్నీచరువాడు మరీ మించేడు. 'నాకు—డాక్టర్లకు ఫర్నీచర్ యివ్వాలంటే భయంగా ఉంటుంది. ఏ డాక్టరు జాతకం ఎప్పుడు తిరుగుతుందో చెప్పలేం. వొక్కొక్కళ్ళ జాతకం అసలే తిరగదు. యీ ఊళ్ళో యిప్పుడు ఉన్న పెద్ద డాక్టర్లందరూ— మొదట్లో నా దగ్గర ఫర్నీచర్ అద్దెకు తీసుకున్నవాళ్ళే. కొంతమంది కట్టుబట్టలతో యీ ఊర్లో కాలుపెట్టినవాళ్ళు ఉన్నారు. యీ రోజు బిల్డింగులు మీద బిల్డింగులు కట్టేసేరు. కాని కొంత మంది ఆ వొచ్చిన కట్టు బట్టలతోనే యింకా ఉన్నారు. వాళ్ళను చూస్తే నా కనిపిస్తుంది, ఏ గుమాస్తా ఉద్యోగానికి వెళ్ళినా వీళ్ళ జీవితం యింత అధ్వాన్నంగా ఉండేది కాదని. ఆ దురదృష్ట జాతకులే నన్ను నా బిజినెస్‌లో చాలా భయపెట్టేసేరు. వాళ్ళు ఫర్నీచరూ యివ్వరు, అద్దే కట్టరు. అందుకే నేను రెండుసార్లు ఆలోచిస్తాను' అన్నాడు.

వీళ్ళందరిలో మందులషాపు వాడంటే తనకు గౌరవం. తను వెళ్ళి తన్నుతాను పరిచయం చేసుకుని — నేను డిస్పెన్సరీ తెరుస్తాను మందులు అప్పుమీద యివ్వగలరా? అనగానే వాడు చిరునవ్వు ముఖంతో 'తీసుకోండి' అంటూ రెండో ఆలోచనలేకుండా యిచ్చేసేడు.

తను మందుల లిస్టు యిస్తూ 'నీకు యిదివర్లో నాతో పరిచయంలేదు. అలాంటిది నీవు నాకు రెండు వందలదాకా ఖరీదుచేసే యీ మందులు అప్పుల మీద ఎలా యిస్తున్నావు?'

'డాక్టర్ మీరు ఏమీ అనుకోకపోతే నేనొక మాట చెప్పనా'

'చెప్పు' అన్నాడు.

'నేను అప్పిస్తున్నాను అని యిస్తే అది తిరిగి వొచ్చేదాకా బాధ—కాని నేను యిది అప్పుగా యివ్వటంలేదు అనుకుంటే యిక బాధేలేదు. డాక్టర్ బాధ కలగడం, కలగక పోవడం మనం చేసే పనిలో కాదు, దాన్ని తీసుకొనే భావంలో ఉంది.'

అప్పుడు అనుకున్నాడు తను. యీ మనిషి మహాలోతు మనిషి! చేయెత్తి దండం పెట్టవలసిన మనిషనీ.


తను యీ క్లినిక్ అప్పుమీదే తెరిచేడు. యీ అప్పులు తీరాలంటే...? సిగరెట్ తీసి వెలిగించేడు. అప్పుడే డిస్పెన్సరీకి వొచ్చి వొక గంటయింది. ఎవర్నూ రాలేదు. టైము పాస్ కావటంలేదు.

ఏదైనా పుస్తకం ఉన్నా బాగుండేది. రేపటినించి తను యింటినుంచి ఏమయినా తెచ్చుకోవాలి— చదువుకొనేందుకు — అని

జరిగినకథ 1: కొత్తగా డిగ్రీ పుచ్చుకున్న డాక్టర్ సుదర్శనం డిస్పెన్సరీ పెడ్తాడు. కాలనీలో తను కుటుంబానికి ఇరుగు పొరుగుగా వున్న శివయ్య, వెంకట్రామయ్యల తగాదాకు పరిష్కారం సూచిస్తాడు.

అనుకుంటూండగానే వొక జావా మోటార్ సైకిలు శబ్దం చేస్తూ డిస్పెన్సరీ ముందు ఆగింది. నిత్తూ పొడవూ ఉన్న వ్యక్తి మోటార్ సైకిల్ మీదనించి దిగి బ్యాగ్ తీసుకుని లోనికి వచ్చి తమ్మ విష్ చేసి అతని విజిటింగ్ కార్డు అందించేడు. దాన్ని చూపి కూర్చోండి అన్నాడు.

అతను కూర్చోని రెండు మూడు ప్రశ్నలు తన గురించి వేసి బ్యాగ్ తెరిచి పాంప్లెట్లు అందిస్తూ మందుల గురించి చెప్పసాగేడు.



ఆ కంపెనీ చిన్ని మందులు తయారు చేస్తుందోగాని—సరిగ్గా అరగంట మందుల గురించి మాట్లాడి వొక రెండు నొప్పుల మాత్రలు, వొక పది వేర్వేరు మందుల గురించి కాయితాలు అందించి 'డాక్టర్ ఆల్ ది బెస్ట్' అంటూ వెళ్లిపోయాడు.

టైము పదకొండు అయింది. ఇంకొక సిగిరెట్టు వెలిగిద్దామా అని అనుకుంటూంటే, పాత లాగూచొక్కా మాసిపోయిన గడ్డంతో— బాగా క్షీణించిపోయిన వ్యక్తి లోనికి వచ్చి జేబులోంచి యింజక్షన్ బుడ్డి తీసి యిచ్చేడు.

తను ఆబుడ్డి అందుకుని పేరు చూసేడు. అది స్ట్రెప్టోమైసిన్ యింజక్షన్! 'యింజక్షను తీసుకుంటావా?' అన్నాడు.

'మీరే తీసుకోండి' అన్నాడతను.

'ఏమేం అంటున్నావో నాకర్థం కాలేదు' అని చెప్పేలోగానే 'అర్థరూపాయివ్వండి. చాలు' అన్నాడు అతను.

తను 'నీకు యీ యింజక్షను ఎక్కడిది?' అంటూ అడిగేడు.

'నాదే. ఫ్యాక్టరీలో పది యిచ్చేరు తీసుకో' అని.

"మరి తీసుకోకుండా అమ్మేస్తున్నావేంటి?"

'డబ్బు అవసరం వొచ్చింది అని పోనీ నలభై పైసలు యివ్వండి' అన్నాడు.

'యిది దేనికి యిస్తారో తెలుసా?' అన్నాడు.

'డాక్టర్ మీరు కొంటారా లేదా?'

"అదికాదయ్యా!"

'పోనీ ముప్పై పైసలివ్వండి' అన్నాడు. తను చాలా నష్టపోతున్నాననే ముఖంతో.

'నేను ఆ యింజక్షను నీకు చేస్తాను. డబ్బేం యివ్వక్కరలేదులే!' అన్నాడతను.

'అయితే మీరు కొనరన్నమాట' అని అతను తన చేతిలోని యింజక్షను తీసుకుని దగ్గుకుంటూ వెళ్లిపోయేడు.

తనకు చాలా బాధనిపించింది. వీడు ఫ్యాక్టరీలో కూలీలా కన్పిస్తున్నాడు. వీడి టీబీ జబ్బుగురించి ఫ్యాక్టరివాళ్లు పదిరోజుల కోసారి పనిచేసే యింజక్షన్లు యిస్తే వీళ్లు తిండికీ, అర్ధకూ వాటిని అమ్ముకుంటారు. నలభై పైసల యింజక్షన్ ముప్పై పైసలకు అమ్మితే ఎవరు కొనకుండా ఉంటారు? టీబీ ఉన్నవాడ్ని దగ్గరకు రానివ్వరు. అలాంటి జబ్బుకు కష్టపడి నయం చేసుకోనేదిపోయి, నయం చేసే మందుల్ని అమ్ముకు తినే వీళ్లను ఏం అనాలి?—ప్చ్.. ప్చ్...

ఆలోచిస్తున్న తనకు డిస్పెన్సరీ ముందు పెద్ద కోలాహలం వినిపించింది. వొక మనిషిని రిక్షాలోంచి యిద్దరు మోసుకొచ్చి బెంచీమీద పడుకోబెట్టేరు. అతన్ని యిలా పడుకోబెట్టేరో లేదో వొక నలుగురు ఆడవాళ్లు అరుపులు కేకలతో మెట్లెక్కి వొచ్చి బెంచీమీద ఉన్న అతని చుట్టూచేరి ఏడవసాగేరు.

తను లేచి వాళ్లమధ్యకు వెళ్లి ఏం సంగతో తెలుసుకొనేలోపల వొక గుబురు మీసాల వ్యక్తి పరిగెత్తుకుంటూ వచ్చి 'వొరేయ్ యీ డిస్పెన్సరీ కాదురా! పక్క వీధిలో డాక్టరుబాబు దగ్గరికి తీసికెళ్లండి అంటే 'యిక్కడికి తెచ్చేరేంటి? ఏరి వెదవలారా ఎత్తుకురండి' అని అన్నాడో లేదో పడుక్కున అతన్ని అందరూ మోసేసి రిక్షాలో కూర్చోపెట్టి తీసుకు వెళ్లిపోయేరు.

వీళ్ల అరుపులకి, ఏడుపులకి, ప్రక్క దుకాణాల్లోంచి తలలు బయటికి పెట్టి చూస్తున్న కొద్దిమంది ముందూ, తన తల తీసేసి నట్టయింది. నవ్వుతున్నట్లుండే వాళ్ల చూపుల్ని తప్పించుకునేందుకూ అన్నట్టు తను కర్టనులోకి వెళ్లి అక్కడ స్టూలు మీద కూర్చుండి పోయేడు, మనసంతా వికారం అవుతూంటే!

పన్నెండుకాగానే డిస్పెన్సరీ యింకా తెరిచి ఉంచాలా వద్దా? అన్నసమస్య కొద్దిసేపు సతమతం చేసింది. ప్రొద్దుటినుంచీ వొక్క కేసురాలేదు. వొక్క కేసు చూస్తే తను మూడుమైళ్ల దూరంనుంచి వొచ్చిమూడు గంటలు కూర్చున్నందుకు బాధనిపించదు. కాని—బోర్డుమీద రాసిన టైములో రాని వాళ్లు టైము అయినతర్వాత వొస్తారా?

తను యిప్పటిదాకా వొంటరిగా లిప్పుడూ లేడు. లిప్పుడూ లివరో తనతో ఉండేవాలు చాలా మటుకు అలా ఉండడం సరదాగ ఉన్నా అప్పుడప్పుడు వొంటరిగా ఉండాలి

అన్న కాంక్షని తను వొకప్పుడే రాత్రి అన్నం తిన్న తర్వాత అలా కొండలమీదికి వెళ్ళి కూర్చొని తీర్చుకొనేందుకు ప్రయత్నించేవాడు. కాని ఇంట్లో వాళ్ళు చీకట్లో అలా కొండల మీద కెళ్ళి కూర్చోకు! అక్కడ పాములు తిరుగుతుంటాయి! అంటూ వెళ్ళేముందు వార్నింగులూ, వెళ్ళిన తర్వాత తిరిగివొచ్చేదాకా బెంగలూ—అందుకే తను ఎక్కువసేపు తృప్తిగా కూర్చోలేక పోయేవాడు. వొక్కసారి చిన్నదయినా నాకు కోరుకున్నంత వొంటరితనం లభిస్తుందా! అంటూ ఆలోచించేవాడు. కాని యిప్పుడో! తను భరించలేనంత ఏకాంతం. ఇది యింత వెగటుగా ఉంటుందని తనకు తెలియదు.

వాచీ చూసుకున్నాడు. పన్నెండుంబావు అయింది. ఇప్పుడు డిస్పెన్సరి మూసేసి మూడు మైళ్ళ దూరం వెళ్ళి నాలుగు



గంటలకు రావాలంటే? రెండు గంటలు దండగవుతుంది. కాని తను ప్రొద్దున్న కాఫీ త్రాగి వచ్చేసేడు. జేబులో హోటల్లో తినేందుకు సమృద్ధిగా డబ్బు కూడా లేదు. రేపటినించి కొంచెం పద్ధతి మార్చుకోవాలి.

ఇంట్లో ప్రొద్దున్నే అన్నం తినేసి మధ్యాహ్నానికి వొక రెండు రొట్టెలు కట్టితెచ్చుకుంటే, అవి యిక్కడే తినేసి పన్నెండు నించి నాలుగు దాకా యిక్కడే కూర్చోవచ్చు— అనుకుంటూ లేచి తలుపులు తాళంవేసి మెట్లు దిగుతూంటే, తనకో ఆలోచన వచ్చింది తను యీ వీధిలోంచి కాకుండా ప్రక్కవీధిలోంచి వెళితే! అలా తిరిగి వెళ్ళాలంటే బస్సుస్టాపు కొంచెం దూరం. అయినా పర్వాలేదు—అనుకుంటూ ప్రక్క సందులోంచి నడవసాగేడు. ప్రక్క సందులో కాలు పెట్టి నప్పటినించీ అతని కళ్ళన్నీ వొకే షాపు మీద కేంద్రీకరించబడ్డాయి. ఆ షాపు ముందర వలని వింటా సిడర్! ఆ షాపకి వేలాడుతూ పెద్ద రెడ్‌క్రాస్‌తో బోర్డు!

కొంచెం వేగంగా ఉన్న నడకను ఆ షాపు దగ్గర మెల్లనచేసి లోపలికి చూసేడు. ముందర హాలంతా జనంతో నిండి కిటకిటలాడుతూంది. సుదర్శనానికి కొంచెం అసూయ కలిగింది వీళ్ళలో వొక్క ఇద్దరు తనదగ్గరకు వొచ్చి ఉంటే!—యింతకంటే ఎక్కువజనం వొచ్చిన సంతోషం తనకు కలిగేది.

చిన్న తన దగ్గరకు వొచ్చిన వాళ్ళ మాటల్ని బట్టి, యితని ప్రాక్టీసు పడిపోతుంది అనుకున్నాడు. అంతేకాని యిలా "రోరింగ్"గా ఉంటుంది అనుకోలేదు! ఇదేం జనం! పిచ్చిజనం! యితను తప్పితే యీ పట్టణంలో డాక్టరు లేనట్లు యితని దగ్గర యిలా జనం ఎగబడుతున్నారేంటి?

తన ఆలోచనల్లోంచి మేల్కొల్పుతూ

త్వరలో
స్వయంవరం
సీరియల్

'డాక్టర్' అన్న పిలుపు.

ఆలోచనల్ని కాస్త వదిలించి తన్ను పలకరించిన వ్యక్తిని చూసేడు.

వరహరి డిస్పెన్సరీ మెట్లు దిగుతూ కనిపించేడు. చిన్న యితను యీ డాక్టరు గురించి హద్దూ పద్దూ లేకుండా మాట్లాడేడు. ఈరోజు తిరిగి యిక్కడే దూరేడు. తనకి కొంచెం కష్టం అనిపించింది.

తన భావాల్ని చదివేసినవాడిలా, 'డాక్టర్! నేను అలా బయటికి పనిమీద పొద్దునవగా వెళ్ళి—యిప్పుడే తల తిరగడం మొదలు పెట్టి నీ దగ్గరికి వద్దాం అని టైము చూసుకుంటే పన్నెండు అయిపోయింది. యిక నువ్వు ఉండవని గతిలేక యీయన దగ్గరికి వెళ్ళేను. బ్లడ్‌ప్రెషర్ ఉందని యింజక్షను పొడిచేసెడోయ్! అయినా సుదర్శనం నీవు వొంటిగంట దాకా ఎందుకు చెయ్యకూడదోయ్! పన్నెండు అంటే మరీ తక్కువయి పోయింది సమయం!'

'సరేలెండి'

'ఆ యీరోజు వింతమంది వొచ్చేరేంటి?"

'వొక్కరూ లేదు!'

'ఆ నా యింటి ప్రక్కవాళ్ళు వస్తా నన్నారోయ్ నీ గురించి చెప్పినతరువాత! ఎందుకు రాలేదో కనుక్కుని నేనే సాయంత్రం లాక్కొస్తాను. అలానే నా బ్లడ్ ప్రెషర్ వొకసారి చూపించుకోవాలి. డబ్బు లాగడం గురించి జబ్బులు అంటగట్టే డాక్టరుమీద నాకు నమ్మకంలేదు. సాయంత్రం వొస్తాను' అంటూ వెళ్ళిపోయేడు.

*   *   *

భోజనంచేసి వొక గంట యింట్లో అందర్తో మాట్లాడి వచ్చేముందు రెండు పాత పత్రికలు తీసుకున్నాడు. తన చెల్లెళ్ళూ తమ్ముళ్ళూ వాటిని చదివేసారు! తను కోప్పడేవాడు— క్లాసు పుస్తకాలు చదువుకోండిరా! అంటూ. అలాంటి తనే యీరోజు పత్రికలు తీసుకోబోతూంటే

భార్య విమల క్రొత్తగా చూస్తూ 'మీరు పత్రికలు ముట్టుకుంటున్నారేంటి ?' అంది.

'టైము పాసుకావడంలేదు విమలా' అన్నాడు.

'మీకు కూడా టైము పాసుకాకపోవడం ఏంటో తెలిసిందన్నమాట ?' అని కొంచెం ఎగతాళి ధోరణిలో అని 'పోనీ అంత కష్టంగా ఉంటే నేనూ మీతో వచ్చేస్తాను! ఇద్దరం పిచ్చాపాటీ కబుర్లు చెప్పుకోవచ్చు —మీరు బిజీ అయ్యేదాకా. అలా మధ్యలో నాకు కాంపౌండింగ్ నేర్పించండి.'

'ఇటు భార్య అటు కాంపౌండరూ రెండూ మవుతావా ? చూద్దాంలే!' అన్నాడు తను, నీ హాస్యం కట్టిపెట్టు అన్న ధోరణిలో.

'అంత తేలికగా తీసేయకండి నా మాటల్ని! మీరు వెళగానే నాకు ఏంపనీ ఉండదు. ఏమీ తోచదు! మీరు ఎప్పుడు వొస్తారా అని దిగులుతో ఎదురుచూస్తూ కూర్చోవాలి! ఇలాఅయితే మనం హాయిగా పొద్దుటినించీ రాత్రిదాకా కలిపి ఉండొచ్చు!'

విమల సత్యమే చెప్పింది. తన పెండ్లి అయి నాలుగేళ్ళయింది. తను మెడిసిన్ పూర్తిచేయకుండానే తండ్రి పట్టుబట్టి

ప్రాక్టీసు పెట్టిచూడు

పెళ్ళి చేయించేడు. మెడిసిన్ పూర్తి అయ్యే దాకా పొద్దుటినించీ సాయంత్రందాకా కాలేజీ — రాత్రిళ్ళు శ్రద్ధగా చదువు— తర్వాత హౌస్‌సర్జను — అది పూర్తికాగానే యీ ప్రయివేట్ ప్రాక్టీస్. ఆమెకు అంటూ యిప్పటివరకూ టైము ఏమీ యివ్వలేకపోయేడు.

భగవంతుడి దయవల్ల భవిష్యత్తులో తను డిస్పెన్సరీలో చాలా బిజీగా అయిపోతే అప్పుడు యిదివరలోలా తన గురించి ఆమెకు తిరిగి నిరీక్షణా వొంటరితనం ఎలాగూ తప్పవు! అనుకుంటూ 'సరే' అన్నాడు.

తను మూడు గంటలకు బయలుదేరే ముందు పత్రికలు చేతిలో పట్టుకుంటే 'నేను వున్నానుగా! యిక అవికూడా ఎందుకంటి?' అంది.

'తీసుకెళ్ళి అక్కడ పడేద్దాం. ఎప్పుడేనా వాటి అవసరం వుంటే ఉపయోగించుకుందాం లేకపోతే తిరిగి తెచ్చేద్దాం'అన్నాడు.

'మీ యిష్టం' అంది విమల.

ఇద్దరూ బస్సులో వచ్చేరు.

తన డిస్పెన్సరీ చూసి చాలా మురిసిపోయింది విమల. 'చాలా బాగుందండీ!' అంది. ఇప్పుడేంటి బాగు— ఏటి అగెలు కట్టుకుని మనం విదిలొక్కకున్నప్పుడు అప్పుడు బాగు అనాలి!

ఇది అయిందిగా— యింక అదీ అవుతుంది! మీకు మొదటిరోజే జనం వొచ్చి లేదనే దిగులు పనికిరాదు. మా పుట్టింట్లో వొక గదిలో వొక డాక్టరు డిస్పెన్సరీ పెట్టుకున్నాడు. అతను మీలానే పెట్టిన మొదటి రోజు నించీ ప్రాక్టీసు రాలేదు! అంటూ ఏడుపే. అతను మా [illegible] డిస్పెన్సరీ పెట్టుకుని నెలనెలకూ అద్దె మాకిస్తున్నా మేము మందుకు మాత్రం అతని దగ్గరకు వెళ్ళేవాళ్ళం కాదు ఏ ఫామిలీ డాక్టరు దగ్గరికో వెళ్ళేవాళ్ళం. ఎందుకంటారు? అతనిమీద నమ్మంలేక! అతని దగ్గరికి జనం రావడం మొదలు పెట్టేక— అతను మనుషుల్ని చంపేయడు. బ్రతికించగలడు! అన్న నమ్మకం వొచ్చేక అతని దగ్గరికి వెళ్ళడం మొదలు పెట్టేం. ఇంతకీ నేను చెప్పొచ్చేదేమిటంటే— డాక్టరు అంటే మిగతా షాపుల్లాగ పెట్టగనే రారు. జనం అతని

ట్రీట్‌మెంటుకి అలవాటు పడ్డాక రావడం అంటూ మొదలు పెట్టాడు.

తను విచిత్రంగా చూస్తూ వుండిపోయేడు విమలను.

ఆమె ఆపగానే 'నేను ప్రాక్టీసు పెట్టి వచ్చినప్పటినుంచీ ప్రతి వాళ్ళూ నాకు సలహాలు యిస్తున్నారే! ప్రయివేట్ ప్రాక్టీసు గురించి సలహాలు యివ్వడం అంత సులభమేంటి?' అంటూ ఆశ్చర్యంగా అడిగేడు.

'మీరు హాస్యం చేస్తే నేను మాట్లాడలేను...'

"నువ్వు ప్రాక్టీసు తప్ప మిగతా విషయాలు గురించే మాట్లాడు సరేనా?" అన్నాడు.

సర్లెండి, అని ఇద్దరూ ఇతర విషయాలు గురించి మాట్లాడుకున్నారు.

అయిదున్నరకి నరహరి వీరేశాన్ని లోపలికి తెస్తూ 'నమస్తే డాక్టర్!' అంటూ విమలను చూసి కొంచెం వెనక్కి తగ్గేడు.

'రండి పర్వాలేదు, ఆమె నా భార్య — డిస్పెన్సరీ చూద్దాం అంటే తీసుకొచ్చా!' అన్నాడు.

'నమస్కారం అమ్మా!' అని "డాక్టర్ పొద్దున్న నేను చెప్పిన వీరేశం గారని వారు వీరే! ఆ కొబ్బరి చెట్టు యిల్లుందే అదే యితనిది. 'నువ్వు అందరి వాళ్ళనీ చూసేవు. మా డాక్టర్ని కూడా చూడు! ఎటువంటి జబ్బు నయినా యిలా చిటికెలో నయం చేస్తాడు' అంటూ పట్టుకొచ్చేను. వీరిని పరీక్షించి మంచి ఇంజక్షన్లు ఓ నాలుగో అయిదో యిచ్చి వీరి జబ్బు నయం చేసెయ్" అన్నాడు.

'మీరు వొరిప్పితే చిన్నతెక్కురేనే!' అని మనసులోనే అనుకుంటూ 'కూర్చోండి వీరేశంగారూ!' అని నరహరితో 'మీరూ కూర్చోండి!' అన్నాడు.

'ఇది మన డిస్పెన్సరీనోయ్. మన దాంట్లో మనకు మర్యాదలు ఏంటి?' అని 'వీణ్ణి పరీక్షించు' అన్నాడు.

'మీరు భలే బ్రతకనేర్చిన వారే!' అనుకుంటూ వీరేశాన్ని 'మీ జబ్బు ఏంటి?' అన్నాడు. కుర్చీని మాంసం అంతా కప్పేసిందా! అన్నట్టు ఒక చిన్న మాంసం కొండలాగున్న వీరేశం తన ప్రశ్నకు అతని వొళ్ళు ముందరకు తోసేడు.

తనకూ అతనికీ మధ్య ఒక తలుపు లాగున్న తెరను ప్రక్కకు తోస్తూ 'పరీక్ష తర్వాత చేస్తా కాని ముందు మీ బాధ చెప్పండి' అన్నాడు.

అతను నువ్వు చెయ్యి చూసి చెప్పలేవా! అన్న చిన్నచూపుతో తన్ను చూస్తూ 'వాతం' అన్నాడు వీరేశం.

'వాతం అంటే?' అన్నాడు డాక్టర్ సుదర్శనం.

'ఏంటి డాక్టరూ? వాతం అంటే నీకు తెలియదేంటి?' అని నవ్వేస్తూ 'నువ్వింకా కుర్ర డాక్టరువి. అనుభవం చాలా పొందాలి. నీకు అనుభవం ఉందో లేదో అనుకుంటూ అనుమానపడాల్సే వొచ్చేను?' అన్నాడు.

'పెళ్ళంటూ తప్ప యిలా మలకపచేయడం తనకంటె తన భార్యకు ఎక్కువ బాధ కల్పించినట్టు ఆమె ముఖం చెబుతోంది. యిప్పుడు తను వీరేశం ముందు నవ్వావంగా ఉంటె తన భార్య చాలా చిన్నబుచ్చుకుని రాత్రంతా మధనపడుతుంది' అనుకొని 'చూడండి వీరేశంగారూ! మీ బాధ ఏమిటి అది ఎందువల్లో నిర్ణయించవలసిన బాధ్యత నాది. మరి మీ బాధ చెప్పకుండా రోగనిర్ణయం చెప్పేస్తే దాని ప్రకారం నేను మందిస్తే అది తగ్గదు. మీరు యిలానే డాక్టరు తర్వాత డాక్టరు సంవత్సరాల తరబడి తిరుగుతూనే ఉంటారు. అందుచేత మీకు ...

ధర్మపథం

రెండు ఆశ్చర్యాలు

త్రిలోక సంచారి అయిన నారదుడు ఒకసారి బ్రహ్మదేవుని వద్దకు వెళ్ళాడు. అప్పుడాయన "నారదా! నీవు ఎప్పుడూ లోకాలు తిరుగుతావు. ఎన్నో వింతలు నీకు తెలుస్తాయి. నీకు అద్భుతంగా తోచిన దేమిటో చెప్పు" అని అడిగాడు. అప్పుడు నారదుడు "జనకా! సృష్టికర్తవైన నీకు తెలియని నాకు తెలిసేవి ఏమి ఉంటాయి? మరేవీ నాకు ఆశ్చర్యంగా తోచలేదు కాని, రెండు మాత్రం వింతో వింతగా కానవస్తున్నాయి" అన్నాడు. "అవి యేమిటి?" అని బ్రహ్మ అడుగగా నారదుడు ఇలా చెప్పాడు. "మానవుల ప్రవర్తన ఒకటి చాలా వింతగా కానవస్తుంది. పుట్టాక ఎలా పెరుగుతుందో మరణం కూడా ఎప్పుడో ఒకప్పుడు రావలసిందే అనే విషయం వారికి తెలిసే వున్నది. అయినా — చనిపోయిన వారిని గురించి ఎంతో ఏడుస్తారు. ఏడిస్తే చచ్చినవారు తిరిగి రానూ రారు; తమకు రానున్న చావు తప్పించనూ తప్పించదు. రోజుకు రోజూ అది దగ్గర పడుతూనే వుంటుంది. అన్నీ తెలిసి కూడా మానవులు మరణించిన వారిని గురించి ఏడ్వడం మిక్కిలి ఆశ్చర్యంగా కానవస్తుంది."

"సరే, నీవు చెప్పింది బాగానే ఉన్నది. మరి రెండవదేమిటి?" అని బ్రహ్మ ప్రశ్నించాడు. నారదుడిలా చెప్పాడు — "ఎలాంటి పని చేస్తే పాపం సంభవిస్తుందో మానవులు అందరికీ తెలుసు. అలాంటి పని యెన్నడూ చెయ్యరాదని సంకల్పం కూడా ఉంటుంది. అయినా తరచుగా పాపం కలిగే పనులనే చేస్తూ ఉంటారు. ఆ విధంగానే ఎట్టి పనులు చేస్తే పుణ్యం కలుగుతుందో వారికి బాగా తెలుసు. మనం పుణ్యకార్యాలనే చేయాలనే సంకల్పమూ ఉంటుంది. ఇతరులకు అట్టి బోధనలు చెయ్యడమూ జరుగుతూ ఉంటుంది. కాని పుణ్యకార్యాలు చెయ్యడం మాత్రం జరగదు. అది కూడా నాకు చాలా ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది."

బ్రహ్మ "అవును, నిజమే!" అన్నాడు. తాను సృజించిన మానవులలో ఈ రెండు వింతలూ ఉండడం అతనికి బాధగానే తోచింది. దీనికి తన బాధ్యత ఏమి లేదని, బొమ్మలను తయారుచెయ్యడమే తన పని అని తృప్తి పడ్డాడు. ఇవి మహాదౌర్బల్యం వల్ల కలిగే సంఘటనలు! వారు వారు చేసే పుణ్య పాపాలకు కారణం జన్మాంతరంలో వారు చేసిన కృత్యాలే! దానికి వేరే కారణం లేదు. మానవులు మహాదౌర్బల్యాన్ని అరికట్టి, మనస్సును దృఢం చేసుకోడానికి యత్నించడం ధర్మం.

— బులుసు వేంకట రమణయ్య

రష్యాలో ఆదాయం పన్ను

సోవియట్ పౌరులు చెల్లించే ఆదాయం పన్ను, యితర చెల్లింపుల ద్వారా 1979 లో ప్రభుత్వానికి 24,300 మిలియన్ రూబుళ్ళ మొత్తం ఆదాయం లభిస్తుందని అంచనా. ఇది ప్రభుత్వ బడ్జెట్ ఆదాయంలో కేవలం 8.9 శాతం మాత్రమే. మిగతా 91.1 శాతం ఆదాయాన్ని ప్రభుత్వం జాతీయార్థిక వ్యవస్థ నుంచి సమకూర్చుకొంటుంది. సోవియట్ పౌరులపై విధించే ఆదాయం పన్ను వారి ఆదాయ వనరుల స్వభావంపై ఆధారపడి వుంటుంది. వ్యక్తిగత వృత్తులలో వున్నవారిపై, సోషలిస్టు ఉత్పత్తి రంగంలోని పనివారి కన్నా ఎక్కువ ఆదాయ పన్ను విధించబడుతూంది. పౌరుల్లోని అనేక విభాగాలవారికి పన్ను రాయితీలు వున్నవి. ఒక కుటుంబం చెల్లించే ఆదాయపన్ను సగటున ఆ కుటుంబ ఖర్చుల్లో 8.7 శాతం దాకా వుంటుంది.

సరకుల ధరల నిర్ణయానికి సోవియట్ ప్రభుత్వ సామాజిక విధానంలో ఒక ముఖ్య స్థానం వుంటుంది. ఉదాహరణకు, 1960 దశకం తొలి రోజుల నుంచి, మాంసం, పాడి సరకుల ధరలు యథాతథంగానే వున్నవి. ప్రాథమికావసర సరకుల కిందకు రాని ద్రాక్షసారాయిలు, ఓడ్కా, అపురూపమైన రకాల చేపలు, కార్లు, బంగారం, వెండి, బొచ్చు కలిగిన జంతు చర్మాలు, మొదలయిన వాటి ధరలను పెంచటం జరిగింది. ఈ సరకుల విషయంలో వనరుల పరిమితిని, వాడకందారుల అవసరాలను తీర్చేందుకు గల అవకాశాలను యీ నిర్ణయాలు దృష్టిలో వుంచుకొంటూంది. అదే సమయంలో, ప్రజలు ఎక్కువగా ఉపయోగించుకొనే ఫ్రిజ్‌లు, టెలివిజన్ సెట్లు, చేతిగడియారాలు, కెమెరాలు మొదలయిన వాడకం సరకుల ధరలను తగ్గించారు. ఈ విధానం ఫలితంగా గడిచిన పదేళ్ళలో దేశంలో ధరల సూచీ పెరగకపోగా కొన్ని పాయింట్ల మేరకు తగ్గింది.

ప్రాక్టీసు పెట్టిచూడు

జాతం చెప్పకుండా మీ బాధ చెప్పండి' అన్నాడు.

వరహరి, డాక్టర్ మన్యం గట్టివాడినే నోయ్! అన్న దృష్టితో చూసేడు. వీరేశం బాగా తగ్గి 'కుడిపక్క తలనించి కాళ్ళదాకా తిమ్మిర్లు' అన్నాడు.

'ఎన్నాళ్ళనించి ఏమిటి?'

'రెండేళ్ళయింది'

'ఇంతకు ముందు ఎవరి దగ్గరవాడేరు?'

యీ ఊళ్ళో ఉన్న వాళ్ళ అందరిదగ్గరా వాడేసేను. మొన్నటిదాకా ప్రక్క వీధి డాక్టరు దగ్గర తీసుకున్నాను. నరహరి నీ గురించి చెబితే నీ చెయ్యి చలవ ఎలా ఉందో చూద్దాం అని వొచ్చేను.

ఆ కాయితాలు చూపించండి!

అతను రెండు జేబులనించీ కాయితాలు తీసి అందించేడు.

ఆ కాయితాలు పరీక్షగా చూసేడు. అతను చెప్పింది నిజమే! అతను చూడని డాక్టర్లూ-తినని మందూ అంటూ లేదు! మూత్రం పరీక్షలు వొక పదిసార్లు, రక్తం పరీక్షలు వొక అయిదుసార్లు, యక్సరేలు, ఇ సీ జీ లూ రెండుసార్లు, వొక నాలుగు వేలదాకా ఖర్చు చేసినట్టున్నాడు.

అతనికి బ్లడ్ ప్రెషర్ లేదు. షుగర్‌వ్యాధి లేదు. మూత్రంలో దోషం, రక్తంలో దోషం అసలు లేదు. అతని జబ్బు ఏ డాక్టర్లకూ అంతు పట్టలేదు!

ఆ కాయితాలు చేతికి అందిస్తూ 'తీసుకోండి' అన్నాడు.

వీరేశం జేబులో పెట్టుకుంటూ 'ఏం అంటారు డాక్టరుగారూ?' అన్నాడు.

సుదర్శనం ఆలోచిస్తున్నాడు.

'మీరు డబ్బు గురించి ఆలోచించకండి. ఎంత ఖర్చయినా ఫర్వాలేదు. నేను ఖర్చు పెట్టుకోవేందుకు సిద్ధం. అతి ఖరీదయిన మందు రాయండి. అవసరం అయితే ఇంగ్లాండునించి అయినా తెప్పించండి.'

తను వొక నిశ్చయానికి వొచ్చినవాడిలా, 'వీరేశంగారు మీ జబ్బు తగ్గదండీ' అన్నాడు.

వీరేశం షాక్ తిన్నవాడిలా వెనక్కి తగ్గి 'ఎందుకండి?' అన్నాడు.

'మీకు ఏదైనా జబ్బుంటే మీరు వాడిన మందులనించి తగ్గి ఉండాల్సింది! తగ్గలేదంటే మీకు జబ్బు లేదన్నమాట!'

'అయితే నేను అబద్ధం ఆడుతున్నానంటావా?'

'మీరు అబద్ధం ఆడటంలేదు — నిజమే చెబుతున్నారు. నేనూ నిజమే చెబుతున్నాను. మీ జబ్బు మందులతో తగ్గేదికాదు!'

'మరేంచేస్తే తగ్గుతుంది?'

'రోజూ ప్రొద్దున్న లేస్తూనే వొక అరమైలు పరిగెత్తండి'

'యీ శరీరంతోనా !!!'

'అన్నను మీరె యీ శరీరంతోనే'

'భలే డాక్టరువయ్యా! మందేమయినా యివ్వయ్యా అంటే పరిగెత్తమంటావ్! యిలాచేస్తే బాగానేసాగుతుంది నీ వైద్యం!' అంటూ తూలనాడుతూ లేవబోయేడు.

'నేను గ్యారంటీ యిస్తాను మీకు తగ్గిపోతుందని! వొక్క మాత్ర వాడకుండా — పరిగెత్తడం, రెండు పూటలా రొట్టె తినడంతోనే తగ్గిపోతుందని గ్యారంటీ యిస్తాను.'

దృఢమైన తన మాటల్ని వినగానే వీరేశంలో కొంత ఆశ లాంటిది జనించింది.

'సరే డాక్టర్! వొక్కనెల రొట్టెలూ, యీ పరిగెత్తడం చేస్తాను. నాకు యీ బాధ నయం అయితే మీకు బంగారం ఉంగరం ప్రజెంటు చేస్తాను.'

'ప్రజెంటు తర్వాతగాని-పరుగెత్తడం—పథ్యం-వొక్క నెలకాదు! వొక్క సంవత్సరం! అన్నాడు' తను. 'సరే ముందు నీవు చెప్పినట్టు నెల చేసి కలుస్తాను'! అన్న వీరేశంతో, 'నాకు డాక్టరుతో పనుంది! మీరు వెళ్ళండి నేను మెల్లగా వొస్తాను' అన్నాడు నరహరి.

వీరేశం వెళ్ళిపోయేడు.

(ఇంకా వుంది)

ప్రశ్నావళి

—కె. రామలక్ష్మి





కె. కె. వి. అవనిగడ్డ

దేహీ అని అడుక్కుంటే పెట్టేవారు ఎందరున్నారు. పొట్టగడుస్తుందా? చూడడంలేదా తల్లుల దాతృత్వం?

తన కడుపు కట్టుకుని పిల్లలకి అన్నంపెడుతుంది తల్లి. తను నీళ్లతోనైనా కడుపు నింపుకొని పసివాడికి చనుకుడుపుతుంది తల్లి. అలాంటి తల్లుల నెందుకు ఆడిపోసుకుంటారు. ఒక్కటి మరిచిపోకండి— చెడుబిడ్డలుండవచ్చునేగాని చెడుతల్లి వుండదు. పెద్దదే అయినా...మంచి మాట. అన్నం తిన్నావా? ఏం అలా ఉన్నావు? ఒంట్లో బాగులేదా? లాంటి సాధారణమైన కుశలప్రశ్నలే నా తల్లులని, పెళ్లాలని, కోడళ్లని, అక్కలని అడిగే మగవాళ్లెందరు? ఇంకా చూసి ఏమిటి వారి ఆకలికేకాదు, మనస్సుని సహితం గ్రహించి విగ్రహం చూపకల్గే స్త్రీపై మీరు ఇంక పొన్నుప్పు సానుభూతి ఎంత?!

దాంపత్యం ఏ అంతం? ప్రశాంతమా? కాదు కద.

కానే కాదు. రామలక్ష్మి ఆశావాది. పల్లెని మబ్బు చుట్టినా ప్రస్తుతం లేక పోయినా వెండి అంచు వూహించుకోగలదు.

వి. ఏ. సి.హెచ్. ధర్మవరం

భావాలు మాత్రం వూహలుగా తేలిపోతున్నాయి... రచనా స్టైల్లో కాని అవి అక్షర రూపమై అవసరం అనుకున్నప్పుడు అదృశ్యమై పోతున్నాయి. ఏమిటీ ఏది వైపరీత్యం?

ఇంగెన్నుకొకసోదరా— ఆ మధ్య చూడ్డంలేదు— ఇద్దరిద్దరు కలిసి రాస్తున్నారు— పోయి గాలిలో స్వైరిత తేలిపోతున్న వూహల్ని పైకి అంటూ ఉండు— పక్క వాళ్లని రాయమను! రాసిపెట్టమను! దీన్లో వో సుఖం ఉంది కూడా— నిరక్షరాస్యులు కూడా రచయితలై — పేరు తెచ్చుకోవచ్చు.

జి. వి. కె. ఆర్. హైదరాబాదు

దేనిసందిన జీవితం చేదు విషం. ఎందుచేత?

వెరీ సింపుల్. వర్తమానం ఎప్పుడూ సంతోషకరమైనదికాదు, ఎవరికైనా.

డి. ఆర్. వి. రాయదుర్గ్

తనకు ఉద్యోగం లేకపోయినా, డబ్బు లేకపోయినా కూడ తనకు కాబోయే భార్యలు ఉద్యోగాలున్నా చేస్తూండాలి, వరకట్నరూపేణా డబ్బు అయినా, ఆయకొని రావాలి అని కోరుతుంటారీ మగవాళ్లు ఎందుచేత?

సింపుల్ మై డియర్ వాట్సన్! ఆర్థిక స్వాతంత్ర్యం. డబ్బు లేకుండ ప్రేమా నిలవదు, పెళ్లీ నిలవదు. టికాణా లేని వాడు సహితం జమిందార్ ఫోంలో దుస్తులు వేసుకొని వస్తుంటే కోటు వేసుకుని తిరగడానికి సినిమా కాదు చిట్టితల్లీ! జీవితం. జీవితమో— కంకరబాట అనుకుంటే ఇంక సహజీవనం ప్రారంభంలో ముళ్ల బాటగానే ఉంటుంది. డబ్బు కష్టాలని, కాలం నేర్పు, సాన్నిహిత్యం ప్రేమని— తీర్చి, నేర్చి, సమకూర్చి, దాంపత్య జీవితానికి అర్థం కల్పిస్తాయి.



కృష్ణ వరద

వచ్చెను కృష్ణకు వరదలు
విచ్చెను నురగల నవ్వులు

వింగిన తెలిన మబ్బులు
ఒంగుతు కలిసెను కృష్ణను

అట్టడుగున అగ్నికి ఉడికి
అల్లల్లాడెను అలలు

పడవలు భయపడి నడవగ
జడిసెను ఒడ్డులు కోయగ

శివుడే విడువగ, గంగ
శివునితో నృత్యం చేసెను

విలయము తలవని శివుడు
వలపులు గంగకు యిచ్చెను.

పోతుకూచి సాంబశివరావు



కె. జి. ఎస్. కె. కుప్పం

మంచి రచయిత్రి కాదలచుకున్న వాళ్లు పుస్తకాలు చదివేప్పుడు గమనించవలసిన విశేషాలు ఏమిటి?

ఏముంటుంది సరళా, గ్రంథంలో ఆడపాత్రలన్నీ మగ పాత్రలుగా, మగ పాత్రలన్నీ ఆడ పాత్రలుగా వూహించుకుంటూ చదువుకుంటూ పోడమూ, తరువాత కూర్చుని రాసేయడమూను! ఇదొక పద్ధతిట.

కె. జి. హెచ్. వి. కుప్పం

మనిషికి డబ్బు విలువ ఎలాంటి సమయంలో తెలిసి వస్తుంది?

ఎలాంటి సమయంలో ఏమిటి చిట్టితండ్రీ! లేని ప్రతి క్షణం దాని విలువ తెలుస్తూనే ఉంటుంది.

అనుకోని చిక్కులు ఎదురైనప్పుడు తెలివిగల వారు ఏ విధంగా నడచుకుంటారు?

వెయిట్ అండ్ సీ! పాలసీ. అది ఉత్తమపద్ధతి. రెండోది ఉంది. బుల్‌డోజర్ మెథడ్. అది అధికారపక్షంలో మన వాళ్లుంటే, పాలో కావలసిన పద్ధతి. లేకపోతే, బెడిసి కొట్టవచ్చును. మిగిలేదోటుంది. పారిపోడం!

వి. ఎస్. బెల్లంపల్లి

అక్కయ్యా! శ్రమకు తగిన ఫలితం దక్కేదెప్పుడు?

అదేదో నవసమాజం వస్తుందట. ఆంధ్రలో ఉప్పెనలాగా ఎప్పుడొచ్చి పడుతుందో తెలియదట తమ్ముడా— ఆ సమాజం వస్తే— ఏ పని చేయకుండా సైతే కూడా, గుడ్డ యిచ్చేస్తారేమో చూడాలి మరి.



వంటలు

బెండకాయ తీయల్

కావలసిన వస్తువులు - ఒక పచ్చికొబ్బరి చిప్ప, 2 టేబుల్ స్పూన్లు ధనియాలు, 12 ఎండుమిరపకాయలు, 5 పచ్చిమిరప కాయలు, 2 నీరుల్లి పాయలు (పెద్దవి), 10 బెండకాయలు, చిన్నగిన్నెడ నూనె, ఒక టీ స్పూను ఆవాలు, కొంచెం చింతపండు, ఉప్పు.

ఒక బాణలి పొయ్యిమీద పెట్టి కొంచెం నూనెవేసి ధనియాలు, ఎండ మిరపకాయలు, తురిమిన పచ్చికొబ్బరి బాగా ఎర్రగా వేయించి, కొంచెం నీరు కలిపి రుబ్బాలి (మెత్తగా).

బెండకాయలు చిన్నచిన్నముక్కలుగాను, ఉల్లిపాయలు, పచ్చిమిరపకాయలు సన్నగా పొడుగ్గా తరక్కోవాలి. బాణలిలో కొంచెం నూనెవేసి కాగాక ఆవాలు, ఒక ఎండుమిర్చి చిటపటలాడించి బెండ, ఉల్లి, పచ్చిమిర్చి వేసి ముక్కలు ఎర్రగా వేయించి, పైన రుబ్బిన కొబ్బరిముద్దని కొద్ది నీళ్ళతో కలపాలి. కళ్ళియబెట్టి మాడకుండా చూసి, చింత పండుపులుసు పిండి తగినంత ఉప్పు వేసి సన్నపు సెగన 5 నిముషాలుంచి దింపేయాలి.

ఇది అన్నంలోకీ, చపాతిలోకీ చాలా రుచిగా వుంటుంది. 2 రోజులు నిలువ వుంటుంది.

—పద్మజా అశోక్ కుమార్


"చకోటీలు"

కావలసిన వస్తువులు:- మినపప్పు — 3 పావులు, బియ్యం — 1 పావు, వాము — 1 చెటాకు, ఉప్పు — తగినంత, డాల్డా — అరకిలో.


తయారు చేయుట :— మొదట బియ్యం బాగుచేయాలి రాళ్ళు లేకుండా. తరువాత, బియ్యం, మినపప్పు, వాము కలిపి, మెత్తగా కలిపి పిండి ఆడించాలి. తరువాత ఆ పిండిని జల్లించాలి జల్లిస్తే ఇంకా ఏమైనా మొరుం (రవ్వ) ఉంటే వచ్చేస్తుంది. జల్లించిన మెత్తటి పిండిలో తగినంత ఉప్పూ కొద్దిగా నెయ్యీ వేసి, బాగా కలిపి, అప్పుడు గోరు వెచ్చటి నీళ్ళతో ఆ పిండిని పూరీలపిండిలా మెత్తగా వాజాగ్గా తడిపెట్టుకోవాలి. తరువాత నిమ్మకాయంత సైజులో ఉండలుగా చేసుకుని, పల్చగా చపాతీలులా వత్తి, చూపుడు వేలంత పొడవుగా సన్నగా ముక్కలుగా కోసుకోవాలి. ఆ తరువాత స్టౌమీద బాణలి పెట్టి, డాల్డా మరిగించి, ఈ చకోటీలను అందులో వేపి, (కొన్ని కొన్ని వేయాలి) ఎర్రగా దోరగా వేయించుకోవాలి. ఈ 'చకోటీలు' చాలా రుచిగా కమ్మగా ఉండి రెండు మూడు నెలలయినా నిలవ వుంటాయి!

— జి. రామలక్ష్మి

(గత సంచిక తరువాయి)



























[ఇంకా ఉంది]

సీరియల్:

సుదూర తీరాలు

పోలంబర్ల విజయలక్ష్మి

(గత సంచిక తరువాయి)

అలాగే మంచానికి కరుచుకొని, తన దురదృష్టానికి ఏడుస్తూ తెల్లవార్లూ గడిపేసింది ఏడ్చి ఏడ్చి కనురెప్పలు వుబ్బి ఎర్రబారిన కళ్ళు భగభగ మండుతున్నాయి.

టకటక తలుపు చప్పుడైంది కిటికీలో నుంచి సూర్యకిరణాలు పడుతున్నాయి ఏడైవుంటుంది. తనని కాదన్నట్లే పడుకుంది మల్లి చప్పుడైంది తలుపు. తప్పనిసరిగా తూలుతూ వెళ్ళి తలుపు తీసింది, కానీ నిలబడలేకపోయింది తల గిర్రున తిరిగిన ట్లైంది క్రిందకు జారిపోతూన్న తననెవరో పొదివిపట్టుకోవడం వరకే తెలుసు

మల్లి మళ్ళీ రెండురోజులకుగానీ కళ్ళు తెరవలేదు మూసిన కళ్ళు తెరవకుండా జ్వర తీవ్రతలో మాటిమాటికీ అమ్మను, మాష్టారిని, బావనూ క్షమాపణ అడుగుతూ కలవరిస్తూ ఏడుస్తున్న మల్లిని చూసి సూర్యం కళ్ళ వెంట జీవితంలో మొట్టమొదటిసారిగా టపటపా కన్నీళ్ళు రాలాయి గడువు పూర్తయిందికదా మల్లిని తీసుకెళదామని వచ్చిన కాంతిమతి విచిత్రంగా చూసింది సూర్యం వైపు కాంతిమతి చూపులు కలవగానే "నలక పడింది కాంతీ!" అంటూ కర్చీఫ్‌తో తుడుచుకున్నాడు.

"ఏం సూర్యం పడక వేసిందేవిటి పిల్ల? జ్వరమా లేక మరో నాలుగురోజులు నీదగ్గరే వుండటానికి ఎత్తుగడా?"

అలా అడుగుతున్న కాంతిమతి గొంతు నులిమి చంపేయాలనిపించింది సూర్యానికి కానీ తొందరపడితే తనకే ప్రమాదమని తెలుసు కనుక వాకచక్యంగానే కార్యాన్ని సాధించాలనే నిశ్చయంతో,

"కాంతీ డియర్! నేను కావాలంటే మరో వారం ఈ పిల్లనిక్కడే వుంచమంటే నువ్వుంచవా? అందుకు ఎత్తుగడలు వేయాల్సిన అవసరం ఆ పిల్లకేముంది? వేయించాల్సిన అవసరం నాకేముంది? నిజంగానే జ్వరమొచ్చింది పాపం! మొట్టమొదటిసారిగా తన వాళ్ళందరినీ వదిలి వచ్చిందికదూ బెంబేలెత్తిపోయింది రెండురోజుల్లో తగ్గిపోతుందన్నాడులే డాక్టరు పూర్తిగా నయమైన తర్వాత పువ్వుల్లో పెట్టి నీకప్పగించనూ!" అంటూ బుగ్గన చిటిక వేస్తున్న సూర్యాన్ని,

దగ్గరకు లాక్కుని ముద్దుపెట్టుకుంటూ "అందుకే నువ్వంటే నాకిష్టం సూర్యం. నీఅంత విశ్వాసపాత్రమైనవాళ్ళ యెక్కడ దొరుకుతారు? చెప్పొద్దూ ఈ పిల్ల అందం చూసి కక్కుర్తి పడతావేమో నాకివ్వనంటావేమోననే అనుమానం కూడా వచ్చింది నాకు అందుకే తెల్లవారేపాటికి పరుగెత్తుకొచ్చాను" అంటూ ప్రేమగా సూర్యం క్రాపు సర్దుతున్న కాంతిమతి రాక్షసిలా కనిపించింది సూర్యానికి

"ఛా! నాకెందుకు కాంతీ! రోజుకొక కొత్త అందాన్ని అనుభవించడంలోనే ఆనందముంది బాగుంటే మరో నాలుగురోజులు ఆ తర్వాత పాత చింతకాయపచ్చడేకదా!" అంటున్న సూర్యం వైపు ప్రేమగా చూస్తూ,

"మరి నేను పాతబడ్డా యిష్టంగానే వుంటావే!" అంది కొంటెగా కన్నుగీటుతూ

"ఇది వేరు ఈ చింతకాయపచ్చడంటే ఎప్పుడూ యిష్టమే పథ్యానికి పనికొస్తుందని"

***జరిగిన కథ*-ఏ:** స్కూలు మాస్టరు దశరథరామయ్యగారి కుమారుడు మాధవ్ ఓ కంపెనీలో మేనేజర్ వారింట్లో వంట చేస్తున్న అన్నపూర్ణమ్మ కూతురు మల్లిచే మాధవ్ తను వ్రాసిన పాటలు పాడించుకొంటూ పరస్పరానురాగబద్ధులవుతారు. కాని అతని పల్లెటూరి వేషధారణ మాత్రం ఆమెకు నచ్చదు మున్సబుగారు మాధవ్‌ను తన అల్లుడిగా చేసుకోవాలని పథకం వేస్తుంటాడు మల్లిని మంచి గాయనిగా గుర్తించి తమ సిక్వర్‌లోని పాటలు పాడటానికి, గొప్ప గాయనిగా పేరు ప్రతిష్టలు పొందటానికి తనతో మద్రాసు రమ్మని అర్థిస్తాడు సూర్యం అతని మాటలను నమ్మిన మల్లిక ఆ మరునాటి రాత్రి ఎవ్వరికీ చెప్పకుండా అతనితో వెళ్ళిపోతుంది ఆ కారణంగా ఆమె తల్లి ఆ అవమానం భరించలేక ఆత్మహత్య చేసుకొంటుంది సూర్యం అసలు రంగు ఆమెకు అవగాహన అవుతూవుంటుంది అతడు అందమైన అమ్మాయిలను ఆకర్షించి, తను అనుభవించి కాంతిమతికి అప్పచెప్తుంటాడు. అతను పన్నిన వలలో చిక్కుకున్న మల్లిని కూడా అనుభవిస్తాడు. కాని ఆమెకు అన్యాయం చెయ్యలేక వివాహానికి ఆమె అనుమతిని కోరతాడు.

అంటున్న సూర్యం నవ్వుతో తమా శృతి కలుపుతూ పెద్దగా నవ్వేసింది కాంతిమతి.

ఈ నవ్వుల శబ్దానికి కళ్ళు తెరిచిన మల్లికి సూర్యం తలలో వేళ్ళు దూర్చి తనవైపు కొంటెగా లాగుతూ నవ్వుతున్న కాంతిమతీ, ఆమెతోపాటు ఇల్లెగిరిపోయేలా నవ్వుతున్న సూర్యం కనిపించారు

అసహ్యంగా సూర్యం వైపు చూసి, కళ్ళు మూసుకొని తల తిప్పేసుకుంది కాంతిమతి వీపు మల్లివైపుండడం వల్ల కాంతిమతి చూడలేకపోయింది.

కానీ మల్లి చూపుతో చూపుకలిసిన సూర్యం నెమ్మదిగా కాంతిమతిని విడిపించుకొని మల్లి దగ్గరగా వస్తూ,

"మల్లికా! లే, లేచి కొంచెం హార్లిక్స్ త్రాగి పడుకో." అంటూ ఫ్లాస్క్‌లో హార్లిక్స్ వంపుతుండటం చూసి,

"ఓ కే డియర్! మల్లిక మామూలుగా కాగానే, నువ్వే వచ్చి నా దగ్గిర వదిలేస్తావుగా నాకు బయట చాలాపనులున్నాయి నీ పేషెంట్‌ను జాగ్రత్తగా కాపాడుకో" అంటూ టెకటెకా మెట్లు దిగి వెళ్ళిపోయింది కాంతిమతి.

నెమ్మదిగా మంచంమీద కూర్చుని మల్లి తల మీద చేతులేసి రాస్తూ "క్షమించుమల్లీ, దానితో ఆ నాటకం ఆడకపోతే మనిద్దరికీ ప్రమాదమే నన్నపార్థం చేసుకోకు"

విసురుగా సూర్యం చేయి తీసి అవతలకు నెట్టేసింది మల్లి

'నిన్నర్థం చేసుకోవాల్సిన అవసరం నాకు లేదు నువ్వంటే నాకు పరమ అసహ్యం నా ఎదురుగా వున్నావంటే, నిన్నేం చేస్తానో నాకే తెలియదు వెళ్ళు, నా కళ్ళ ముందుండకు. లేకపోతే నన్నిలా కొద్ది కొద్దిగా చంపే కంటే, ఒక్కసారే నీ చేతుల్తో చంపేసి పుణ్యంకట్టుకో నా అంతట నేను చచ్చే ధైర్యం నాకు లేదు ఆ పని చేస్తే నాకు మేలు చేసినవాడివౌతావు" అంటూ ఏడుస్తున్న మల్లి వైపు ఓదార్పుగా చూస్తూ,

"అలాగే నీక్కనిపించకుండ వెళ్ళిపోతాను, ముందు హార్లిక్స్ త్రాగు" అన్నాడు మృదువుగా

విసిరికొట్టింది మల్లి కప్పూ సాసరూ క్రిందపడి పగిలిపోయాయి.

మరో గ్లాస్ కడిగి మౌనంగా ఆ గ్లాసులో ఫ్లాస్క్‌లో మిగిలివున్న హార్లిక్స్ పోసి చేతో పట్టుకున్నాడు మల్లిని లేపి కొట్టుకుంటున్నా వినకుండా తన గుండెల కామెతల ఆన్చుకున్నాడు

"వదులు, నన్ను వదులుతావా లేదా?"

విసురుగా తన నోటి దగ్గిర పెడుతున్న గ్లాసును తోసేసింది హార్లిక్స్ వారికి సూర్యం బట్టలనిండా పడ్డాయి

లాగి ఒక్కటిచ్చాడు సూర్యం "మొండితనానికి కూడా హద్దులున్నాయి రెండురోజుల్నుంచీ ఏ ఆహారమూ లోపలికి పోకపోతే ఎలా బ్రతుకుదామని?"

"అసలు బ్రతకాలని ఎవరనుకొంటున్నారు?" బాధగా వుక్రోషంగా చెంప రాసుకుంటూ అంటున్న మల్లి మారాం చేసే మొండి పిల్లలా కనిపించింది

''నేనుకుంటున్నాను తాగు మల్లీ ప్లీజ్ నా మాట విను'' అంతలోనే అంతటి మార్దవం ఆ గొంతులోకి ఎక్కడి నుంచి వచ్చింది ?

సూర్యంలోని మార్పును అతని గొంతులో ధ్వనించిన ఆత్మీయతను చూసిన మల్లి తన కళ్ళలో కళ్ళుంచి చూస్తూ తన పెదవుల కానించిన హార్లిక్స్ గ్లాసు వైపు, సూర్యం వైపూ మార్చి మార్చి చూసింది మరునిముషం హార్లిక్స్ తాగేసింది కొంచెం కొంచెంగా

చిన్నగా నవ్వుతూ లేచాడు సూర్యం

''అల్లరిపిల్లలు ఒక దెబ్బ పడితేగానీ మాట వినరు బుద్ధిమంతులు దెబ్బతినకుండానే చెప్పిన పని చేస్తారు నువ్వు మొదటి కోవకు చెందుతా వన్నమాట!'' అంటూ దిండు సరిచేసి,

''ఇక కొంచెంసేపు ఏ ఆలోచనలూ లేకుండా పడుకో! ఇంతక్రితం నిన్ను ఆలోచించుకొని చెప్పమన్నాను కానీ యిప్పుడింక నీకా అవకాశం లేదు నీకేం కావాలో నీకే తెలీదు కనుక ఆ ఏర్పాట్లేవో నేనే చూసుకుంటాను మరో ముఖ్యవిషయం మల్లీ! నిన్ను పెళ్ళాడిన మరుక్షణం నుంచీ నేనీ వ్యాపారం మానేస్తాను మనం బ్రతకలేమన్న భయం లేదు సరే యిప్పుడే ఇవన్నీ చెప్పి నీ బుర్రకు పని కల్పించడం నా కిష్టంలేదు టేక్ రెస్ట్! ఏమైనా కావాలంటే పిలువు హాల్లోనే వుంటాను'' అంటూ వెళ్ళిపోతున్న సూర్యం వైపు అలాగే చూస్తుండిపోయింది మల్లి

''ఏమిటి సూర్యం వుద్దేశ్యం ? యితని మాటకు నేను ఎదురు చెప్పలేకపోతున్నానెందుకు? ఎందుకు ? ఎందుకు ? ఆ ప్రశ్నకు బదులు దొరకడంలేదు కారణమేమైనా అతను అందరికీ చెడ్డవాడైనా, చెడ్డపనులే చేసినా తనంటే ఓ ప్రత్యేకమైన శ్రద్ధ చూపిస్తున్నాడు అందులో అతిశయోక్తి లేదు అతను చూపించే ఆ ప్రత్యేక శ్రద్ధే తనకి, అతని మాట కాదనలేని మూగతనాన్ని ప్రసాదిస్తోందా ?

బావ జ్ఞాపకం వస్తే సూర్యాన్ని ఖండఖండాలుగా నరికినా పాపంలేదనిపిస్తోంది కానీ ఏదో తెలీని అభిమానం, స్నేహభావం ఏమూలో సూర్యం మీద వుంది అందుకే అతన్ని అంత సన్నిహితంగా వచ్చినా భరించగలుగుతోంది నీరసంగా కళ్ళు మూసుకున్న మల్లి మనసు, ఇంక ఆలోచించే శక్తి లేనట్లు నెమ్మదిగా నిద్రాదేవి వడిలో వొరిగిపోయింది.

* * *

వారంరోజులు శలవు పెట్టి మద్రాసంతా తిరిగినా సూర్యం పేరు గల మ్యూజిక్ డైరెక్టరెవరో అంతుచిక్కలేదు మాధవ్‌కు మద్రాసు ఎగిర వీధులన్నీ గాలించాడు దారిన పోయే ప్రతి అమ్మాయినీ పరీక్షించాడు మల్లి కనిపిస్తుం దేమోనని. గడ్డం పెరిగింది కళ్ళు లోతుకు పీక్కుపోయాయి అన్నపూర్ణమ్మ పోయిన దగ్గర నుంచీ, మల్లి అంతర్ధానం విన్నదగ్గర నుంచీ మాధవ్ తిండీ నీళ్ళు లేకుండా తిరిగి, వొళ్ళంతా రంగు మారిపోయి సన్నగా పదిరోజుల్లోనే గుర్తించలేనంతగా మార్పు వచ్చింది అతనిలో. ఏరో వారం శలవు పెంచి మద్రాసులో వున్న ప్రతి స్టూడియోకు ప్రతి ప్రొడక్షన్ ఆఫీసుకూ వెళ్ళి ఎంక్వైరీ చేశాడు. ప్రయోజనం కనిపించలేదు. ఆ పేరుగల మ్యూజిక్ డైరెక్టరెవరూ మద్రాసులో లేడన్నారు

అయిపోయింది. మల్లి పూర్తిగా మోస పోయింది ఏ దుర్మార్గుల చేత చిక్కిందో! ఎన్ని కష్టాలు పడుతోందో! అంత తెలివిగా వివేకానికి మారుపేరులా వుండే మల్లి, అలా వాళ్ళ మాటలు విని ఎంత మోసపోయింది ? పరమేశం డబ్బు పోగొట్టుకున్నాడు కానీ తను ? తన జీవిత సర్వస్వాన్నే పోగొట్టుకున్నాడు మల్లిలేని బ్రతుకు ఎడారిలా తోస్తోంది ఈ పదిహేను రోజులుగా ఒక్క గేయం కూడా వ్రాయలేకపోయాడు





"బా ల స న్యా సి"

పి. శంకరరావు (వాల్తేరు) ఫోటో కన్సొలేషన్ బహుమతి పొందినది.

సుదూర తీరాలు

తనకు ప్రేరణ మల్లి, మల్లితోనే తనలో కవిత వెల్లువై పొంగేది మల్లి కనుమరుగవ్వగానే తనకు దూరమైందని తెలిసిన మరుక్షణం నుంచీ మెదడు మొద్దు బారిపోయింది ఒక్కపాట కూడా వ్రాయలేకపోతున్నాడు వ్రాసినా పాడే మల్లి ఏదీ? ఆమె పాడనిపాట తను వ్రాయలేకపోతేనేం! జీవితం మీద ఆసక్తి నశించింది ఎంత తియ్యటి కలలుగన్నాడు భవిష్యత్తును గురించి మల్లిని యిల్లాలిగా చేసుకొని భవిష్యత్తంతా ఆమె రాగాలాపనలో తేలిపోతూ ఆదర్శదంపతుల్లా కలకాలం నిలవాలనీ, తన పాటలు మల్లిచేత పాడించి రికార్డ్సు దేశం నలుమూలలా మారుమ్రోగేట్లు చేయాలనీ, దానితో తమ యిద్దరి పేర్లూ చిరస్థాయిగా నిలిచిపోతాయనీ, ఎన్ని మధురస్వప్నాలు! ఇంకెన్ని మధురానుభూతులు! అన్నీ మంటగలిపి ఏ దూర తీరానికి ఎగిరిపోయావు మల్లీ?

మాధవ్ మానసికంగా శారీరకంగా కృంగిపోయాడు ఉద్యోగం మీద ఆసక్తి లేదు అయినా పల్లెకు వెళితే మల్లి జ్ఞాపకాలు మరింత బాధ పెడతాయని మద్రాసు పరిసరాలన్నీ గాలించి తిరిగి విజయవాడ చేరుకున్నాడు

దశరథరామయ్యగారికి లెటర్ వ్రాసి పడేశాడు. మల్లిలేని ఆ పల్లెకు మళ్ళీ వెళ్ళాలనిపించడంలేదు తండ్రినికూడా విజయవాడ వచ్చేయమని వ్రాశాడు

కానీ ఆయన పుట్టిపెరిగిన పల్లెను వదిలి రావడానికి యిష్టపడలేదు మమతెరిగిన మనుషులు దూరమైనా, మమత పెంచుకున్న మట్టిని, ఆ పల్లెను, తమ స్వంతయింటినీ వదులుకొని రావడానికి యిష్టపడలేదాయన "నన్ను గురించి బాధపడకు బాబూ! నేను ఇక్కడ ఒంటరిగానైనా వుండగలను ఇంకెక్కడా వుండలేను" అంటూ వ్రాసిన ఆయనకు యింకేం చెప్పలేక వూరుకున్నాడు మాధవ్. అప్పుడప్పుడూ వచ్చి వెళుతుండమని ఆయన వ్రాసిన మాట ముల్లులా గుచ్చుకుంటోంది మనసులో మల్లి లేకపోతే పల్లెను మరచి పోతానేమోనని ఆయన అనుమానం అందులో సందేహమేముంది? మల్లి కోసమే తను ప్రతివారం వెళ్ళేవాడు మూడు వారాలైనా తండ్రికి ముఖం చూపించలేదు ఆ ముసలి మనసు ఎంత బాధ పడుతుందో! గట్టిగా రమ్మని వ్రాయడానికి కూడా ఆయన భయపడుతున్నారు ఆ ఒంటరి జీవితాన్ని చూసి, బావురుమంటున్న ప్రక్క వాటా చూసి, తను నిలబడలేడనే అనుమానం ఏ మూలో ఆయనకూ వుంది అందుకే తనకు కన్నకొడుకును చూడాలని వున్నా, అతన్ని అక్కడికి ఆహ్వానించి గత స్మృతుల్ని జ్ఞప్తికి తెచ్చి బాధ పెట్టడం యిష్టంలేకే రమ్మని వ్రాయడానికి భయపడుతూ అలా వ్రాశారు

అయినా నెలకొక్కసారైనా వెళ్ళి కన్న తండ్రిని చూసి రావలసిన బాధ్యత తనమీద వుంది. అది తను మరచి పోకూడదు అలా అనుకుంటూనే రోజులు గడిపేస్తున్నాడు మాధవ్

ఆ రోజు ఆఫీసు నుంచి రూమ్‌కు వచ్చి వుసూరుమంటూ కుర్చీలో కూర్చున్నాడు అదిరి పోతున్న కణతలు రుద్దుకుంటూ కళ్ళుమూసుకొని పడుకొని వున్నాడు పడక కుర్చీలో

"వచ్చావా అల్లుడూ!" అంటూ పెద్దగా నవ్వుతూ ప్రవేశించిన మున్సబుగారి మాటలకు వులిక్కిపడి కళ్ళు తెరచిన మాధవ్ లేచి నుంచున్నాడు

"రండి మావయ్యా! ఎప్పుడొచ్చారు? యింటి దగ్గిర అంతా కులాసా?" అంటూ మామూలుగానే పలకరించాడు

"ఆ! ఆ! అంతా కులాసాయే నోయ్! మధ్యాహ్నమే వచ్చాను రూమ్‌కి తాళం వేసుంది ఈ లోపు నా పని చూసుకొనివస్తే, నువ్వు ఆఫీసు నుంచీ వచ్చేస్తావు కదాని మళ్ళీ వచ్చాను ఏమిటి పల్లెమీద బొత్తిగా శీతకన్నేశావు! పాపం! మీ నాన్నగారికి వంట్లో బావుండటం లేదీమధ్య. నీకు తెలుసా?"

"అదేమిటి మావయ్యా! నిన్ననే లెటర్ వ్రాశారు, క్షేమంగా వున్నానంటూ"

పెద్దగా నవ్వాడు మున్సబు

"అలాగని వ్రాయక నేను జబ్బుగా వున్నాను వచ్చి చూడమని వ్రాస్తారటోయ్! మల్లి లేకపోతే యిల్లంతా పోయినట్లు అలాగయి పోయావేమిటి? అన్నట్లు శ్యామల ఈ మధ్య రేడియోలో ప్రోగ్రాం యిచ్చింది తెలుసా? రెండు వందల నలభై సెకండ్లు వీణ వాయించింది" అన్నాడు మీసం మెలివేస్తూ

అంత బాధలోనూ విసుగులోనూ, నవ్వు వచ్చింది మాధవ్‌కు నాలుగు నిముషాలంటే కొంచెంసేపే అనుకుంటారని సెకండ్స్‌లో చెబుతున్న అతని తెలివికి, ఒక మాటకు, మరో మాటకు సంబంధంలేకుండా టాపిక్స్ జంప్ చేస్తూ, మాట్లాడే అతని రాజకీయ చతురతకూ తనలో తనే నవ్వుకుంటూ,

"అలాగా, చాలా సంతోషం మావయ్యా! శ్యామల వృద్ధిలోకి వస్తుంది" అన్నాడు ఏదో ఒకటి అనాలి కనుక

క్రొత్తగా! వేడివేడి వడ్డనలకు ఇగ్లూ హాట్‌ప్యాక్, వండి నాలుగు గంటలైనాసరే ఎంతో కమ్మదనము



ఎంతసేపైనాసరే, 4 గంటలదాకా అప్పటి కప్పుడు వండినట్లు తాజాగా వేడిగా పొగలొస్తూ, రుచిగా కమ్మగా వుంటాయి.

కాలము-ఇంధనము ఆదా :

ఇగ్లూ హాట్‌ప్యాక్ వాడితే తిరిగి వేడిచేసి వడ్డించే అవసరంలేదు. ఆ రోజులు పోయినాయి. ఎంతో తీరిక వుంటుంది. ఖర్చు తక్కువగా వంట అవుతుంది. సాధారణంగా తిరిగి వేడిచేస్తే ఆహారంలో సత్తువపోతుంది.

ఇగ్లూ హాట్‌ప్యాక్ సుప్రసిద్ధమైన జనరల్ స్టోర్సులలో కావలసిన సైజులో లభిస్తుంది. ఇవ్వాళే ఇగ్లూ హాట్‌ప్యాక్ ఇంటికి తీసుకు వెళ్ళండి. మీకన్నీ లాభాలే. ఇంకా ఎంతో తీరిక కూడా!

ఇదే నిదర్శనము !

ఈ ప్యాక్‌ను రెండు నెలలపాటు వుపయోగించి పరిశోధించి, మద్రాసులో పాకశాస్త్రమునకు సంబంధించిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్యాటరింగ్ టెక్నాలజీవారు చెప్పినది గమనించండి : "ఇందులో వేడి నిల్వశక్తి చాలా బాగా వుంటుంది తాజాతనము ఎంతమాత్రము చెడదు... 8 గంటల తరువాత కూడా రుచి ఏమీ తగ్గదు. ఇవి చాలా సమర్థవంతమైనవి."

మళ్ళీ వేడిచేయడం అంటూ వుండదు :

ఇప్పుడు వంట త్వరగా చేసుకోండి. కూరలైనా, పులుసైనా, అన్నమయినా సరే, క్రొత్తగా వచ్చే ఇగ్లూ హాట్‌ప్యాక్‌లో పెట్టి మూతపెట్టండి.

IGLOO hotpack

మెటోప్లాస్ట్‌వారి తయారీ



మెట్టూర్ బియర్డ్‌సెల్ లిమిటెడ్

OBM 4897/TG

డిస్ట్రిబ్యూటర్లు :

కోస్తల ఆంధ్రప్రదేశ్ :
ఇండియన్ ట్రేడ్ కార్పొరేషన్,
11-37-25, దివ్వడివారి వీధి. విజయవాడ-1

తెలంగాణా :
మెస్సర్స్ కృష్ణ ఏజన్సీస్
22 4-477 ఎటిబార్ చౌక్ హైదరాబాదు-500002.



"మరి మమ్మల్ని ఎప్పుడొస్తున్నావు?" అన్నాడు తీరిగ్గా చుట్ట వెలిగించుకుంటూ.

"ఈ వారం వస్తాను మావయ్యా! నాన్నగార్ని మీరు చూశారా? ఎలా వున్నారు?" అన్నాడు ఆతృతగా

గతుక్కుమన్నాడు ముసలాడు

ఆ ముసలి మాష్టారింటికెళ్ళి అతన్ని చూసే తీరిక తనకెక్కడిది! రాబోయే ఎలక్షన్ల హడావుడిలో తీరికలేకుండా తిరుగుతున్నాడయ్యె పైగా తన పుత్రరత్నం మాధవ్ మీద కారాలూ మిరియాలూ నూరుతున్నాడయ్యె కారణమడిగితే చెప్పడు వాడిని నిలువునా పాతినా పాపంలేదని ఎవరితోనో అన్నాడని భార్య చెప్పేంతవరకూ తనకు తెలియదు మొత్తానికి వీళ్లిద్దరిమధ్యా ఏదో జరిగిందని అర్థమైంది అయితే క్రూరత్వంతో వాడు ఎదురుగా వెళ్ళి దెబ్బతీయాలనుకుంటాడు తను శత్రువునెప్పుడూ వెనకగా దెబ్బతీయాలంటాడు అంతే తేడా అందుకే ఆ విషయమేమిటో మాధవ్‌ను అడగదలచుకోలేదు

పైగా మాధవ్‌ను అల్లుడిగా చేసుకుంటే తన కన్నివిధాలా లాభమనే ఆశ లేకపోలేదు ఊళ్ళో మూడొంతులు కుర్రకారు ముసలీ, ముతకా అలగా జనమంతా పడిఛస్తారు మాధవ్ అన్నా, ఆ ముసలి మాష్టారన్నా, ఎందుకోమరి కాబట్టి వీళ్లతో తనకు పొందులాభం పోరునష్టం చుట్ట మరో దమ్ములాగి,

"లేదల్లుడూ ఈమధ్య మీ అత్తయ్యా,

సుదూర తీరాలు

శ్యామలా వెళ్లివచ్చారు 'మాష్టారికి ఒంట్లో బాగులేదంట' అని నాకీ రాజకీయంతో తిరుగుడుతో, సరిపోతుందయ్యె అక్కడికీ రోజా శ్యామల వెళ్లి శాస్త్రులుగారిమ్మన్న కషాయం, జావ కాచి తీసుకెళ్లి స్వయంగా యిచ్చి వస్తుంది దానికి మాష్టారంటే మా చెడ్డ అభిమానంలే మరి యిక నే వస్తానల్లుడూ యింకా కొంచెం పనులున్నాయి, చూసుకొని రాత్రికి వూరు చేరాలి అయితే ఎల్లుండి వస్తానన్నమాటేగా మాష్టారికి కబురుచేస్తాలే" అంటూ లేచి కండువా దులిపి భుజాన వేసుకుంటూ బయలుదేరిన ముసలిని గేటు వరకూ సాగనంపి మళ్ళీ వచ్చి కుర్చీలో వాలాడు మాధవ్

* * *

వళ్ళు సరిగా కోలుకునేసరికి నాలుగువారాలు పట్టింది నాలుగువారాల్లో కాంతిమతి ఆయిదారుసార్లు వచ్చి వెళ్లింది వచ్చినప్పుడల్లా సూర్యానికి బాటిల్స్ తెచ్చియిచ్చేది బాటిల్ దొరికితే సర్వం మరచిపోయేవాడు సూర్యం చాలా కఠోరంగా ప్రవర్తించేవాడు మల్లితో త్రాగనప్పుడు అతని ప్రవర్తనకీ, తాగినప్పటి ప్రవర్తనకీ సహస్రాంశం తేడా కనిపించేది

ఆరోజు ఫుల్ బాటిల్ విస్కీ యిచ్చి సూర్యంతో, "రేపు తీసుకొచ్చి మల్లిని నప్పజెప్పు ఈ రాత్రికి యిక్కడే వుండనివ్వు రేపుమట్టుకు తీసుకొచ్చి నప్పజెప్పు ఇప్పటికే బోలెడు నష్టపోయాను" అంటూ నవ్వుతూ వెళ్లిపోతున్న కాంతిమతిని చూసి,

"అలాగే డియర్" అంటూ నవ్వుతూ బాటిల్ పెదవుల కానించుకొని మూత తీసి త్రాగటం మొదలుపెట్టాడు

ఈ నాలుగువారాలుగా అయిన అనుభవం అతను తాగితే మనిషి కాదని చెప్పడంవల్ల, విసురుగా గదిలో నుంచి వచ్చిన మల్లి అప్పటికే సగం పూర్తిచేసిన బాటిల్ తీసి నేలకేసి కొట్టింది సూర్యం కళ్ళు నిప్పులు చెరిగాయి

"నీకెంత ధైర్యం నా నోటిదగ్గర బాటిల్ నేలకు కొడతావా" అంటూ చేతుల్లో సత్తువ అంతా అయిపోయేవరకూ మల్లిని ఇష్టమొచ్చినట్లు బాదేశాడు మౌనంగా ఆ దెబ్బలన్నీ భరించింది మల్లి కిక్కురుమనలేదు

అన్ని దెబ్బలు కొట్టినా తొణకకుండా నిలబడ్డ మల్లిని చూసి ఆశ్చర్యపోయాడు సూర్యం అప్పటికే తాగిన మత్తు సగానికిపైగా దిగిపోవడంతో నెమ్మదిగా దగ్గర కెళ్లి,

"మల్లి! దెబ్బలు బాగా తగిలాయికదూ! మరి నన్నెందుకలా రెచ్చగొడతావు" అంటూ మల్లి చెంపలు మృదువుగా నిమురుతూ ఏడ్చేశాడు

పెద్దగా నవ్వింది మల్లి

"సూర్యం నువ్వు యివ్వాళ కొట్టిన దెబ్బలు తగల్లేదు నాకు ఇవి దెబ్బల క్రింద లెక్కకురావు నువ్వు నా మనసుమీద తీసిన ఒకే దెబ్బ, చావుదెబ్బ తీశావు ఆ దెబ్బతోనే నేను చచ్చిపోయాను

[36వ పేజీ చూడండి]

బ్రూక్ బాండ్
గ్రీన్ లేబిల్

మంచి కాఫీకి సారవంతమైన రుచికి
ఎల్లప్పుడూ నమ్మవచ్చును

Brooke Bond
Green Label
Blend of Coffee & Chicory

Blend of Coffee & Chicory
Coffee 53% Chicory 47%
Brooke Bond India Limited

Contents: Blend of Coffee & Chicory
Nett weight: 500 g
Month & Year Packed
Code No
Max. Price
Local taxes extra

గ్రీన్ లేబిల్ యొక్క రుచి మీరు దీనిని కొన్ని సంవత్సరాలుగా ఇష్టపడేలా చేసింది. సువాసన మరియు సంతృప్తి నిస్తుంది.

మీ కుటుంబ సాంప్రదాయకంగా వచ్చిన రుచి

OBM-6306A1 TEL

విమల అటూ యిటూ దొరింది అసహనంగా! నీలిరంగు బెడ్‌లైట్ కాంతి గదిలో ఆహ్లాదకరంగా పరుచుకుని వుంది

పక్కనే గోపాల్ హాయిగా నిద్రపోతున్నాడు. పక్క గదిలోనుంచి గొణుగుతున్నట్లు, మెల్లగా చదువుతున్న గిరి గొంతు వినిపిస్తోంది ఆ శబ్దం విమల విసుగును మరింత అధికం చేసింది. చటుక్కున పక్కమీద నుంచి లేచి వచ్చింది హాల్లోకి ఒక కుర్చీలో పుస్తకం మోకాళ్ళమీద పెట్టుకుని తలపక్కకు వంచి నిద్రపోతున్నాడు రవి గిరి గదిలో అటూ యిటూ పచార్లు చేస్తూ చదువుతున్నాడు మెల్లగా విమల హాల్లోకివచ్చింది కూడా గమనించలేదు రవిని అలా చూడగానే విమల మనసు ఎలాగో అనిపించింది మౌనంగా రవిని లేపి, పక్కమీద పడుకోబెట్టింది

- "రాత్రి పదిగంటలు దాటింది, యింక పడుకోరాదూ!" అంది గిరితో


"రేపు క్లాస్‌లో మంత్లీ టెస్ట్ వుంది పిన్నీ! చదువుకోవాలి యింకా!" అన్నాడు

"బోడి టెన్త్ క్లాస్‌కే రాత్రంతా మేలుకుని చదవాలా! రాత్రంతా కంఠతా కొడ్తేకానీ ఫస్ట్ రాంక్ రాదేమో! అనవసరంగా బోలెడు కరెంటు ఖర్చు!" విమల కొంచెం గట్టిగానే విసుక్కుంది. తలుపులు చప్పుడు చేస్తూ మూసి తన గదిలోకి వెళ్ళిపోయింది

గిరి ఒక్కక్షణం నిర్ఘాంతపోయాడు.

మరో అయిదు నిముషాల్లో హాల్లో లైటు ఆరిపోయింది పడుకుందేగానీ విమలకు నిద్ర రావటంలేదు "తను అలా అనకుండా వుంటే బాగుండేదేమో! అయినా వీడికెంత పొగరో! యిప్పుడు చదువుకోవాలి పిన్నీ అన్నవాడు, నేను కొంచెం కసురుకోగానే లైటార్పేయాలా? వెధవ!" కసిగ తిట్టుకుంది మనసులోనే! విమల మనసులో బాధ మరింత అధికమయింది గిరి లైటార్పటం వల్ల తనను అవమానించినట్లు గానే ఫీలవుతోంది విమల మనసు అసలు విమల విసురుకంతా కారణం. ఆ రోజుమధ్యాహ్నం రవీ, గిరీ యింటికి వస్తూనే ప్రోగ్రెస్ రిపోర్టులు యిచ్చారనీ, సంతకం చేసి యిమ్మని, విమల చేతిలో పెట్టారు

"గిరికి ఫస్ట్ రాంక్, రవికి పదమూడో రాంక్", విమల మనసు మూలిగింది చదువు కోసం అందర్నీ "మేడమ్, ప్లీజ్ హెల్ప్‌మీ!" అంటూ డబ్బులు అడుక్కుంటూ వీధుల్లో తిరిగే గిరి జ్ఞాపకంవచ్చాడు గిరిని చూసిన రోజు, "పోనీ రోజూ యింత అన్నం పడేస్తే వాడే చదువు కుంటాడు రవితో పాటే! రవి కూడా ఆ క్లాసే కదా పుస్తకాలు కూడా ఎక్కువ కొనక్కరలేదు" అనుకుంటూ "నాతోవచ్చేస్తావా, మా యింట్లోనే వుండి చదువుకుందువుగానీ" అనేసింది ఆ క్షణంలో గిరి కళ్ళలో మెరిసిన కృతజ్ఞత కన్నా, చుట్టూ వున్న తన మహిళామండలి స్నేహితురాళ్ళు పొగడ్తలే తనకు ఎంతో గర్వాన్ని కల్గించాయి "వీడితోపాటే వాడూ పడివుంటాడులే" అనుకుంది గానీ, పరీక్షలో మార్కులు చూశాక, తన



కొడుకు కంటే వాడు అధికం అనే ఫీలింగు కలగటంతో గిరిమీద అనవసరంగా కోపం, అసూయ పెరిగిపోయింది విమలలో. కానీ దాన్ని బయట పెట్టలేక, మౌనంగా, రెండిటిమీదా సంతకం చేసి యిచ్చేసింది

"అమ్మ తిడ్తుందేమో!" అనుకుంటూ భయం భయంగా చూస్తున్న రవి, అమ్మ ఏమీ అనకపోవటంతో హుషార్‌గా కార్డ్ తీసుకుని లోపలికి పరిగెత్తాడు

"పిన్నీ! నాకు అన్నిట్లో ఫస్ట్‌రాంక్ వచ్చింది పిన్నీ! తొమ్మిదో క్లాస్‌లో కూడా ఫస్ట్‌రాంక్‌లో వచ్చానని హెడ్‌మాష్టరు ఈ రోజు మెరిట్ స్కాలర్‌షిప్ డబ్బులు యిచ్చారు పిన్నీ, యెనభై రూపాయలు, యివిగో!" ఎంతో ఉత్సాహంగా చెప్తూ, నిక్కర్ జేబులోంచి డబ్బుతీసి, విమల చేతిలో పెట్టాడు గిరి దాంతో విమల మనసు మరింత మండింది

"డబ్బులు నాకెందుకూ! నీ దగ్గరే వుంచుకో!" అంటూ తిరిగి గిరి చేతిలో పెట్టేసి లోపలికి వెళ్ళిపోయింది

"గిరిని కావాలని చేరదీసింది తనే! వాడు బాగా చదువుకుని పాసయితే వాడు చదువు కున్నంత వరకూ ఫీజులు కట్టి, చదివిస్తానని చెప్పింది తనే! కానీ వాడు ఫస్ట్‌రాంక్ తెచ్చు కుంటే ఎందుకిలా బాధపడ్తోంది తను? ఈ రవి గాడూ వున్నాడు వెధవ! రోజూ ట్యూషన్ కని నలభై రూపాయలు తగలేసి మాష్టర్ని పెట్టింది బలహీనమయి పోతాడని రోజూ గుడ్లూ, మీగడ పెరుగూ, పాలూ అన్నీ దగ్గరుండి తినిపిస్తుంది ఏం లాభం? ఈ వెధవ ఇద్దరూ ఒక క్లాస్ కాకపోయినా తనకింత బాధ వుండేది కాదు" ఆ గిరిగాడి కంటే తనకొడుకు తెలివి తక్కువ వాడు అనుకోవటానికే విమల మనసుకు బాధగా వుంది

"యింకా నిద్రపోలేదా విమలా?" అన్నాడు గోపాల్ యిటు తిరుగుతూ



నీడపొడుగు

వసుధ

"ఊహూఁ నిద్రరావటం లేదు", అంది విమల అభావంగా

"వాళ్ళు కూడా పడుకున్నరా ?" అన్నాడు. పక్కగదిలో లైటార్పివేయటం చూసి "ఊఁ" అంది విమల మాట్లాడడం యిష్టంలేనట్లు గోపాల్ మళ్ళీ నిద్రలోకి జారుకున్నాడు

విమల మనసులో ఏదో చెప్పలేని అశాంతి "గిరి వున్నందువల్ల తనకు ఎంతో పని తగ్గింది రోజూ పొద్దున్నే, కూరలూ, కావలసిన సామాన్లూ అన్నీ తెచ్చిపెడ్తాడు తనకన్నా ముందే లేచి బాయిలర్ వెలిగిస్తాడు పాపను ఆడించుకుంటాడు అయినా ఎందుకో అసూయ వాడిమీద! ఛి, ఛీ! అలా అనకుండా వుంటే బాగుండేదేమో!" మనసులోనే మధనపడుతూ వుండిపోయింది కాసేపు

విమలలో ఆత్మ పరిశీలన మొదలవగానే ఏదో తప్పు చేశానన్న భావంతో మనసంతా బాధగా అయిపోయింది. కొంచెంసేపు అటూ యిటూ పొర్లి, కొంచెం మంచినీళ్ళు తాగి వద్దామని లేచి వంటింటి వైపు వెళ్ళింది మంచినీళ్ళు తాగి వస్తుంటే గిరి పక్క ఖాళీగా కనిపించింది విమల గుండె గతుక్కుమంది "ఎక్కడికి వెళ్ళాడీ వెధవ ?" అనుకుంది వీధి వాకిలి దగ్గరకేసి వుంది విమల మెల్లగా కిటికీ దగ్గరకు వెళ్ళి చూసింది. యింటి ముందు స్ట్రీట్‌లైట్ వెల్తుర్లో పుస్తకం పట్టుకుని దీక్షగా చదువుతున్న గిరిని చూడగానే విమలకు ఒళ్ళు మండిపోయింది

"వెధవ! ఒక్కమారు కరెంటు ఖర్చు అన్నానని, స్ట్రీట్‌లైట్ కిందకుపోయి చదువుకుంటాడా! ఏం పెద్ద ఐ ఏ ఎస్ ఆఫీసర్ పోస్టుకోసం చదువుతున్నట్లు పోజూ వీడూనూ! రేపందరూ చూసి, 'పని కోసమే వాడిని చేరదీసింది, యింట్లో చదువుకోనీయదూ!' అని అనుకోవటానికి. ఛ, ఛ! యిలాంటి వెధవలను చేరదీస్తే యింతే, అప్రదిష్టే మిగిలేది!" అనుకుంటూ, విసురుగా లోపలికి వెళ్ళి పడుకుని ముసుగు కప్పుకుంది

"ఏం, నాయనా! రాత్రి కరెంట్ ఖర్చవుతోందని అన్నాగానీ, యింట్లో లైట్లార్పి వీధిలో కూర్చుని చదువుకోమన్నానా? అర్ధరాత్రిదాకా చదువుకోకపోతే అంతోటి పరీక్ష రాయలేవా ?" విసురుగా మాట్లాడుతున్న విమల గొంతు విని, "ఏమిటి విమలా, ఏమయింది, ప్రొద్దున్నే వాడిని విసుక్కుంటున్నావ్ ?" అన్నాడు గోపాలం లేచి వస్తూ.

"ఏమీ కాలేదు రాత్రి పదిన్నరయింది గదా, యింక లైటార్పిపడుకో, పొద్దున్నే లేచి చదువుకో నువ్వు అన్నానని, బయటకెళ్ళి ఆ స్ట్రీట్ లైట్ కింద చదువుతున్నాడు ఏం లేకపోయినా ఒక్క మాట అంటే పడలేనంత రోషంవుంది వెధవకు" విమల గట్టిగా అరుస్తోంది

"పోనీలే విమలా! అలా స్ట్రీట్ లైట్ కింద చదువుకునే వారే ఎంతో గొప్పవారు అవుతారట" అన్నాడు గోపాలం ఏదో సర్ది చెప్తున్నట్లు

"ఆఁ, మీకేం ఎన్నైనా అంటారు అవమానంతో నా తల వంగిపోతుంటే, మీరు జోక్స్ వేస్తున్నారు రేపందరూ అయ్యాలి, తిండిపెట్టదు, చదవనీయదు, పని మాత్రం చేయించుకుంటుంది అని ఎన్ననా, నన్నేగా అంటారు చదువుకోవాలంటే నేనేదో పెద్ద అడ్డమయినట్లు మెల్లగా, చప్పుడు కాకుండా తలుపు తీసి బయటకెళ్ళి చదువుతున్నాడు వెధవ. ఏ అర్ధరాత్రి ఎవరన్నా లోపలదూరినా ఎవరికేం తెలుస్తుంది ?" విమల గొంతు తారస్థాయికి చేరుకుంటోంది.

"అది కాదు పిన్నీ! నేను బాగా చదివి ఫస్ట్ క్లాస్‌లో పాసయితే, ఫీజులు లేకుండా కాలేజీలో చేరుస్తానన్నారు హెడ్‌మాస్టారుగారు. అందుకని బాగా చదివి క్లాస్ తెచ్చుకోమని చెప్పారు నిన్న అందుకని రాత్రి కొంచెం ఆలస్యం అయేదాకా లైటువేసి చదువుకున్నాను. బయట లైట్ కూడా బాగానే కనబడుతుంటే అక్కడ కూర్చున్నాను పిన్నీ." గిరి మెల్లగాఅన్నాడు సంజాయిషీయిస్తున్న ముద్దాయిలా

"ఆహాఁ, అంత బాగా కనబడితే అక్కడే చదువుకో రోజూ! నీకిక మా యిల్లు ఎందుకు ? నిన్ను చేరదీసినందుకు నాకెందుకు చెడ్డ పేరు చదువుకోనీయటం లేదని! అలాగే ఎంతసేపు కావాలంటే అంతసేపు చదువుకో!" విసురుగా అంది.

గిరి దెబ్బ తిన్నట్లు చూశాడు

"నేను అలా అనలేదు పిన్నీ! యికనుంచీ రోజూ రాత్రి పదిదాకానే చదువుకుంటాన్లే పిన్నీ!" అన్నాడు మెల్లగా

"నన్నేదో వుద్ధరిస్తున్నట్లు చెప్తావేం! పదిదాకా ఎందుకు, నీ యిష్టం వచ్చినంతసేపు, నీ యిష్టం వచ్చినచోట చదువుకో!" విమల మాటలు ఆపకుండానే గోపాల్, "అబ్బ, పోనీ విమలా! యిప్పుడేమయిందని యింత రాద్ధాంతం చేస్తావు ?" అన్నాడు

విమల యింకేమయినా తిడ్తే, గిరి వెళ్ళిపోతాడేమోనని భయం అతనికి. గిరి వుంటే బాయిలర్ పనీ, బజారుపనీ అంతా అతనే చూసుకుంటాడు.

"వూరుకుంటానండీ! ఎందుకూరుకోనూ? అయినా నేనేం అన్నానని, వాడలా అందరికీ చెప్పకనే తెలిసేట్లు, పగలూరాత్రీ అక్కడ కూర్చుని చదువుకోవాలా? వాడిని యింట్లోనే కూర్చుని చదువుకోరా అని బ్రతిమిలాడాల్సిన అవసరం నాకేం లేదు పొమ్మనండి ఎక్కడికయినా!" విమల విసురుగా లోపలికెళ్ళిపోయింది

గోపాల్ మౌనంగా బ్రష్‌తీసుకుని బాత్రూంలో దూరాడు విమల కంత కోపం ఎందుకు రావాలో అతనికి అర్థం కాలేదు కానీ ఆ మాటే పైకి అంటే విమల కోపం తనమీదకు తిరుగుతుందనే భయంతో నోట్లో బ్రష్ దూర్చాడు

"పిన్నీ! నేను నిన్ను అవమానించాలని ఎయట చదువుకోలేదు నాకు స్ట్రీట్ లైట్ వెలుగులో చదువుకోవటం కొత్తగాదు బజార్లో ఎదువుకోవటం, అక్కడే నిద్రపోవటం నాకు అలవాటే! యిక్కడవుండి, నిన్ను కష్టపెట్టే కన్నా నేను నా పాతచోటికే వెళ్తాను" గిరి ఈ మాటలు విమలకు చెప్పాలనుకున్నాడు గబగబా తన సంచీలో తన రెండు చొక్కాలూ, నిక్కర్లు, పుస్తకాలూ పెట్టుకుని, "నేను వెళ్తాను పిన్నీ!" అన్నాడు విమల వంటింట్లోంచి బయటికిరాలేదు 'వుండమని బ్రతిమిలాడాలేమో వెధవని!" అనుకుని, మూతి తిప్పుకుంది నిజంగా వాడు అంతపనీ చేస్తాడని అనుకోని విమల అవమానంతో

నీడ పొడుగు

రగిలిపోయింది

"వెధవ పోతాడట పోనీ! ఆకలి మండితే వాడే వస్తాడు తిండీ, గుడ్డా అన్నీ అమరితే యిలాగే తల తిరుగుతుంది అడ్డమయిన వెధవలకీ!" విసుక్కుంటూ గోపాలం కాఫీ గ్లాస్ అక్కడ పెట్టేసి, లోపలికి వెళ్ళిపోయింది

* * *

సాయంత్రం, రేయిలో సంధి సంతకం చెస్తుందేమో అన్నట్లు ఆకాశం అంతా నల్లని చీకటితో నిండిపోయింది

గిరి వెళ్ళిపోయాడు ఆటలకు వెళ్ళిన రవి యింకా రాలేదు విమల కిటికీలోంచి బయటకు చూస్తూ నిలుచుంది

స్ట్రీట్ లైట్ కింద నుంచి ఎవరో వెళ్తున్నారు దూరంగా నిలబడినపుడు మన వెనక ఎలచే నీడ, దీపం కిందకు రాగానే మన ముందుకు పరుచుకుంటోంది దీపం వెలుగు వెనక్కి వెళ్ళే కొద్దీ, నీడ పొడుగు పెరిగిపోయి, మనిషినే మింగేటట్లు ముందుకు పోతోంది అదే చూస్తున్న విమల మనసులో ఏదో కసిరేసింది "ఆ వెధవ కూడా యీ నీడ లాగే ఒదిగి ఒదిగి వచ్చి, నన్నే మించి, అవమానించి పోయాడు" కసిగా అనుకుంది విమల గుండెలో ఏదో కసి ఎవరినో, ఏదో చేసేయాలన్న ఆవేశం పెరట్లోకి వెళ్ళి చిన్నరాయి తీసుకువచ్చింది

చీకటి చిక్కగా ముసురుకుంది వీధిలో సంచారం లేదు ఆ చీకటిలో ... ఆ మౌనంలో విమల గురిచూసి విసిరింది రాయిని


"యిక వెలుగులేదూ, నీడాలేదూ" అంటూ భళ్ళున్న శబ్దం చేస్తూ, పగిలింది దీపం

విమల నుదిటి మీద చిరుబిందువులు మెరిసి, వెలుగుతోపాటే జారిపోయాయి ★

కవితకోసం!


కవిత కోసం కష్టాలను భరిస్తాను
శతకోటి సుఖాలను చవిచూస్తాను
ప్రతి క్షణం రసోన్ముఖంగా గడవాలని
ప్రయాసల బృహత్కార్యం చేస్తాను
ఆకలేసే అన్నం తిన్న ఆనందంకంటే
రతిక్రీడ రమ్యతకంటే
కవిత పడితే వ్యక్తపరపలేని
ఆనందాన్ని అనుభవిస్తాను
కవిత కోసం ఎన్ని
కష్టాలైనా భరిస్తాను

— జి. శ్రీశైలం



శ్రీ రాజలక్ష్మీ ఆర్ట్ పిక్చర్స్

గంగాధర్



నిండు నూరేళ్ళు

ఈస్ట్మన్ కలర్

దర్శకత్వం: కె. రాఘవేంద్రరావు B.A., నిర్మాత: మిద్దె రామారావు

కథ: సత్యానంద్, జంధ్యాల, మాటలు: సత్యానంద్, పాటలు: వేటూరి సుందరరామమూర్తి, కెమెరా: కె.యస్. ప్రకాష్, సంగీతం: చక్రవర్తి

SREE PUBS ,వి.యం.సి. విజయకృష్ణా మూవీస్



'యుగంధర్'లో ఎన్ టి ఆర్ , సత్యనారాయణ



"ఎందు మారేళ్ళు"లో జయసుధ, చంద్రమోహన్

శ్రీ వేంకటేశ్వర వ్రత మహాత్మ్యంలో ఉంగరం మహాత్యం

పోతురాజు (సారథి)కి ఒక యక్షిణి ఒక ఉంగరాన్ని ఇమ్మా, దానివల్ల మూడు కోరికలు పొందవచ్చునని చెప్పి, అంతర్ధానమైంది పోతురాజు మహదానందంతో అంతఃపురానికి వచ్చి, చంప (విజయలక్ష్మి)ని పిలిచాడు "చంప! చంప! చంప!"

"చంప గంప దుంప అంటూ నాదుంప తెంచుతావుగాని, నాకోసం ఏం తెచ్చావ్?"

"ఏం కావాలో కోరుకో ఇస్తాం"

పక్కనేవున్న మంగళవర్మ "ఆశ్రమవాసి పీఠం తెచ్చివ్వగలడు బూడిద మంత్రికుమారులం ఏం కావాలో కోరుకో ఇస్తాం," అన్నాడు

"ఒరేయ్ మంకో! చూస్తావురా నామహిమ! ఏం కావాలో కోరుకో"

"ను వ్వెక్కడికీ వెళ్లకుండా, ఎవర్నీ పిలవకుండా నాకు అప్పాలు కావాలి"

"అప్పాలు కావాలి ఓం బెకబెక తికమక ఎకచక! అప్పాలు తెచ్చి పెట్టవే, అందాల సుందరీ!" అని పోతురాజు అనగానే ఒక పళ్ళెంలో అప్పాలు వచ్చాయి

మంగళవర్మ ఆనందంతో "భలే భలే.. ఇవన్నీ నాకే!" అంటూ అప్పాలు ఆరగించబోతూండగా పోతురాజు రహస్యంగా "చంపా! తగిన శాస్తి చేస్తాను చూడు!" అని చెప్పాక కళ్ళు మూసుకొని, "ఓం బెకబెక తికమక ఎకచక ఈ అప్పడాలన్నీ చచ్చిన కప్పలు చేయవే, అందాల సుందరీ!" అన్నాడు

అంతే మంగళవర్మ పళ్ళెంలో కప్పలను చూసి గావుకేకెట్టి పరుగు లంకించుకున్నాడు చంప, పోతురాజు విరగబడి నవ్వసాగారు

కె ఎస్ ఆర్ దాస్ దర్శకత్వంలో కృష్ణా క్రియేషన్స్ "శ్రీ వేంకటేశ్వర వ్రత మహాత్మ్యం" నవ్వేల చిత్రం తుది మెరుగులు దిద్దుకుంటోంది జి ఎస్ రాజు సమర్పణలో జి సి కృష్ణంరాజు, జి రామకృష్ణంరాజు నిర్మాతలు

వందేమాతరం

దీపక్ వద్ద సహకార దర్శకుడుగా కృషి చేసిన బండి కృష్ణారావు రచన, దర్శకత్వం వహిమ్మా నిర్మించిన ప్రియదర్శిని క్రియేషన్స్ "వందేమాతరం" చిత్రాన్ని ఇటీవల పత్రికా కర్తలకు చూపించారు. 'ఆడది ఆటబొమ్మ కాదు, కీలుబొమ్మ కాదు' అనే ఇతివృత్తంతో తరతరాలుగ భారత నారీమణులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎంతో సాహసంతో తెరకెక్కించారు శ్రీహరి, రత్నకుమారి, వసంత, విజయశ్రీ ముస్నగువారు పాల్గొన్నారు దేవదాస్ పీటర్ సమర్పించే ఈ చిత్రానికి పి సోమశేఖర్ ఛాయాగ్రాహకుడు గుణసింగ్ సంగీత దర్శకుడు

Bachi THARAKARAMA

సినిమా విశేషాలు



రోజుకి రెండు చిత్రాలా ?

గత సంవత్సరం 619 చిత్రాలు నిర్మించి భారత ఫిలిమ్ పరిశ్రమ రికార్డు నెలకొల్పింది. ఇది 1977 సంవత్సరం కన్నా 12 శాతం పెరుగుదల. ఈ ఏడు సెప్టెంబర్ నెలాఖరు వరకు దేశం మొత్తంమీద 514 చిత్రాలు సెన్సార్ అయ్యాయి. డిసెంబర్ పూరయ్యే లోగా చిత్రాల సంఖ్య 700 దాటుతుందని అంచనా. అంటే— రోజుకు రెండు చిత్రాల చొప్పున అన్నమాట! జనవరి — ఆగస్ట్ మాసాల మధ్య సెన్సార్‌వారు మలయాళం 94, తమిళం 88, హిందీ 80, తెలుగు 74 చిత్రాలకు సర్టిఫికేట్లు ఇచ్చారు. ఇంతవరకు 13 బెంగాలీ చిత్రాలే సెన్సార్ అయ్యాయి. నిరుడు 'ఎ' సర్టిఫికేట్ పొందిన చిత్రాలు 68 అయితే, ఇంతవరకు 74 చిత్రాలకు 'ఎ' సర్టిఫికేట్ ఇవ్వబడింది. వీటిలో 62 దక్షిణ భారతంలో తయారైనవి. ఈ లెక్కన మనదేశంలో తయారయ్యే చిత్రాలలో సగం పైగా దక్షిణ భారతంలోనే తయారవుతాయేమో ననిపిస్తోంది.

లతామంగేష్కర్ రికార్డు

యాభై ఏళ్ళు దాటిన (జననం 1928) లత ఇంతవరకు 20 భాషలలో కలిపి పాతికవేల పాటలు పాడింది. ఈమె తొలుత కొన్ని మరాఠీ, హిందీ చిత్రాలలో పాత్రలు కూడా ధరించింది. లోగడ గ్రామ్‌ఫోన్ రికార్డులమీద ప్లేబాక్ పాడిన వారి పేర్లు కాక పాత్రధారుల పేర్లే వేసేవారు. ఇది చాలా అన్యాయమని లత తీవ్ర నిరశనము తెలిపిన తర్వాతనుంచి గాయనీ గాయకుల పేర్లు వేయసాగారు. లత జీవితం మీద "మీరాకే ప్రభు" అనే చిత్రాన్ని లతతోనే తీయాలనుకున్నాడు ఓ నిర్మాత. ఎందుచేతో ఏమో అది కార్యరూపం దాల్చలేదు.

రీనారాయ్ విచారం

"టక్కర్" హిందీ చిత్రంలో సంజీవ్‌కుమార్ సరసన రీనారాయ్‌ను బుక్ చేయాలనుకున్నాడు హీరో కృష్ణ. ఆమె ఎక్కువ పారితోషికం అడగడంతో ఆ పాత్రకు జీనత్ అమన్‌ను బుక్ చేశాడు. షూటింగ్ కూడా ప్రారంభమైంది. తను ఓ చక్కని అవకాశాన్ని పోగొట్టుకున్నానని రీనారాయ్ ఇప్పుడు బాధపడుతోందట. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకొని ప్రయోజన మేమిటి?

నేషనల్ పార్టీ

హిందీ చిత్రరంగంలోని ప్రముఖులందరూ కలిసి లోక్‌సభ ఎన్నికల్లో నిలబడడానికి 'నేషనల్ పార్టీ ఆఫ్ ఇండియా' అనే ఓ పార్టీని స్థాపించి, దేవానంద్‌ను అధ్యక్షుడుగా ఎన్నుకున్నారు. 500 సీట్లలో 300 సీట్లయినా దక్కక తప్పదని దేవానంద్ సెక్రటరీ అమిత్‌ఖాన్ ఆశాభావం.

హిందీలో సీతాపతి సంసారం

సంజీవ్‌కుమార్ నాయకుడుగా "సీతాపతి సంసారం" చిత్రాన్ని హిందీలో నిర్మించడానికి నిశ్చయించారు ప్రతాప్ ఆర్ట్స్ అధినేత కె. రాఘవ.

సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో కృష్ణంరాజు

"సితీ నిజాయితీ" చిత్రం అనంతరం సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో కృష్ణంరాజు నటించే పన్నెల చిత్రాన్ని నాచు శేషగిరిరావు నిర్మిస్తారు. డీ. వి. నరసరాజు సంభాషణలకర్త.

"రామ్ — హామ్ — రాబర్ట్"

"అమర్ అక్బర్ ఆంథోనీ" చిత్రం ఆధారంగా విజయనిర్మల స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో హీరో కృష్ణ నటిస్తూ సమర్పించే పైపద్మావతి

'దశ తిరిగింది'లో మురళీమోహన్, దీప



'సంసార బంధం'లో ప్రభ, శ్రీధర్

ఫిలిమ్స్ పన్నెల 'చిత్రంలో రజనీకాంత్, చంద్రమోహన్, జగ్గయ్య, అల్లురామలింగయ్య, కాంతారావు, త్యాగరాజు, శ్రీదేవి, జయలక్ష్మి, అంజలీదేవి పాల్గొంటున్నారు. మహారథి రచయిత. ఆరుద్ర, సి. నారాయణరెడ్డి, వేటూరి గీతాలకు చక్రవర్తి బాణీలు కూర్చారు. పుష్పాల గోపీకృష్ణ ఛాయాగ్రాహకుడు. శిల్పం, కూర్పులను కొండపనేని రామలింగేశ్వరరావు, ఆదుర్తి హరనాథ్ నిర్వహిస్తున్నారు. ఉప్పలపాటి సూర్యనారాయణబాబు నిర్మాత.





ఆలంబన

కన్నెగంటి చంద్రశేఖర రావు



సరిగ్గా, పన్నెండుగంటల ముప్పయితొమ్మిది నిముషాలకు, అంటే మరో పదహారు నిముషాలకు కృష్ణా ఎక్స్‌ప్రెస్ గుంటూరు రెండో నెంబరు ప్లాట్‌ఫారం మీదికి రావలసి వుండగా ఓ అమ్మాయి నన్ను ఢీకొట్టింది కాదు నేనే ఆ అమ్మాయిని ఢీకొట్టి వుండొచ్చు అలా ఢీకొట్టిందాకా నేనా అమ్మాయిని చూడలేదు టైము చూడడానికి తలకాయొంచకపోతే ఆ అమ్మాయి స్పర్శ ఎంత బావుంటుందనుకున్నా మనసు మూలల్లో వున్న సహజమైన పిరికితనంవల్ల డాష్ యివ్వడానికి వీలుండేదికాదు దానివల్ల ఏమంత ప్రమాదమూ జరగలేదు మెత్తగా తగిలిన స్పర్శ .. ఒంటికి ఒత్తుకున్న వెచ్చటి స్పర్శ ఝల్లుమనిపించి ఆ యోమయంలో మునిచేలోగా పాతికేళ్ళు ఒంటబట్టిన నాగరికత థాంక్స్ బదులు చటుక్కున సారీ చెప్పేసింది ఎదురొచ్చిన సారీని గమనించకుండానే.

కాస్త తేరుకున్నాక తిరిగి చూస్తే ఆ అమ్మాయి తలను కొద్దిగా ప్రక్కకుతిప్పి ఇంకో అమ్మాయితో మాట్లాడుతుంది, మెల్లగా నడుస్తూనే బహుశా ఇద్దరూ ఫ్రండ్సయి వుండొచ్చు. ఇద్దరి భుజాలనా వున్న ఎయిర్ బాగ్‌లను బట్టి వాళ్ళూ ప్రయాణానికేననిపించింది ఆ అమ్మాయి నల్లచీరా, జాకెట్టూ కనిపించాయి కాని, ప్రక్కనున్న అమ్మాయిని సరిగ్గా చూడబోయేలోగా, కళ్ళకెవరో అడ్డమొచ్చారు మొత్తాని కిద్దరూ బ్రహ్మచారి కళ్ళకు మంచి సౌష్టవాకారాలుగా అనిపించారు. ఆ గాభరాలో వాళ్ళ మొహాలే సరిగా చూళ్ళేదుకాని, మళ్ళీ వాళ్ళ వెంట పరుగెత్తుకువెళ్ళా పరధ్యానంలో మళ్ళీ ఏ అమ్మాయికో కాక ఏ మగవెధవనో ముసలమ్మనో గుద్దుకుంటే వచ్చే పాట్ల గురించి విచారించి, ట్రెయినెక్కాక ఎక్కడికీ తప్పించుకు వెళ్ళలేరని తృప్తిపడి మెల్లగా హిగ్గిన్‌బాథమ్స్ వేపు వెళ్ళి అన్ని పత్రికల అట్టమీది బొమ్మలూ, లోపలి బొమ్మలూ పరిశీలించి, తెలుగు వీక్లీ ఒకటి కొనుక్కుని బాగ్‌లో ఇరికించి, ప్లాట్‌ఫాం మీది కొచ్చేసరికి, తన జీవితంలో పదోసారో ఏమో ఖచ్చితమైన టైంకే వచ్చేసింది కృష్ణా ఎక్స్‌ప్రెస్ రామా కృష్ణా అనుకుంటూ రాక్షసుడిలా.

మామూలుగానే రెండుక్షణాల్లో గందరగోళం. ఎక్కేవాళ్ళూ, దిగేవాళ్ళూ, పరుగులుతీసే చీరలూ పాంట్లూ, ఎయిర్‌బ్యాగ్‌లూ, సూట్‌కేసులూ కంపార్టుమెంటు నంబర్లూ, సీటు నంబర్లూ...

సరిగ్గా విశ్రాంతేనా తీసుకోకుండా పావుగంటలోనే బయలుదేరింది కృష్ణా పదిమంది కూర్చోవలసిన ఆ ఎదురెదురు జంట సీట్లకు నేనొక్కణ్ణే అయ్యేను ప్రక్కనున్న సింగిల్ సీట్లలో ఒకదాన్లో పొట్టిగావుండి పొట్టవేసుకొని ఒకాయన కూర్చున్నాడు ఆయన కెదురుగా ఆయనలాగే జుట్టునెరిసినా ఎత్తుకుపొట్టలేకుండా, పొడుగ్గా వున్నాయన కూర్చునివున్నాడు

ఆ పది సీట్లకు ఏకచ్ఛత్రాధిపత్యం వహించాల్సి వచ్చినందుకు సంతోషించడమో, విచారించడమో తేలకముందే ఇందాక చూసిన అమ్మాయిలిద్దరూ అక్కడిదాకా వచ్చి ఆగారు సీటు నంబర్లు చూస్తూ వాళ్ళే నన్ను వెతుక్కురావడం చూసి ఏదో సామెత గుర్తురాబోయింది కాని వెంటనే ఆగిపోయింది, ఆ అమ్మాయి "ఇది ఆరో నెంబరు కంపార్టుమెంటే గదండి" అని అడగడంతో

"అవును" అని చెప్పేసేను నిజమే, ఎప్పుడూ నిజం చెప్పే హరిశ్చంద్రుణ్ణి కాకపోయినా

నా ఎదుటసీట్లోనే కూర్చున్నారువాళ్ళిద్దరూ. బహుశా కంపార్టుమెంటు నంబరు ప్లేట్స్ మార్చే ముందే ఎక్కేసి ఉండొచ్చు వాళ్ళు మళ్ళీ గుర్తురాని సామెత గురించి ఆలోచించడానికి ప్రయత్నిస్తూ, కిటికీ వేపు తల త్రిప్పి ఓరకంట వాళ్ళను పరిశీలించడంలో మునిగిపోయాను ఆ విషయమే మరిచిపోయి

ఇందాక కనపడని రెండో అమ్మాయి చీరరంగు

పసుపుపచ్చ అనీ, దాని మీద ఎరుపురంగు పూలు ప్రింట్ చేయబడిఉన్నాయనీ, పసుపురంగుజాకెట్టే వేసింది అనిన్నీ, ఆమె ఛామన ఛాయ దేహానికి ఆ రంగు నప్పిందనిన్నూ నా కళ్ళు గ్రహించేయి నన్ను గుద్దిన పిల్ల ఎర్రగానే ఉండి నుదుటిమీద కుంకుమ బొట్టు పెట్టుకుందండి, రెండో అమ్మాయిలాకాక. ఇద్దరూ సన్నటి నెక్లెస్‌లు వేసుకున్నారు. ఇద్దరికీ చెరో ఇరవయ్యేళ్ళుండొచ్చు. ఇద్దర్లో ఎవరికీ పెళ్ళయ్యుండదని గట్టిగా చెప్పొచ్చు. కావ్య కన్యలంత బ్రహ్మాండమైన సౌందర్యవతులు కాకున్నా కళ్ళు తిప్పుకోలేనంత అందం కనిపిస్తూంది కాబట్టి, వాళ్ళ పెళ్ళి కాక పోవడానికి అందవిహీనత కారణం కాదనీ చెప్పొచ్చు, కాని మరెవరితో చెప్పాలో తెలీక నాకు నేనే లోపల చెప్పేసుకున్నాను

బ్యాగ్‌లో నుండి వీక్లీ తీసి చదవడం మొదలు పెట్టాను మధ్య మధ్య అటుకేసి చూపులు పోవడంవల్ల అంత ఫాస్ట్‌గా చదవలేకపోయాను ఇద్దర్లో ఎవరన్నా వీక్లీని అడక్కపోరనకున్నా కాని ఎవరూ అడిగేట్టు లేరు నా అంతట నేనే పలక రిద్దామనుకుంటే ఏదో పిరికితనమో సిగ్గో అడ్డొస్తూంది. మరంచేత అంతకుముందులాగే నోర్మూసుకుని, పొట్టాయనా, పొడుగాయనా ఏంచేస్తున్నారో చూద్దామని తల తిప్పాను ఇద్దరూ ఏవో మాట్లాడుకుంటూ ఉన్నారు.

అమ్మాయిలూ ఏదోమాట్లాడుకుంటున్నారు నేనిక సీరియస్‌గా సీరియల్లో తల ముంచేశాను

ట్రెయిన్ ధన్‌ధన్ మంటూ కృష్ణాబ్యారేజి దాటి విజయవాడ స్టేషన్‌లో ఆగింది. దిగి టీ తాగి మళ్ళీ ఎక్కాను నా పక్క సీట్లో చూడగానే పెద్ద ఉద్యోగి అనిపించే ఆరడుగుల పర్సనాల్టీ హిప్పీ క్రాఫ్‌తో ఫుల్‌హాండ్స్ షర్టు టక్ చేసు కున్న, షూస్ వేసుకున్నతను కూర్చుని ఉన్నాడు. నేనలా కూర్చున్నానో లేదో ఎక్స్‌ప్రెస్ బయల్దేరింది.

అలా కూర్చున్నవాడు మామూలుగా కూర్చుంటేగా! జేబులో నుండి సిగరెట్ తీసి వెలిగించేడు. ఒక దమ్ములాగి "ఎనీ అబ్జెక్షన్" అని అడిగేడు సిగరెట్ ఒక చేత్తో పట్టుకుని పొగ వదులుతూ. అయితే అలా అడిగింది నన్నుకాదు ఆ అమ్మాయిలను ... అందుకే నాక్కొద్దిగా కోపం వచ్చింది నా అభ్యంతరంతో అతనికి పనిలేదా అనుకున్నాను అయినా సిగరెట్ కాల్చి, పొగ మొహంమీది కొదిలి 'ఏమన్నా అభ్యంతరమా' అని అడిగితే, సభ్యనాగరికులు మొహమాటం లేకుండా 'అవున్నాకది పడదు ఆర్పి మరీ అవతల పడేయండి' అని చెప్పగల్రా !

మీది కొచ్చిన పొగకు ఉక్కిరిబిక్కిరి అవుతూనో మరి కాదన్నట్లుగానో అడ్డంగా తలూపుతూ "నో అబ్జెక్షన్" అంది నల్ల చీరమ్మాయి. పసుపుచీరమ్మాయి షాపులోని కొనలేని ఖరీదైన చీరని చూసినట్టుగానో లేక లోక భయంలేని నూనూగుమీసాల కుర్రాళ్ళు ఎగ్జిబిషన్‌లో గుడ్లప్పగించి ఆడ చిత్రాన్ని చూసినట్లుగానో అతనివేపే చూస్తూంది.

నేను కిటికీవేపు తల తిప్పాను.

"ఎక్కడిదాకా మీరు ?"

అడిగింది నేను కాదు అతను. నన్ను కాదు వాళ్ళనే కర్తనో, కర్మనో నేనయ్యుంటే సంతోషించకపోయినా ఆ సన్నటి కోపం మాత్రం వచ్చేదికాదు వీళ్ళెక్కడిదాకా వెళ్తే ఇతని కెందుకో? ఇతనేమన్నా వాళ్ళకు టికెట్లు తీసుకోబోతున్నాడా? ఆ అమ్మాయిలైనా మీకెందుకంటారా? అబ్బే ...

"ఖమ్మంఅండీ" నల్లచీర.

"మరి మీరు ?" పసుపుచీర.

"నా పేరు వెంకటాచలమండీ! వరంగల్ వెళుతున్నాను. అక్కడ ఇంజనీర్‌గా పని చేస్తున్నాను మీరేం చేస్తున్నారు ?"

"గుంటూర్లో బి. ఇడి. ట్రెయినింగు తీసుకుంటున్నామండీ! ఖమ్మంలో మా ఫ్రెండ్ పెళ్ళి. నా పేరు సుమ. ఇది రజని." నల్ల చీరమ్మాయి అంది

"మంచి పేర్లు" సన్నగా నవ్వుతూ అన్నాడతను.

"థాంక్స్." పసుపుచీరమ్మాయి రజని అంది

కోపమో మరి అసూయో నాక్కొంచెం పెరిగింది. మీ ఖర్మ, మీయిష్టం ... నాకనవసరం అనుకుని కిటికీగుండా కనిపించే దూరపు కొండలూ, పచ్చటి చేలూ చూడడం మొదలెట్టాను వాళ్ల మాటలు చెవుల పడకుండా వుండడానిగ్గాను ఇందాక గుర్తురాని సామెతగూర్చి ఆలోచించడం ప్రారంభించేను

సామెత గుర్తుకురాలేదు కాని వాళ్ల నవ్వులు పకపకమని వినిపించేయి అతనేదో జోకేసి నట్లున్నాడు "అంత కష్టపడితేకాని ఈరోజుల్లో బ్రహ్మచారిగాళ్లకు ఇళ్ళు అద్దెకు దొరకవండీ" అన్నాడు అప్పుడే అంతకష్టమూపడి విశ్రాంతి తీసుకుంటున్న పోజుపెడ్తూ

కొద్దిగా ఆగి అడిగేడు "మీరు కార్డ్స్ ఆడతారా ?"

అతనడగ్గానే ఇద్దరూ సంతోషంగా తలలూపేరు.

వాళ్ళ మొహాల్లో ఏదో ఇంద్రజాలం విచిత్రం జరిగిపోయినట్లుంది. గుంటూరు నుండి విజయవాడ వరకూ వాళ్ళ మొహాల్లో ఏదో లోప మున్నట్లు తోచిందేకాని స్పష్టంగా తెలియలేదు అంతకుముందు నిర్జీవంగా ఉన్న కళ్ళు ఇప్పుడు నవజీవనంతో తళతళలాడుతున్నాయి. మొహాల్లోకి కూడా ఏదో క్రొత్త కళ వచ్చినట్లనిపించింది

అతను కార్డ్స్ బయటికి తీశాడు.

నేను తల కిటికీ వేపు తిప్పి, నేనొదిలిన ఆఫీసులోని నా స్నేహితుల గురించీ, క్రొత్తగా జాయినవ్వాల్సిన ఆఫీసు గురించీ తలచుకుంటూ, ఊహించుకుంటూన్నాను

మళ్ళీ నవ్వులు వినిపించాయి త్రివేణీ సంగమంలా. నాకు మరికాస్త కోపం వచ్చింది అతనంటున్నాడు "అయినా మీలాంటి వాళ్ళకంత కష్టముండదులెండి! మీ అందం చూసేనా ఏ ఆఫీసరో ఎగరేసుకు పోతాడు కట్న కానుకలు లేకుండానే."

వాళ్ళుకొద్దిగా సిగ్గుపడుతూనే నవ్వుతున్నారు

అతనప్పుడే వాళ్ళతో అంత చనువుగా సరదాగా మాట్లాడడం చూస్తే నాకసూయ పుట్టింది. నా చేతకానితనం మీద కోపంవచ్చింది బహుశా నా ముఖం నల్లబడే ఉండొచ్చు.

పొట్టాయనా పొడుగాయనా ఏదో చెప్పుకుని నవ్వుకుంటున్నారు

ఎక్స్‌ప్రెస్ ఖమ్మంలో ఆగింది ఇద్ద రమ్మాయిలూ లేచారు. వాళ్ళ మొహాల్లో కొద్దిగా బాధ బయటికి కన్పిస్తూనే ఉంది

"మళ్ళీ ఎప్పుడో కలుసుకుంటాము లెండి ఇలాగే" అతను చెప్తున్నాడు వాళ్ళతోపాటే దిగి ఏదో మాట్లాడేడు

ఎక్స్‌ప్రెస్ మెల్లిగా బయలుదేరింది అతనొచ్చి కూర్చున్నాడు.


"పూర్ గర్ల్స్" అతను సగం స్వగతం గానూ, సగం నాతోనూ అన్నట్లు అన్నాడు

నేనతని కేసి చూశాను

"మీరెక్కడిదాకా" అతనడిగేడు

"హైద్రాబాదు"

"జాబ్ చేస్తున్నారా ?"



ఘడియకో సారి మార్పులు చెందే సూర్యుడు!

సూర్య గోళంలో జరిగే ప్రక్రియలు ప్రతి పదకొండు సంవత్సరాల కొకసారి మార్పు చెందుతుంటాయని శాస్త్రవేత్తలు చాల సంవత్సరాల క్రిందటనే కనుగొన్నారు. అయితే, మన భూమికి అన్నిటికన్నా దగ్గరగా వున్న యీ నక్షత్రంలోని ప్రక్రియలు సంవత్సరాల వ్యవధిలో నాక, గంట గంటకు, నిముష నిముషానికి మారుతున్నవనీ, యీ మార్పుల ప్రత్యక్ష ప్రభావం దాని పరిణామంపైనా, కాంతిపైనా వుంటున్నదనీ యీ మధ్యనే కనుగొనటం జరిగింది

సూర్యుని అంతటి భారీ పరిమాణం గల నక్షత్రం రెండు లేదా మూడు గంటల కొకసారి సంకోచ వ్యాకోచాలు పొందుతూ వుండవచ్చుననే లెక్కను యీ నిర్ధారణకు రావడం జరిగింది ఈ సంకోచవ్యాకోచ వ్యవధి ఖచ్చితంగా తెలిస్తే యీ సూర్యుని నిర్మాణం గురించి మరింత వివరమైన సమాచారం లభిస్తుంది. అప్పుడది సజాతి ప్లాస్మా మండలమా, లేక దానిలో దళసరి శిలాఖండం లాంటి దేదైనా వుందా అనే విషయం మనకు తెలుస్తుంది.

అలాంటిది వుంటేనే హీలియం, హైడ్రోజన్ కేంద్రకాలు సమ్మిశ్రణపొంది శక్తి పుద్భవించే వీలుంది అది లేకపోతే సౌరశక్తికి మూలమేమిటనే ప్రశ్న మిగులుతుంది.

అకాడమీషియన్ సెవెర్నీ, ఆయన సహచరులూ కలిసి సేకరించిన లెక్కలను ఆధారం చేసుకొని యీ నక్షత్రం 2 గంటల 40 నిముషాల కొకసారి సంకోచ వ్యాకోచాలు పొందుతూ వుందని నిర్ధారణ చేయటం జరిగింది దీన్నిబట్టి సూర్యుడు ఒక సజాతి నిర్మాణమయి వుండగల అవకాశం ఎంతయినా వుంటుంది. క్రిమియా గ్రహవేధశాలలోని భారీ సౌర దూరదర్శినిని ఉపయోగించి పరిశోధనలు జరిపి యీ కాలాన్ని నిర్ధారణ చేశారు సున్నితమైన యీ పరికరం సాయంతో సూర్యుణ్ణి 150 మిలియన్ కిలోమీటర్ల దూరం నుంచి పరిశీలించి, సెకనుకు రమారమి 50 మీటర్ల లెక్కన సూర్యోపరితలం మీద సాగుతున్న మార్పులను కొలవటం జరిగింది ఈ మార్పుల పర్యవసానమే సూర్యకాంతిలోని హెచ్చు తగ్గులని కనుగొన్నారు సోవియట్ ఖగోళ శాస్త్రవేత్తలు జరిపిన యీ ప్రయోగం ప్రపంచ శాస్త్రజ్ఞుల దృష్టిని ఆకట్టుకొంది వారు తమ సోవియట్ సహచరుల ప్రయోగ ఫలితాలను క్షుణ్ణంగా వివేచన చేశారు క్రిమియా గ్రహవేధశాలలోని శాస్త్రజ్ఞులూ, సౌర సంకోచ వ్యాకోచాలను తాము కూడా పరిశీలించి, స్టాన్‌ఫోర్డు సౌర గ్రహవేధశాలలోని వారూ కలిసి సంయుక్తంగా ఒక పరిశోధనా పత్రాన్ని సిద్ధం చేశారు సౌర సంకోచ వ్యాకోచాలు వస్తుగతి వాస్తవమని వారు యీ పత్రంలో ముక్తకంఠంతో నిర్ధారణ చేశారు

ఈ సంకోచ వ్యాకోచాలే, సౌర థర్మో న్యూక్లియర్ శక్తికి మూలమా అనే చర్చ యిప్పుడు ముమ్మరంగా సాగుతూ వుంది ఏది ఏమైనా ఈ సౌర సంకోచ వ్యాకోచాల గురించిన సమాచారం, సౌర మండల అధ్యయనానికి గొప్ప దోహదం కూర్చిందనటంలో ఎలాంటి సందేహం లేదు 

ఆలంబన

''అవును. పి అండ్ టి లో క్లర్కును'' అబద్ధమాడలేకపోయాను.

''పాపం వాళ్ళు చూడండి! జీవితం మీద ఆశ చచ్చిపోయినట్లు నిరుత్సాహంతో, నీరసంగా ఉన్నారు. అబద్ధాలయినా చెప్పి వాళ్ళ బ్రతుకులకు కాస్త తీపి రుచి చూపించాలనిపించింది''

వాళ్ళనుద్దేశించే అన్నాడని అర్థమయింది కాని, అబద్ధాలేవిటా అనుకున్నాను అతనికి నా అనుమానం అర్థమైనట్లుంది సన్నగ నవ్వి అన్నాడు.

''నిజానికి నేను ఇంజనీర్ని కాను బి ఎ కష్టపడి అయిదేళ్ళలో పూర్తిచేశాను ఇంతవరకూ జాబ్ దొరకలేదు రేపు ఇంటర్వ్యూ. ఫ్రెండ్ షర్టూ, ప్యాంటూ లాక్కుని తొడుక్కుని రాక తప్పలేదు కాని చూడండి ఒక ఇంజనీరు తమను పరిచయం చేసుకుని తమ అందాన్ని పొగిడేసరికి పుట్టే ఆనందం ఒక బికారి పొగిడితే వస్తుందంటారా?''

నేను రాదనకముందే అతను మళ్ళీ మొదలెట్టేడు

''నిజానికి అదృష్టమంటే మీదండీ! సెంట్రల్ గవర్నమెంటు జాబు దొరికిందీ అంటే ఇక నిశ్చింతేగద!''

నేను పైకి ఇబ్బందిగా మొహంపెట్టినా లోలోపల సంతోషపడిపోయాను ఆకాశాన నల్లటి మబ్బు తొలగినట్లయింది. అతనిమీదవున్న కోపం, అసూయ కరిగిపోయాయి ఇతనికంటే నేనే నయం అన్నమాట నా మొహంలోకి క్రొత్త నెత్తురు తెప్పించింది ఉత్సాహంగా.

అతను మళ్ళీ టాపిక్ అటు తిప్పాడు

''ఆ అమ్మాయిలు చూడండి! వాళ్ళకే కలలూ ఆశలూ కూడా లేనట్లుంది. ఇలాంటి సంఘటన ఏదో జరిగాక మళ్ళీ అది ఆలంబనగా ఎవరో ఇలాగే పలకరించి, ప్రేమించి పెళ్ళి చేసేసుకుంటారని కొన్నాళ్ళు కలలుఅల్లుకుంటారు తమ అందంమీద తమకు నమ్మకం పెరుగుతుంది ఈ మధ్యతరగతి అమ్మాయి అలా ఏడవడం తప్పదని జీవితాన్ని నిస్సారంగా చేసుకోవడం ఏం బాగుంటుంది చెప్పండి! ఈ కొద్దికాలపు జీవితాన్నీ అన్యాయంగా ఏడుస్తూ వేస్ట్ చేసుకోవడం నాకు నచ్చదు. మీరు సంతోషంగా వుంటేకదా ఎదుటివాళ్లను సంతోషంగా వుంచేది!''

అవునన్నట్లు తలూపేను

''కట్నం ఇవ్వలేకే ఇద్దరూ పెళ్ళిళ్ళు మానేసుకుని, బి ఇడి ట్రెయినింగు తీసుకుంటున్నారట! ఏదో జాబ్‌లో దూరితే ఎవరో ఒకరు కట్టుకోకపోరు వాళ్ళని! అదే చెప్పేను వాళ్లతో. మనమేదో కొన్ని మాటలు చెప్తే ఎదుటివాడు సంతోషపడతాడంటే మనం సంతోషంగా అబద్ధాలాడేయొచ్చు!'' అని ఆగి మళ్ళీ అన్నాడు

''క్రొత్త పరిచయాలు టానిక్‌ల్లాంటివి మామూలుగా గడిచిపోయే జీవితంలో కాస్త తృప్తినీ, పరిమళాన్నీ నింపుతాయి, అని ఎవరో కవి అన్న గుర్తు.''

తర్వాత అతనే గడిచిన రెండేళ్ళ భారతదేశ చరిత్రలో ఒక్కొక్క అంశాన్నీ తీసుకుని దాన్ని వివరించి, తన అభిప్రాయాలు జోడించాడు మధ్య మధ్య చిన్న చిన్న పొడిమాటలు తప్ప నేనేమీ మాట్లాడకున్నా, రవ్వంత హాస్యం మిళితం చేసిన అతని మాటలు బోర్ కొట్టలేదు

డోర్నకల్‌లో ఎక్కిన ఒక ఫామిలీ అంటే ఓ భర్త, భార్య, ఇద్దరు చిన్న మగపిల్లలు మా ఎదుటి సీట్లో కూర్చున్నారు

అతను మళ్ళీ తెలుగు సినిమాల గురించి కాసేపు బాధపడి, ఈమధ్య సినిమాలు చూడడానికి తన దగ్గర డబ్బు లేనందుకు ఆనందించేడు ఇంతలో వరంగల్ వచ్చింది

''వస్తానండీ ఇక'' అంటూ లేచాడు

''విష్ యూ బెస్టాఫ్ లక్'' మనస్ఫూర్తిగానే అన్నాను

ఎక్స్‌ప్రెస్ బయల్దేరిన కొద్దిసేపటిగ్గాని, అతని సీట్లో పడివున్న చిన్న కార్డుముక్కని చూడలేదు

డి వెంకటాచలం, ఎమ్ టెక్, సివిల్ ఇంజనీర్ అని ప్రింటు వున్న విజిటింగ్ కార్డు అది క్రింద ఇంటి నెంబరూ, ఫోన్ నెంబరూ వున్నాయి పొరపాటున జారిపడి వుండొచ్చు

అది చూసి ఆశ్చర్యపోయాను ఆలోచించాను. కళ్ళు కొద్దిగా చెమర్చాయి ముక్కూ మొహం తెలీని మనిషి తృప్తికి అతనాడిన నాటకం అర్థమయింది మిగిలివున్న మానవత్వానికి ఆలంబన అతను

ముందుకు వంగి ముందు సీట్లో వున్నాయన్ని అడిగేను నవ్వుతూ ''మీరెక్కడిదాకా?''

పెరుగుతున్న సంవత్సరాలు

కాల్షియం-శాండోజ్

సంవత్సరాలు







పాప పుట్టక ముందు నుంచే, పాప యొక్క పళ్ళూ ఎముకలూ రూపొందటం మొదలెడతాయి. పసిదనం నుంచీ, పెరిగే వయస్సులో అంతా కూడా కాల్షియం ఎంతో కీలకమైనది.

మీ పాపకి గనక, పెరుగుతూన్న ఏ దశలోనైనా సరే, అవసరమైనంత కాల్షియం లభించకపోతే, తరవాత ఎంత యిచ్చినా ప్రయోజనం ఉండదు. అందుకే నేడే మీ పాపకు కాల్షియం-శాండోజ్ యివ్వడం మొదలెట్టండి. రోజుకు నాలుగు కాల్షియం-శాండోజ్ బిళ్ళలు గనక యిస్తే, అవి పెరిగే దశలోని ఆ ఏళ్ళలో అత్యవసరమైన కాల్షియంను సమకూర్చి, గట్టిపళ్ళనూ, పటిష్ఠమైన ఎముకలనూ రూపొందిస్తాయి. విటమిన్ సి, డి మరియు బి¹²తో పటిష్ఠం చేయబడిన కాల్షియం-శాండోజ్ బిళ్ళల్లో, పిల్లలకి యిష్టమయ్యే రుచిగల వెపీలా సువాసన ఉంది.

కాల్షియం-శాండోజ్ స్విట్జర్‌లాండ్‌లోని శాండోజ్ వారు రూపొందించినది, ప్రపంచంలోని అత్యుత్తమమైన కాల్షియం.



కాల్షియం-శాండోజ్®

గట్టిపళ్ళు, పటిష్ఠమైన ఎముకల కోసం



daCunha/CS/26 TEL



* 'శ్రీ వేంకటేశ్వర వ్రత మహాత్మ్యం'లో ఒక దృశ్యం *

ని ముందు తిరుగుతుంది జీవచ్ఛవం నాలో జీవం లేదు కదులుతున్న శవాన్ని నేను నువ్వంటే అసహ్యం తప్ప ఇంకేం మిగల్లేదు మొదట పిచ్చిగా నీ మాటలునమ్మి మోసపోయాను ఇక్కడికి వచ్చిన రెండు రోజులు నువ్వు చెప్పిన తియ్యటి మాటలు నిజాలైనా చాలనీ, భార్యననే గౌరవమైనా నాకు నువ్వు దక్కిస్తే చాలనే దౌర్భాగ్య స్థితికి చేరుకున్నాను కానీ నువ్వు నాకదీ దక్కించలేదు కాంతిమతి ఆడించినట్లల్లా ఆడుతున్నావు బాటిల్ నీ వీక్‌నెస్ అని బాగా తెలుసు కాంతిమతికి కానీ నువ్వా దుర్బలత్వాన్ని వదలనంత కాలం కాంతిమతి కాలికింద చెప్పవనే విషయం నాకూ అర్థమైంది

రేపు నన్ను వప్పజెప్పాలనే నిర్ణయానికి వచ్చేశావన్న మాటేగా? అందుకేనా ఖుషీగా త్రాగి ఈ ఒక్క రాత్రి నీ రాక్షస కోరికలకు నన్ను మళ్ళీ బానిసను చేసుకోవాలనుకుంటున్నావు అది సాగనివ్వను నేను'' అంటూ కోపంగా ఆవేశంగా అరుస్తున్న మల్లిని విచిత్రంగా చూశాడుసూర్యం

ఏమీ తెలియని మల్లి నాలుగు వారాల్లో ఎంతగా ఎదిగిపోయింది? నా బలహీనతను ఎంత బాగా కనిపెట్టింది? మల్లిని వదులుకోవాలని లేదు కానీ మధువుని వదులుకోవాలన్నా తన కంతే

సుదూర తీరాలు

[20వ పేజీ తరువాయి]

బాధ ఈ నాలుగువారాల్లో చాలా సార్లు తను త్రాగి రాక్షసుడిగా మారి, మల్లిని బాధించడం తెలుసు తనశక్తుడు ఆ బలహీనత తను వదులుకోలేకున్నాడు తెల్లవారి ఎన్ని క్షమాపణలు కోరుకుంటే ఏం ప్రయోజనం? మల్లి మనసు బండరాయిలా మారిపోయింది ఏడవడం కూడా మర్చిపోయింది ఆ కళ్ళలో నీరంతా ఒక్కవారంలోనే యింకిపోయింది

జరుగుతున్న అకృత్యాలు చూస్తూ బండ బారిపోయింది రెండుసార్లు పారిపోవడానికి ప్రయత్నించి తనచేత చిక్కింది ఆ తర్వాత ఆ ప్రయత్నమూ మానుకుంది నిజమే! పల్లెలో విరిసిన మల్లెలా తెల్లగా, విరిసీ విరియని మొగ్గలా వున్న ఆ మల్లిలోని మృదుత్వం ఏమైపోయింది? తనే మనసును మరుభూమిగా మార్చిన రాక్షసుడు పిచ్చిగా తలపట్టుకొని జుట్టుపీక్కుంటున్న సూర్యాన్ని అలాగే వదిలేసి లోపలికెళ్ళి గడి పెట్టుకుంది మల్లి

తెల్లవారింది, ప్రొద్దుగూకింది సూర్యం ఎటూ వెళ్ళలేదు మామూలుగా స్నానం చేసి గదిలో కూర్చుంది మల్లి పనివాడొచ్చి పాలగ్లాసు టేబుల్‌మీద పెట్టి వెళ్ళాడు మధ్యాహ్నం కూడా ఏమీ తినలేదు ఒక చపాతీ తిన్నాడు సూర్యం ఏదో దీర్ఘాలోచనలో మునిగివున్నాడు లేచిన దగ్గర నుంచీ మధువు మనసులో లేదు కాంతిమతి నాలుగువారా లాగిందంటే గొప్ప విషయమే చాలా దయగా వదిలేసిందన్నమాటే ఇప్పుడు తను మల్లిని తీసుకెళ్ళకపోతే, కాంతిమతి బయలుదేరిరావడం ఖాయం నిప్పులు కురవడం ఖాయం ఏం చేయాలి? ఎట్లైనా పారిపోతే మల్లిని తీసుకొని!

మల్లి అడుగుల చప్పుడుకు తలెత్తి చూశాడు ఎదురుగా మూర్తీభవించిన పవిత్రతలా నిలబడి వుంది మల్లి తలంటేన జుట్టు నుదుటిపై అందంగా ఎగురుతోంది ఎర్రటి కుంకుమబొట్టు పాపిట ఎర్రగా సింధూరం మెడలో పసుపుకొమ్ము కళ్ళప్పగించి చూస్తున్న సూర్యం వైపు చూసి పేలవంగా నవ్వింది మల్లి

''మీకు తాళి కట్టే ధైర్యంలేదని తెలుసు, నిజానికి కట్టే అర్హతని కూడా పోగొట్టుకున్నారు కానీ నా బ్రతుకు మరింత నికృష్టం కాకుండా వుండాలంటే ఈ పసుపుకొమ్ము అండ నాకవసరం మీరు కట్టకపోయినా మీరు కట్టినట్లుగానే భావిస్తాను అలాగే గౌరవిస్తాను కాంతిమతికి నన్ను అప్పజెప్పకండి'' ఆఖరి మాట అంటున్నప్పుడు మల్లి కంఠం కొద్దిగా వణికింది

అప్పుడే పైకి వచ్చిన రాము, మల్లి దగ్గరగా వెళుతున్న సూర్యాన్ని చూసి ఒక్కపరుగున క్రిందకు పరుగెట్టాడు మల్లి మెళ్ళో పసుపుతాడు కూడా చూశాడు

ఆర్తిగా మల్లి గడ్డం పట్టుకొని పైకెత్తిన సూర్యం వైపు, ఏ భావంలేని శూన్యమైన చూపు చూస్తూ, అలాగే నిశ్చలంగా నిలబడిపోయింది మల్లి ఆ రాతిని, స్పృశించాలనిపించలేదు నెమ్మదిగా దూరంగా జరిగి అన్నాడు

''మల్లీ! మంగళప్రదంగా జరగవలసిన నీ భవిష్యత్తును మంటగలిపాను నీకు తాళి కట్టే అర్హత నాకు లేదు అయినా ఆ గౌరవాన్ని నాకే దక్కిస్తున్నందుకు సంతోషంగా వుంది ఏదోనాటికి నీ మనసు మళ్ళీ కరగకపోదనే ధైర్యం నాకుంది ఆరోజుకోసం అనుక్షణం ఎదురు చూస్తాను నిన్ను కాంతిమతికి వప్పజెప్పను నిశ్చింతగా వుండు'' అంటూ గబగబా మెట్లు దిగి క్రిందికి వెళ్ళిపోయాడు

/ ఇంకా వుంది /

ఆంధ్రసచిత్రవారపత్రిక

రచయితలకు గమనికలు

★ ఆంధ్ర సచిత్ర వారపత్రికకు కథలూ ఇతర రచనలు పంప దలచుకున్నవారు. సంపాదకుడు ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీ నగరం, విజయవాడ–520 003 అన్న చిరునామాకి వ్రాయాలి.

★ కవరుమీద శీర్షిక పేరు పేర్కొనడం మంచిది. రచయితలు తమ పూర్తి పేరూ చిరునామా రచన చివరకూడా స్పష్టంగా వ్రాయాలి– హామీ పత్రం జత చెయ్యాలి.

★ గేయాలు తిప్పి పంపబడవు వీటి పరిశీలనకు కూడా సుమారు ఏడు నుంచి ఎనిమిది వారాల గడువు అవసరం.

★ కథలుగాని, ఇతర రచనలుగాని తిప్పి పంపబడాలని కోరుకునే వారు– వారి స్వంత చిరునామా గల తగినన్ని తపాలా బిళ్ళ అంటించిన కవరు పెట్టడం అవసరం.

★ రచనల గురించి పంపిన వెంటనే గాక ఎనిమిది వారాల తరువాత మాత్రమే వాటిపై నిర్ణయం కోసం ఎదురుచూడడం మంచిది రచనల గురించి ఉత్తర ప్రత్యుత్తరాలకి తావులేదు కాని–తప్పనిసరి పరిస్థితులలో వాటిపై వ్రాయవలసివస్తే రచయితలు– రచన పేరు– అది పంపిన తేదీ, వివరంగా వ్రాయందే. వాటి గురించి పరిశీలించడం కష్టం.


★ మా కార్యాలయానికి రచనలు తెచ్చి ఇచ్చేవారు కూడా పై నిబంధనలన్నీ పాటించాలి. వారికి కూడా స్వంత చిరునామా గల తగినన్ని తపాలా బిళ్ళ అంటించిన కవరు జత చెయ్యాలి అన్న నిబంధన వర్తిస్తుంది.

★ కార్టూన్లు పంపేవారు కూడా 8 వారాలలోగా మా మీద ఉత్తరాల దాడి చెయ్యకూడదు... ప్రతి కార్టూన్ వెనుక పూర్తి పేరు, చిరునామా వ్రాయాలి

★ ప్రత్యేక సందర్భాలుగా వేసిన కార్టూన్ల కవర్లపై ఆ విషయం వ్రాస్తే వాటి పరిశీలన త్వరితంగా జరుగుతుంది.

★ కార్టూన్ల ఎంపిక తరువాత వాటి ప్రచురణ వీలు వెంబడి జరుగుతుంది.

★ రచయితలకు కార్టూనిస్టులకు ఒక్క ఉత్తరాలు, ప్రశ్నావళి, డాక్టర్ సలహా శీర్షికలో 'పద్మ' వారికి తప్ప తతిమ్మా అందరికీ; అవి పద్మ "ప్రతు"లన– కాలక్రమంలో వాటి పారితోషికాలను పంపుతాము కాపీలు టపాలో పోయే ప్రమాదం వుంటుందే తప్ప పంపకపోవడం జరుగదు. సం.



" బహు దూరపు బాటసారీ! యిటురావోయ్ ఒక్కసారి!... "

కన్సొలేషన్ బహుమతి పొందిన ఫొటో : వి. రామకృష్ణ [గుంటూరు]

భూమి లోపల ఖనిజాన్వేషణకి ఉపగ్రహ ప్రయోగం

భూగర్భంలో వచ్చే మార్పులు తెలియజేసేటందుకు భూమిలో ఎక్కడెక్కడ ఏ లోహపు నిధులున్నాయో వెల్లడి చేసేటందుకు ఒక ఉపగ్రహాన్ని భూకక్ష్య ప్రవేశపెట్టి పని చేయించాలని అమెరికా అనుకుంటున్నది.

ఈ ఉపగ్రహం భూమి చుట్టూరా వున్న అయస్కాంత క్షేత్రంలో తిరుగుతూంటుంది. ధ్రువమండలాల మీదుగా పరిభ్రమించే యీ ఉపగ్రహాన్ని "మాగ్‌సాట్" అంటే 'అయస్కాంత క్షేత్ర ఉపగ్రహం" అని వ్యవహరిస్తున్నారు. ఇది అక్టోబర్ చివరి వారం నుంచి 120 రోజులపాటు భూమి చుట్టూ తిరిగే యీ "మాగ్సాట్" భూమి ఉపరితలంమీద గల అయస్కాంత శక్తిని కొలుస్తుంది- భూగోళాన్ని ఆవరించి వున్న అయస్కాంత శక్తిని కూడా కొలుస్తుంది. అసలు అయస్కాంత శక్తి భూమిగుండా, భూమి చుట్టూరా. విద్యుత్ తరంగ ప్రవాహాలు నిరిడి అడ్డంగా ప్రవహించడం వల్ల యేర్పడుతుంది అని సైంటిస్టుల నమ్మకం. ఇక భూమి లోపల వుండే పదార్థాల "కోరు" భూగోళం చుట్టూరా, వాతావరణంలోను, అయస్కాంత క్షేత్రాన్ని యేర్పాటు చేస్తాయని శాస్త్రజ్ఞుల విశ్వాసం.

ఇదుగో యీ విశ్వాసం వల్లనే- భూమి లోని ఖనిజ సంపదను- ఆయా ప్రాంతాల నెలకొనివున్న అయస్కాంత క్షేత్రాలని కొలవడం ద్వారా కనిపెట్టవచ్చునని అనుకుంటున్నారు. అందుకే యీ ఉపగ్రహ ప్రయోగం కూడా

★★★

అనపర్తి బాలాజీ :

మనదేశంలోని ముఖ్యంగా మన రాష్ట్రంలోని విచిత్ర భాషా సామరస్యం తలచుకున్నప్పుడునాకు ఆశ్చర్యానందాలు కలుగుతాయి. ఆయా ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి భాషా రాష్ట్రాలు అవసర మనడంలో సందేహంలేదు. కాని, అవి ఇతర భాషలవారిని అణచివేయడానికి కారణం కారాదు. ఇతర భాషలవారగా, అధిక సంఖ్యాక భాషల వారితో ఉపనదులలాగా కలిసిపోవాలి. అలాగే జరిగింది దేశ మంతటా. తెలుగువారు అన్య ప్రాంతాలకు వెళ్లి స్థిరపడి ఆ భాషలలో మహాకవులు, మహా గాయకులు అయ్యారు. మహారాష్ట్రులు మనదేశానికి వచ్చారు. తమిళులు వచ్చారు. వారంతా మనబాషను పరిపుష్టం చేశారు. కూచిపూడి నుంచి తంజావూరు ఆంధ్ర గాయకుల కాలంలో దక్షిణాదికి వెళ్లిన తెలుగు నాగస్వర విద్వాంసుల కుటుంబం నుంచి శ్రీ కరుణానిధి వంటి మహానాయకుడు ఉద్భవించాడు. అలాగే తెలుగు దేశానికి వచ్చిన ఆరెమరాటీలు తెలుగు తోలు బొమ్మలాటను విశ్వవిఖ్యాతం చేశారు. కనుకనే నాకిదంతా చూస్తూ ఉంటే ఆశ్చర్యం కలుగుతూ ఉంటుంది. శ్రీ అనపర్తి బాలాజీ అలాటి సామరస్య సాధకులలోఒకరు. కొన్ని ఆరెమరాటీల కుటుంబాలు కొల్హాపూర్ నుంచి తెలుగు దేశంలోని బళ్లారికి వచ్చాయి. అక్కడ రాయలసీమలో కొన్ని వ్యాపించాయి. కొన్నికోస్తా జిల్లాలకు వచ్చాయి. వీరి వృత్తి పూర్వం ప్రధానంగా

హైదరాబాదు నోట్‌బుక్

బొమ్మలాట, తోలుబొమ్మలాట. ఇప్పుడు వాటిక ఆదరణ తగ్గటం వల్ల పెత్తా గుడ్డల వ్యాపారం ప్రధానమై తోలుబొమ్మలాట గౌణమయింది. ఇప్పుడు కోస్తా జిల్లాలలో వున్న తోలు బొమ్మలాట బృందాలలో అనపర్తి బాలాజీ బృందం చాల పాతది. శ్రీ బాలాజీ వయస్సు డెబ్బయి ఏండ్లు. ఈ కళ అంతరించి పోకుండా రాష్ట్ర సంగీత నాటక అకాడమీ రికార్డు చేయదలచి పుణ్యం కట్టుకున్నందుకు శ్రీ బాలాజీ బృందం హైదరాబాదుకు వచ్చింది. ఈ బృందం వారి భాష మరాటీ. కానీ, మమ్మల్ను బొమ్మలాట బొందిలీలు అంటారు అన్నారు బాలాజీ. బుందేల ఖండం నుంచి వచ్చిన మరాటీవారయి ఉంటారేమో. లేక భాషా బేదం తెలియనివారి వాడుకవల్ల కూడ ఈ వ్యవహారం వచ్చి ఉండవచ్చు. ఈ కుటుంబాల వారుకాకినాడ, పెద్దాపురం, మాధవపట్నం, విజయనగరం, అనకాపల్లి, భీమవరం, విశాఖపట్నాలలో ఉన్నారు. అనపర్తివారు, తోటవారు అని రెండు తెగలు. వివాహాదులు ఈ రెండు తెగల మధ్యే.

వీరు భారతంలో పద్మవ్యూహం, శశిరేఖా పరిణయం, కీచక వధ— ముఖ్యంగా ఉత్తర గోగ్రహణం మంచి పద్మవ్యూహం వరకు కథను, రామాయణంలో సుందరకాండ నుంచి పట్టాభిషేక కథను ఆడుతారు. ఈ బృందంలో అనపర్తి బాలాజీ బృందంలో తోట నాగభూషణం [85] తోట సుభద్రమ్మ, తోట రాంబాబు, తోటచిట్టెమ్మ, అనపర్తి వెంకటేశ్వర్లు, తోట రంగోజీ ఉన్నారు. ఈ బృందంలో స్త్రీలది కిన్నెర కంటం. పురుషులది మగసిరి తొణికిసలాడే కంటం. ఈ బృందాన్ని అక్టోబర్ 29వ తేదీ సాయంకాలం వై. ఎం. సి. ఏ. హాలులో విశ్వసాహితి కవితాస్పర్ధలో గెలిచినవారికి బహుమతి ప్రధానం జరిగిన సభలో జానపద సాహిత్య పరిషత్తు అధ్యక్షుడు డాక్టర్ బిరుదురాజు రామరాజు సన్మానించారు. సభకు డాక్టర్ దేవానందరావు అధ్యక్షత వహించారు. డాక్టర్ కృష్ణకుమారి, డాక్టర్ మొదలినాగభూషణశర్మ, డాక్టర్ రామరాజు, శ్రీ పోతుకూచి సాంబశివరావు, శ్రీ వి. నారాయణరావు [ఐ. ఏ. ఎస్] ప్రసంగించారు. ముఖ్య అతిథిగా ఉన్న సుప్రసిద్ధ కన్నడ రచయిత శ్రీ సి. కె. నాగరాజరావు కన్నడంలో మిమి పొయెట్రీ గురించి తెలుగులో ప్రసంగించారు. ఇది వారి తొలి తెలుగు ప్రసంగమైనా బాగుంది. శ్రీ అక్కిరాజు జనార్దనరావు వందన సమర్పణ తర్వాత బాలాజీ బృందం కీచక వధ తోలు బొమ్మలాట ప్రదర్శించింది.



వేదన చిత్రకారుడు: పి. ఆర్. రాజు

పి. ఆర్. రాజు చిత్రాల విందు :


ఆంధ్ర [illegible] చిత్రకారుడు శ్రీ పి. ఆర్. రాజు [illegible] 27 [illegible] వారంపాటు [illegible] చేశారు. [illegible] 24 [illegible] అనిపిస్తుంది. [illegible] ఈ విషయం [illegible] శ్రీ రాజు [illegible] రంగుల [illegible] వేశారు. ఈ [illegible] జీవిత వైవిధ్యం, [illegible] అనే చిత్రాలో [illegible] శ్రీ [illegible] ఆర్. రాజు [illegible] అభిప్రాయపడినారు.


[illegible] :

[illegible] శ్రీ [illegible] సమర్పించినారు.


—తిరుమల రామచంద్ర



















ప్రతి టార్చి ప్రత్యేకమైన అవసరాన్ని బట్టి బడ్జెట్ ననుసరించి డిజైను చేయబడినది. స్త్రీల హేండ్ బ్యాగ్‌లలో చక్కగా సరిపోయే వివిధ రంగుల చిన్న టార్చీలు. ముచ్చటైన టార్చీలు పెన్‌క్లిప్పుతో జాకెట్ పాకెట్‌లో సులువుగా తీసుకు వెళ్ళేందుకు ఇత్తడి టార్చీలు జీవితకాలానికి నమ్మకంగా పనిచేస్తాయి. తేలికైన అల్యూమినియం టార్చీలు చూడటానికి అందమైనవి మరియు సులువైనవి. ఇంకా ఎన్నో! ఎవరెడి రేంజి నుండి ప్రతి ఒక్కరికి కావల్సినది ఉంది మీకు కూడాను.

ఎవరెడి

మీ భద్రతకోసం ఈ రాత్రి మీకు ఎవరెడి టార్చి అవసరమవుతుంది.
అది ఉండటం మీకు చీకట్లో మరో రెండు కళ్లు ఉన్నట్లుగా ఉంటుంది.

OBM-6070B/8TEL

మంచుతెర

వులాపు బాల కేశవులు



ఆ రోజు రథోత్సవం. ఎక్కడ చూసినా రంగు రంగుల దుస్తులతో యువతీ యువకులు జంటలు జంటలుగా అటు ఇటు తిరుగుతున్నారు. ఆ గుంపులో వల్లూరు యువతులు ప్రత్యేక అలంకారంతో శోభిస్తున్నారు. వారి నడకే ప్రత్యేక తీరులో వుంది.

దారిలో ఒక గాజుల దుకాణంలో ఒక యువకుడు గాంధీమహాత్ముని 'సత్యశోధన' అనే గ్రంథాన్ని చదువుతూ కూర్చున్నాడు. ఆ పదుగురు యువతులు తన దుకాణానికి వచ్చింది కూడా కానక అతను పుస్తకం చదువుతూ వుండటంలో నిమగ్నుడై వున్నాడు. వారికి కోపం వచ్చింది. అతడు తమవేపు కూడా చూడక పుస్తకం చదువుతూండటం వారికి ఆశ్చర్యం వేసింది.

మాటకారైన వారిలోని ఒక యువతి, "ఏమయ్యా! ఈ దుకాణంలో యజమాని ఎవరూ లేరా?" అంటూ అడిగింది.

అప్పుడతడికి తను చేస్తున్న పనేమిటో అర్థమైంది. "ఇదిగో ఉన్నాను, మీకు ఏయేమి గాజులు కావాలి?" అంటూనే అతడు గాజులను తీసి, చూపాడు. అనేక రంగులలో వున్న గాజులను చూసి, వాళ్ళలో ఒకామె ముందుకు వచ్చింది.

ఆమె కోరిన గాజులను తీసి ఆమె చేతులకు తొడిగాడు. అలాగే- రెండవ యువతి- మూడవ యువతి, కూడ గాజులను వేసుకొన్నారు. నాల్గవ యువతి- అతడి ప్రక్కనే వున్న పుస్తకాన్ని, అతడి ముఖాన్ని మార్చి మార్చి చూస్తూ నిలిచింది.

"ఏమ్మా, మీకు కూడా గాజులు కావాలా?" అంటూ అడిగాడు. అప్పుడుగాని ఆమెకు అర్థం కాలేదు, అక్కడ ఎందుకు నిల్చున్నదీ. తానేమీ అర్థమివ్వనట్లుగా తలను వూపి కూర్చుంది. తక్కిన ముగ్గురు అమ్మాయిలూ, "పరిమళం, మేము ప్రక్క దుకాణంలో వుంటాం. నీవు గాజులు వేయించుకొని అక్కడికి రావే!" అంటూ అక్కడి నుండి వెళ్ళిపోయారు.

అతడు ఆమెకు గాజులను తొడగసాగాడు. మొదట గాజును తీసి ఆమె మృదువైన చేతికి నెమ్మదిగా తొడగసాగాడు. ఇంకొంచెం దూరం వెళ్ళితే అది పూర్తిగా ఆ చేతిని అలంకరిస్తుంది. ఈ లోపలనే అది పగిలిపోయింది. అందుకతడు ఏమీ నొచ్చుకోవక మరో గాజు తీసి తొడిగాడు. అది కూడా పగిలిపోయింది. మూడోది...నాల్గోది...ఐదోది...ఇలా పగిలిపోయాయి. ఆరో గాజును తీశాడు. దాన్ని తొడుగుతూ వుండగా అతడి చేయి కూడా వణకసాగింది. ఆమె చేయి కూడా వణకసాగింది. అతడు ఎంత ప్రయత్నించినా తన చేతి వణుకును మాత్రం ఆపుచేయలేక పోయాడు.

అంతవరకూ తలను వంచుకునే వున్న అతనూ, ఆమె కూడా ఒకేసారి తలలను పైకెత్తారు. ఇద్దరి కళ్ళూ కలుసుకొన్నాయి. ఏవేవో మాట్లాడుకొన్నాయి. అధరాలు మెదిలాయే తప్ప నోటంట మాటలు వెలువడలేదు. శరీరమంతా గగుర్పాటు యేర్పడింది. చెమట పట్టేసింది. [illegible] ఎందుకు వచ్చారు! అనేది ఇద్దరికీ తెలియదు. ఆ స్థితిలో వారిని ఎవ్వరైనా చూడటం తటస్థపడితే, పిచ్చివాళ్ళు అని తప్పనిసరిగా అంటారు.

తిరిగి ఆమె తలను దించేసుకొంది! అతడు గాజులను తొడుగుతున్నాడు. ఇప్పుడు గాజులు పగిలిపోలేదు. ఆమె చేతికి సరిపోయే గాజులను తీసి, ఆమెకు తొడుగుతూ ఆమె చేతి అందాన్ని చూస్తూ మురిసి పోతున్నాడు. ఇంతకు ముందు అతడు ఎంత మందికో

గాజులు వేశాడు. అతడిలో ఈ విధమైన మార్పు కనిపించలేదు నేడు ... అతడిలో ఈ మార్పు రావడానికి కారణం ?...

ఆమె - అతడు గాజులు తొడిగే పద్ధతికి ఆనందించటంతో బాటు అతడి ముఖాన్ని చూసి కూడా వింతో మురిసిపోతూ వుంది. ఉద్రేక పూరితమైన అతడి రూపం నెమ్మది నెమ్మదిగా ఆమె హృదయంలో హత్తుకుపోసాగింది. ఆ భావాన్ని రండి తప్పించుకోటానికి ఆమె వింతగానో ప్రయత్నించింది. కాని... సాధ్యం కాలేదు.

ఉరకలు వేసుకుంటూ వచ్చే ప్రవాహాన్ని ఆపగలం కాని, ప్రేమను ఆపటం విరికి సాధ్యపడుతుంది? గాజులను వేయటం అయిపోయింది. అయితే అతడి నుండి మాత్రం ఆమె తన చేతిని తీసుకోలేదు. అతడు కూడ ఆమె చేతిని విడిచిపెట్టే స్థితిలో లేడు. ఇద్దరూ ఒకరి — నొకరు ఆశతీరా చూసుకోసాగరు. హృదయంలో అలలు రేపించే ఉద్రేకాన్ని అణచుకోటానికి అతడు వింతో ప్రయత్నించాడు. మాట ఒకటే కూడా బయటకు రాలేదు.

ఆమె స్థితి కూడ అలాగే వుంది. ఈ పరిస్థితులలో— ప్రక్క దుకాణానికి వెళ్ళిన ఆమె స్నేహితులు ఓపిక సడలి అక్కడికి రావటంతో వారు తమ ఉద్రిక్తతను ఏదో విధంగా ఆపుకొన్నారు. అతడు— ఆమెను చూశాడు. ఆమె— అతన్ని చూసింది. వారిద్దరి కండ్లలో నీళ్ళు తిరగసాగాయి. విడబాటు మూలంగా ఏర్పడిన బాధ ఇద్దరి ముఖాలలోనూ స్పష్టంగా కన్పించ సాగింది. అతడు— ఆమెను చూస్తూనే దుకాణంలో కూర్చుండి పోయాడు. ఆమె తిరిగి తిరిగి చూస్తూనే తన స్నేహితులతో కలిసి వెళ్ళి పోతూ వుంది. ప్రజల గుంపులో ఆమె అదృశ్యమై పోయింది. ఆటు తర్వాత అతడు అక్కడ కూర్చుండలేక పోయాడు. లేచి, వాళ్ళు వెళ్ళినవేపే నడిచాడు. వెళ్తూ వున్న వారి నందరినీ పరిశీలించి చూసాడు. అతడు వెదుకుతూ వున్న పరిమళం తప్ప తక్కిన వారందరూ కన్పించారు. దేవాలయం చుట్టూ ప్రదక్షిణ చేశాడు. ఆమె అక్కడ వుంటే కదా అతడి కంటికి కనిపించటానికి? ఆమె— కారులో ఎక్కి అతడివేపు చూస్తూనే వెళ్ళిపోయిందనే విషయం అతడికి ఎలా తెలుస్తుంది?

"ఆడదాన్ని తాకినపుడు కాగితాన్ని తాకి నట్టే వుండాలి" అంటూ చెప్పిన మహాత్మా గాంధి మాటను అమలు జరిపాడతడు. ఇంతకు పూర్వం అనేకమంది యువతుల చేతులను పట్టుకొని, ఏవిధమైన ఉద్రేకం లేకుండా గాజులు వేశాడు. ఈనాడు పరిమళానికి గాజులు వేస్తున్నప్పుడు కూడ అతడి మనస్సు ఆ విధంగానే వుంది. అయితే— అయిదు గాజులు పగిలిపోయిన తర్వాత ఆ ఉద్రిక్తత ముండ్లతో నిండిన పువ్వులపై పండుకొన్నట్టుగా వుంది. ఈ స్థితి ఎందుకు ?

*   *   *

మూడు సోమవారాలు ఎలాగో గడిచి పోయాయి. అతడి మనస్సులో నుండి ఆమె మాత్రం యింకా మాయం కాలేదు. ఆమెను తలుచుకొంటూనే అతడు కుమిలి పోయాడు. అతడి బాధను చూసి జాలిపడిన మిత్రులు కారణం అడిగారు. అతడు జవాబు ఏమీ చెప్పకుండానే మందహాసం చేసి వెళ్ళిపోయాడు. అతడిని పట్టుకొని వధిస్తున్న బాధ ప్రేమారుగ్మత అని వారికి తెలిసేదెట్లాగ— ?

ఆ నాడు శివస్థలంలో జరుగనున్న ఉత్సవం సందర్భంలో గాజుల దుకాణాలు వేయడానికి అతడి మిత్రులు బయలుదేరారు. అతడు కూడ మనసు లేకపోయినా బయలుదేరాడు. ఆ మరుసటి రోజు ఉత్సవం కనుక ప్రజల హృదయాలు ఆనందంతో నిండి వున్నాయి. చిన్నవారి దగ్గర నుంచి పెద్దవారి వరకు- కొత్తబట్టలు ధరించి కొత్తదనంతో కనిపించారు. వారి మధ్యనే అక్కడవున్న ఇంటి వెనుక వేపున బట్టలను ఆరవేస్తూ వుంది పరిమళం — ఆమెను చూడగానె భగవంతుణ్ణి దర్శించినట్లయింది- అతడికి. ఆ స్థలం వీధి గాకపోయినట్లయితే అతడు అక్కడ నాట్యం చేసి వుండేవాడు. నెమ్మదిగా ఆమె దగ్గరకు చేరుకోవాలని అతడి ఆత్రుత. ఆమె పేరు కూడ నాలిక చివర వరకు వచ్చింది. ఏ విధంగా— ఏ సందర్భాన్ని పురస్కరించుకొని ఆమెను పేరు పెట్టి పిలవటం? కొంచెం తగ్గాడు. నిన్నంతా— అంతెందుకు కొంచెం సేపటివరకు-ఆమెను చూడగానే గంటల కొలది మాట్లాడేయాలను కొన్నాడు. అతడు ప్రత్యేకంగానే కల్పుకోవటం చేత ఆమెను పేరు పెట్టి పిలవటానికి అతడికి ధైర్యం చాల్లేదు. ఒకవేళ ఆమె అతణ్ణి మరచిపోయి వుంటే? ఈ విషయమును

మంచు తెర

తలచుకొన్న వెంటనే అతడికి వణకు పుట్టుకొంది. అలా ఎప్పుడూ జరిగుండదు, అంటూ నోరు విప్పి అన్నాడు.

బట్టలను ఆరేస్తున్న పరిమళం— తన వెనుక ఎవరో వస్తున్న సందడి వినిపించగానే అదరిపాటుతో వెనక్కు తిరిగిచూసింది. అక్కడ ఎవరిని చూడాలి? అంటూ ఆమె తపించి పోతుందో అతడే అక్కడ నిలిచి వున్నాడు. ఆమె చూస్తూ వుంది. కలా? లేక వాస్తవమా?...

అతడు రెప్ప వేయకుండా ఆమెను చూస్తూ వున్నాడు. ఆమె అలోచన రథోత్సవం నాటికి పరుగెత్తింది. నెమ్మదిగా అడుగులు వేస్తూ అతడి దగ్గరకు వచ్చింది.

"నేను గుర్తున్నావా నీకు" అంటూ అడిగాడు, నెమ్మదిగా గుటకలు మింగుతూ.

ఆమె నెమ్మదిగా నవ్వుతూ తలను ఆడించింది.

"నిజంగా నువ్వు నన్ను మర్చిపోలేదా?"

"లేదు" అనేదానికి సంజ్ఞగా ఆమె తలను తిరిగి ఆడించింది.

"అలా అయితే... పరిమళం... నీ ... నీవు.. నన్ను..." అంతకు మించి మాటలు బయటికి రాలేదు.

అతడి తడబాటు గమనించి ఆమె నవ్వింది. ఆమె నవ్వుకు మురిసిపోయి, తన్మయుడై తన కన్నులతో ఆమెను మింగేస్తున్నాడు. అతడి చూపులకి భరించలేక ఆమె కొంచెం తలవంచుకుంది.

"పరిమళం, ఆనాడు నిన్ను చూసినపటి నుండి నీ జ్ఞాపకం నన్ను వేధిస్తూనే వుంది. నేను పడిన బాధ... అబ్బబ్బ? చెప్ప వలవిగాదు. ఈ స్థితి ఎందుకు? నేను ఆలోచించి చూశాను దానికి జవాబు కనిపించలేదు. నా హృదయంలో నుండి ఎవరో పరిమళం... పరిమళం... అంటూనే వున్నారు. ఈ అనుభవాన్ని ఇంతకు ముందు పొంది ఎరుగను. ఇది ఎందుచేత నంటావు పరిమళ?" అన్నాడు అతను.

పరిమళం కన్నుల ఓరగా కన్నీటి బిందువులు చేరాయి. ఆమె- అతన్ని చూసింది. అధరాలు చెదిరాయి. అయితే- మాటలు మాత్రం వెలువడలేదు.

అతడు పొందిన అనుభవాన్నే ఆమెకూడ పొందసాగింది. అతడు దాన్ని నోరు తెరచి చెప్పాడు. కాని— ఆమె అనలేక పోయింది. కారణం— స్త్రీకి ఉండవలసిన సిగ్గు ఆమె చెప్పటానికి అడ్డుపడింది.

ఆమె మౌనం అతనిలో ఒకవిధమైన ఆత్రుతను కలిగించింది "ఏమిటి పరిమళం! నేను మాట్లాడు కొంటూనే పోతున్నాను. నీవు మాట్లాడకుండా తల వంచుకునే వున్నావే? నీ కంఠం వినాలనే నా ఆత్రుతను నీవు కొంచెమైనా తెలుసుకోలేదా! లేక నేను మాట్లాడుతున్నది నీకు నచ్చలేదా?" అన్నాడు కొంచెం కోపంతో.

"అదేమీలేదు. నిన్నుచూసిన ఆనందంలో ఏమి మాట్లాడాలో తెలియటంలేదు మీరు మాట్లాడుతూనే వుండండి, నేను వింటూనే వుంటాను" అంది ఆమె.

"పరిమళం"

"ఏం!"

"హృదయపూర్వకంగా నన్ను వాంఛిస్తున్నావా?"

"ఊ"

"ఏమిటి ఊ? మాట్లాడవా?"

ఆమె తలను ఆడించింది.

"నన్ను ఎందుకు వాంఛిస్తున్నావు?"

"తెలియదు"

"ఏమిటి, తెలియదా ?" ఆత్రుతతో అతడు ప్రశ్నించాడు.

ఆమె మందహాసం చేసింది. అతడు చిరునవ్వు నవ్వాడు.

"పరిమళం! నేను రేపు రాత్రి తొమ్మిది గంటలకల్లా ఇక్కడికి వస్తాను. నీవు కూడా రా— నీతో చాల మాట్లాడాలి. మన ముందు కాలానికి తగిన మంచి నిర్ణయానికి రేపు వద్దాం." అన్నాడతడు.

ఆమె దిగాలుపడింది.

"ఎందుకు దిగాలు పడతావు. ఇంటిలో అందరూ వుంటారనా ? వాళ్ళందరూ రేపు ఇక్కడ జరిగే నాటకాన్ని చూడటానికి వెళ్తారు కదా ? మరచిపోవద్దు నీ గురించి ఎదురుచూస్తూ వుంటాను." అన్నాడతడు. పరిమళం తలను ఆడించింది. అతడు అలా వెళ్ళాడు. అతడు అక్కడ నుండి వెళ్ళి పోయిన వెంటనే ఏదో పాటను నోటిలో పాడుకొంటూ వెనుకకు తిరిగింది. అక్కడ ఆమె అక్క కోపంతో నిలుచుని వుంది.

"ఎవరతడు ?"

ఈ మాటలు ఆమె నోటి నుండి అగ్ని పర్వతం బద్దలైనట్టు వెలువడ్డాయి.


"ఆయన... ఆయన గాజుల ఆసామీ అక్కా—"

"గాజుల ఆసామితో నీ కెందుకే వంటరిగా మాటలు ?"

"ఆయన...ఆయన..."

"ఓహో! అంత దూరం వరకూ వచ్చిందా? నిన్ను ఇక ఇక్కడ వుండనిచ్చిన ట్లైతే ప్రమాదమే. రేపేదైనా జరిగితే అమ్మకు, నాన్నకు నేను ఏమని బదులు చెప్పాలి. మన గౌరవాన్ని మంటగలిపేటట్టు వున్నావే!" అంటూ ఆమె లోనికి వెళ్ళి పోయింది.

ఆమె— ఏదో దొంగతనంచేసి పట్టుబడిన దానిలా తల వంచుకొని లోనికివెళ్ళిపోయింది. ఆమె అక్క తన భర్తతో వెంటనే జరిగిన విషయాన్ని తెలియజేసి, తన తల్లిదండ్రుల యింటికి పంపేసింది. ఆ ఎస్టేటులో జరిగే ఉత్సవాన్ని చూడటానికని ఆమె తన అక్క దగ్గరకు వచ్చింది. నేడు ఆమె ఆ ఉత్స వాన్ని చూడకుండానే వెళ్ళిపోతూ వుంది. ఆమెకు ఉత్సవాన్ని చూడకుండా వెళ్ళిపోతు న్నానే అనే బాధ వీసమెత్తు కూడ లేదు.



తన మనస్సును ఆకట్టుకొన్న వానితో ఒక మాట కూడ మాట్లాడకుండా వెళ్ళిపోతు న్నానే అనే బాధ మాత్రం ఆమెను పీడించ సాగింది అనాడు చూసింది. ఈనాడు మాట్లాడింది. ఈ లోపల వారి మధ్య ఎడ బాటు కలిగిందే...

ఏడ్చింది. ఏడ్చి ఏడ్చి ఆమె కళ్ళు వట్టి పోయాయి. అతడి పేరు కూడ ఆమెకు తెలియదు. తెలియకపోయినప్పటికి, తక్కిన గాజుల ఆసామీలను అడిగి తెలుసుకోవచ్చును. ఇప్పుడు ఏమి చేయటం? హృదయభారంతో

నా కవిత

నా కవిత
రాకాశశి
వెన్నెల లూరించడం
వెలుగులు ప్రసరించడం
దాని ధర్మం
గుండెలకు మధువు లందించడం
విందుగా బ్రతుకులు పండించడం
దాని ధర్మం
ప్రపంచానికానందం పంచడం
ప్రజలను పరవశాత్ములను గావించడం
దాని ధర్మం
నా కవిత
రాకాశశి.

— తిరునగరి.

పరిమళం వెళ్ళిపోయింది. ఆమె మనో వేద నను లక్ష్యపెట్టకుండా ఆమె ఎక్కిన కారు అరవై మైళ్ళ వేగంతో నగరంవేపు ప్రయా ణిస్తూ వుంది.

మరునటి రోజు రాత్రి భగ్న హృద యంతో అల్లాడుతూ అతడు బసకు చేరు కున్నాడు. దుఃఖం, ఎమరిపాటు— రెండూ ఒకేసారి అతడికి ఏర్పడటం చేత జబ్బు చేసింది. అనాడే ఎస్టేటును విడిచి బయలు దేరాడు.

* * *

నాలుగు సంవత్సరాలు నాలుగు రోజులుగా గడిచిపోయాయి. అనాడు రథోత్సవం. అనా డతడు వివేకానందుని జీవిత చరిత్రను చదు వుతూ కూర్చున్నాడు. మతాన్ని అభివృద్ధి పర్చటానికి వివేకానందుడు బ్రహ్మ చర్యను అవలంబించాడు. పరిమళం అతని హృద యంలో మొలక లెత్తించిన ప్రేమను అభివృద్ధి పర్చటానికి గాను యితడు బ్రహ్మ చారిగా కనిపిస్తున్నాడు.

ఈ పరిస్థితులను అన్నింటిని తలచు కొంటూ అతడు నిట్టూర్పును విడుస్తుం డగా, ఎక్కడ నుండో వచ్చి ఒక చిన్న బాలిక అతడి దగ్గర నున్న పుస్తకాన్ని లాక్కుంది. "మామా! మామా! నాకు గాజులు కావాలి ?" అంది

అతడు కూడ చదవటం మానివేసి, ఆ బాలికకు గాజులు వేయటానికి తయా

మంచుతెర

రయ్యాడు. మొదటి గాజు పగిలిపోయింది. ఆటు తర్వాత— ఒకటి వెంబడి ఒకటిగా అయిదు గాజులు పగిలిపోయాయి. అతడి ఆలోచన పరిమళం వేపు మళ్ళింది.

"ఏమిటి మామయ్యా, అలా చూస్తావు?" అంటూ అడిగింది — ఆ బాలిక.

"ఏమి లేదమ్మా?" అంటూనే అతను గాజులను తీసి, తొడగసాగాడు.

ఆ సమయంలో శాంతీ! శాంతీ! అని పిలుస్తూ ఒక స్త్రీ అక్కడికి వచ్చింది. అతడు— ఆమెను చూశాడు. ఆమె కూడా అతన్ని చూసింది. ఇద్దరూ విద్యుత్‌ఘాతానికి గురైనట్లుగా కనిపించారు.

"అమ్మా! మామయ్య వేసిన గాజులు పగిలిపోయాయమ్మా" అంటూ చప్పట్లు చరుస్తూ వచ్చింది శాంతి. పగిలిపోయిన గాజులను ఆమె చూసింది, అతడూ చూశాడు. ఇద్దరి కళ్ళల్లోను నీరు!

అప్పుడు, "పరిమళం! శాంతికి గాజులు వేయటం అయిపోయిందా?" అంటూనే ఆమె భర్త కూడా అక్కడికి వచ్చాడు.

"అయిపోయింది" అందామె — కన్నుల నిండా వుండిన కన్నీటిని భర్తకు తెలియకుండా పైట చెంగుతో తుడుచుకుంటూ.

అతడొక వెండి నాణాన్ని తీసి ఇచ్చాడు. దాన్ని అతడు— గాజుల దుకాణం యజమాని పుచ్చుకొని శాంతి చేతిలో పెట్టాడు.

పరిమళం భర్త అతన్ని ఆశ్చర్యంగా చూశాడు.

"శాంతి మంచి అమ్మాయి. నా జ్ఞాపకార్థం ఈ గాజులను వుండనియ్యండి!" అన్నాడు అతడు.

"నీవు మంచి మామయ్యవు!" అంది శాంతి, తన తండ్రి ఒడిలో కూర్చొనే వుండి.

వాళ్ళు బయలు దేరారు. అంత వరకు బంధింపబడివున్న కన్నీరు ప్రవహిస్తూ వచ్చే సెలయేరులా ఒక్కసారి ఉరకలు తీస్తూ వచ్చింది. వాళ్ళు వెళ్ళి పోతూ వుండటం అతను చూస్తూనే వున్నాడు. ఆ ముగ్గురి మూర్తులు అతడికి ఛాయా ప్రాయంగా కనిపిస్తున్నారు. అవును, అప్పుడు అతడి కన్నుల పై మంచుతెర పడింది.

కత్తి ఫలహారం!

ఇంగ్లండ్‌కు చెందిన ఎరిక్ స్పిలింటన్ అనే ఓ యువకుడు పీకమొయ్యా ఆహారం తిని, ఆనక 24 అంగుళాల పొడవున్న ఓ కత్తిని బోల్డు మంది చూసేవారి ముందు అవలీలగా గుటకలు వేస్తూ గుటుక్కున మింగేశాడట. ఈ యువకుని వయస్సు 75 ఏళ్ళట. ఏం? డబ్బయ్యేళ్ళవాడు యువకుడు కాడా?

ముందు జాగ్రత్త!

అయ్యో! జనులారా, నా భార్య ఎలాగో కారు డ్రయివింగ్ లైసెన్సు సంపాదించింది. ఎంత చెప్పినా కారు రోడ్డు మీద నడపడానికి కృతనిశ్చయురాలయ్యింది. ఇన్నాళ్ళూ కష్టపడి నా ఇంటి కాంపౌండులోనే ఆపగలిగా. ఇక నా తరంకాదు. ఆమె కారు క్రింద పడిన వారికిగాని, అటువంటివారి ఆస్తికిగాని చేసిన నష్టానికి గాని ఎటువంటి బాధ్యతా లేదని పత్రికాముఖంగా ప్రకటిస్తున్నాని విస్కాన్సిన్‌కి చెందిన హెన్‌పోర్ట్ నగర్ నుంచి వెలువడే ఓ పత్రికలో ఓ భర్త ఆర్తనాదం చేశాడట. పాపం!

ఏడున్నర అంగుళాల ఎలనాగ!

ఇండియానాకు చెందిన 20 ఏళ్ళ జాండిల్లిన్ అనే అమ్మాయి కిప్పుడే ఏడడుగుల ఏడు అంగుళాల పొడుగు మనిషిలా ఎదిగిపోయిందట. ప్రపంచంలోనే ఇంత పొడుగైన మహిళలు లేరట. తానింకా ఎదిగిపోతానేమోనని భయపడుతోందట ఆమె. ఇంకా ఎంత ఎదగాలో ఏమో! అని సైకియాట్రీ చేస్తున్న వారితో నిష్కోణంలో వివరిస్తూ ఉండటమే.



14 ఏళ్ళ పట్టభద్రురాలు— పరీక్షతప్పిన తండ్రి!

కలకత్తా విశ్వవిద్యాలయం వారు జరిపిన 1979 సెప్టెంబరు బి. ఏ. పరీక్షలలో బసీఫాక్ - అనే అమ్మాయి తన పద్నాలుగవ ఏట ఉత్తీర్ణురాలయిందట. ఆమె తండ్రి 47 ఏళ్ళ కాశినాథ్ అప్పటికి గత 25 సంవత్సరాలుగా బియ్యే పరీక్షలు రాస్తూ, ఆ ఏడు కూడా రాసి రివాజుగా ఫెయిల్ అయ్యాడట.

విడాకులిస్తే పౌర సభ్యత్వం రద్దు!

చైనాలో విడాకులు తీసుకున్న పురుషులు కమ్యూనిస్టు పార్టీలోని సభ్యత్వం పోగొట్టుకొన్నట్టేనట. అనగా పార్టీలోని సభ్యత్వం భార్య చేతిలో ఉంటుందన్న మాట! అడ్డనరాదు.

ఎక్స్‌రే—కాన్సర్!

కాన్సరు వ్యాధి రావడానికి ఉన్న నూటొక్క కారణాలలో తరుచు ఎక్స్‌రే తీయించుకోటం కూడా ఒక కారణమని అమెరికా వైద్యశాస్త్ర నిపుణులు అభిప్రాయపడుతున్నారట. శరీరంలో ఆ ఎక్స్‌రే కిరణాలు తరచూ పడటం వల్ల కూడా కాన్సరు వచ్చే ప్రమాదముందని వైద్య శాస్త్రం అనుమానిస్తోందట— రోగం రావడానికవి కారణం శరీరంలో ప్రాణముండడమే కాని మరి ఒకటి కాదని ఓ జ్ఞాని అభిప్రాయం.

చేస్తే తప్పులేదు కాని చూస్తే తప్పు!

కాలిఫోర్నియాలోని రిపబ్లిక్ బీచిలో ఆడమగా గుడ్డలిప్పుకుని దిసమొలలతో సముద్ర స్నానం చేస్తారట. దీనికి పోలీసులు గాని, వేరెవరూ గాని అభ్యంతరం పెట్టరట. ఏమో! అలా దిసమొలలతో స్నానం చేస్తున్నవారిని చూసే వారిని పోలీసులు అరెస్టు చేస్తారట— బాగు బాగు.

హత్యకి కారణమైన అక్రమ సంబంధం

ఇడప్పాడికి చెందిన పళనియప్ప అనే అతని భార్య 45 ఏళ్ల పళనియమ్మ అదేవూరుకు చెందిన 50 ఏళ్ళ కుళ్ళైవెడి అనే మందరుణ్ణి ప్రేమించి, అతనితో లేచిపోయి, ఓ ఆర్నెల్లు సంసారం చేసి, చివరికి పళనియప్పవద్దకు వచ్చిందట. కుళ్ళైవెడి ఆమెను తిరిగి తనతో రమ్మని ప్రతిసారీ, రాలేనన్న కోపంతో దారికాచి, కొడవలితో నరికి చంపేశాడట.

ఫాలాక్షుని డైరీ

మూడో కన్ను!

మనకంటికి కనుపించే రెండు కళ్లేగాక, కొంత మందికి మూడో కన్నుకూడా వుంటుందనీ, అయితే అది మిగతా రెండు కన్నులలాబయటకు కనబడదనీ, శరీరంలో ఏదో ఒకభాగానికి ఆ చూసేశక్తి ఉంటుందని యిటీవల విజ్ఞానులే ఒప్పుకుంటున్నారట. జపానుకు చెందిన 12 ఏళ్ల నయూరీటనాకా అనే అమ్మాయి తన కళ్లకు గంతలు కట్టుకుని ఏదైనా చదవ గలదట. ఆటలు ఆడగలదట. టెలివిజను చూడగలదట. బోర్డుమీద ఏది రాసినా చదవగలదట. తనకుముక్కు ఎడమభాగంలో బుగ్గ ప్రక్కగా వో కన్ను ఉన్నట్లని పిస్తుందని ఆ భాగంద్వారా తాను చదువగలననీ, చూడగలననీ ఆమె అంటుందట. ఆమె చెప్పినభాగంమూస్తే చదవలేదట. చూడలేదట. త్రినేత్రి అనచ్చా!

చీర కొనలేదని ఆత్మహత్య!

మాంగుప్పై గ్రామానికి చెందిన 25 ఏళ్ల షణ్ముగం భార్య 22 ఏళ్ల రంగమ్మ మొన్న దీపావళి పండుగకు తానుపుట్టింటికి వెళ్తాననీ, వో కొత్త చీర కొనిపెట్టమనీ భర్తనుకోరితే, చీర కొనడానికి డబ్బు లేదని, పండుగకు పుట్టింటికివెళ్లి రమ్మనమని అన్నాడట. దాంతో ఆమెకు జీవితం మీద విరక్తి కలిగి సరే అని పుట్టింటికి బయలుదేరి, మధ్యమార్గంలో వో బావిలో తన రెండేళ్ల పిల్లాడినివడేసి, తాను కూడా దూకేసిందట. పండుగకు అత్తింటికి వెళ్లిన షణ్ముగం తన భార్య అక్కడ కసలు రాలేదని తెలుసుకుని, పూరంతాగా వెతికితే చివరికారెండు శవాలూ బావిలో తేలుతూ కనుపించాయట. రంగమ్మఅయిదు నెలల గర్భిణిట.

ఆత్మహత్యకు దారితీసిన విరక్తి!

మధురకు చెందిన పూర్యంబి గ్రామంలో 30 ఏళ్ల శకుంతల భర్త వేరే ఒకామె నుంచుకుని, ఆమె ఇంట్లోనే ఉంటున్నాడట. దీపావళి పండుగకు డబ్బు లివ్వమని ఆమె అడిగితే వో యాభై యిచ్చి దాంతోనే సర్దుకోమన్నాడట. దాంతో ఆమెకు జీవితం మీద విరక్తి పుట్టి తన కొడుకు 13 ఏళ్ల బాలసుబ్రమణ్యానికి, 8 ఏళ్ల కూతురు పంకజానికు, 5 ఏళ్ల నాగరాజనుకు విషం యిచ్చి చంపి, తాను త్రాగి చనిపోయిందట. ఆటలకు పక్కవీధికిపోయిన రెండేళ్ల రాజేంద్రన్ మాత్రం చావు తప్పించుకున్నాడట.

వింత కోర్కె!

లండనులో టాప్సన్ అనే వో విజ్ఞాని భార్య కాథరిన్‌కు విపరీతమైన గుండెజబ్బుట. నాలుగోసారి వైద్యం కోసం ఆసుపత్రిలో చేరిన ఆమెకు జీవితేచ్ఛ నశించి మరణేచ్ఛపుట్టి తనభర్తను తన సుఖం పైమని శతవిధాల వేడుకొందట. ఆసుపత్రిలో వో కుర్చీలో తనను కూర్చోపెట్టి, ప్రార్థనచేసి, ఆనక నేరుగా తనగుండెలో దిగేలా కత్తితో పొడవాలనీ, ఆనక తనను ఎత్తి మంచంమీద పడుకోబెట్టి కత్తితో పొట్టలో పదుసార్లు పొడవాలనీ ఆమె తన భర్తను కోరిందట. టాప్సన్ అదే విధంగాచేసి, ఆతేస్తయి విచారించబడ్డాడట. టాప్సను నిరపరాధి. అతడు తన భార్య చివరి కోర్కె యథాతథంగా తీర్చాడు. అని జడ్జిగారు తీర్పిచ్చారట! లక్కీఫెలో!

బందిబ్రతుకు భరించని చీమ!

మనిషి సంఘ జీవోచ్ఛ అని బోర తడి ఆరి పోయే వరకూ చాటుతాంగానీ, మనిషికన్నా చీమ ఎక్కువ సంఘ జీవట. చీమను విడిగా గనుక ఉంచితే అది ఆహారాన్ని విసర్జించి, ప్రాణత్యాగం చేస్తుందట. అలాగే సముద్రంలో కొన్ని రకాల చేపలు కూడానట. వాటిని తీసి విడిగా పెట్టి పెంచజూస్తే అవి నిద్రాహారాలు మాని ప్రాణ త్యాగం చేస్తాయట. చీమ. కనీసం మరో అరడజను చీమలేనా లేకపోతే గంగవెర్రులెత్తిపోతుందట.

సామెతల కధలు

నీకు రెండు నాకు మూడు

ఒకానొక గ్రామంలో ఒకప్పుడు పేద దంపతులుండేవారు. వారు భిక్షాటనంతో జీవించేవారు. ఆ గ్రామంలోని వాళ్ళు వాళ్ళ శక్తి కొలది తలొక గుప్పెడు బియ్యం పెట్టేవారు. అతడు తిరిగి వచ్చిన తరువాత, అతడి భార్య, వండి వార్చి పెట్టేది. అలా వాళ్ళ సంసారం గడుపుతున్నారు. ఆ గ్రామంలో కూడ, వాళ్ళంటే అందర్కూ చాలా ఆదరంగా ఉండేవారు.

ఒకనాడు, ఆ భార్యా భర్తలను ఆ గ్రామంలో ఒకరు భోజనానికిపిల్చారు వాళ్ళు అట్లు పెట్టారు. అట్లు తినటం, ఆ భార్యాభర్తలకు అదే మొదటిసారి. అట్లు వాళ్ళకు చాలా బాగున్నాయి. అతడి భార్య 'అట్లు' ఎలా చేస్తారో అడిగి తెలుసుకున్నది కూడాను. ఇంటికి తిరిగి వచ్చిన చాలా సేపు వరకూ, ఆ భార్యా భర్తలు అట్లను గురించే మాట్లాడుకున్నారు. వాళ్ళు అట్లు వేసుకుని తినాలనుకున్నారు.

అతడు మరునాడు భిక్షాటనం చేసి తెచ్చే బియ్యంతో పాటు, కొద్దిగా మినుములు కూడ తెచ్చాడు. ఆ రోజు ఆమె వాటిని నానబెట్టింది. మరునాడు అతడు ఉదయం మామూలు ప్రకారం భిక్షాటనాని కెళ్ళాడు. ఆమె వాటిని రుబ్బి, అట్ల పిండిని తయారు చేసి, అట్లు వేసింది. ఆ పిండి అయిదు అట్లకే సరిపోయింది. అట్లు వేస్తుండగా, అతడు భిక్షాటనం నుంచి తిరిగొచ్చాడు. రెండు పళ్ళాలు దగ్గర పెట్టుకుని, ఒకొక్క దానిలో రెండు చొప్పున అట్లు ఉంచింది. అయిదో అట్టు పెనం మీద ఉండగా అతడు వచ్చి కూర్చొన్నాడు. అది ఆఖరి అట్టు. వేయటం పూర్తి అయ్యింది. దానిని ఆమె తన పళ్ళెంలో వేసుకొన్నది. అది అతడికి యిష్టం లేదు. అట్లంటే యిద్దరకూ ఎంతో యిష్టం. దాన్నితుంచి చెరిసగం చేసుకుంటం ఇద్దరికీ యిష్టం లేదు.

"నేను కాళ్ళు బలపాలు కట్టేటట్టు తిరిగి తిరిగి, బియ్యమూ, మినుములూ తెచ్చాను. కాబట్టి, నీకు రెండూ నాకు మూడు"

"మీరు వాటిని తేగానే సరిపోయిందా! వాటిని నానపెట్టి... చేతులు బొబ్బలెక్కేటట్టు రుబ్బి...కష్టపడి, అట్లు వేశాను... కాబట్టి, మీకు రెండూ, నాకు మూడూ"

అలా వాళ్ళ తగాధా ప్రారంభమయ్యింది. ఎటూ తెగలేదు. చివరకు అతడు "మన యిద్దరం కళ్ళూ, నోరూ మూసుకుందాం. ఎవరుముందుగా కళ్ళుతెరుస్తారో, నోటితో మాట్లాడతారో, వాళ్ళకు రెండు, అలా చేయనివాళ్ళకు మూడు" అన్నాడు.

ఆమె ఆ షరతుకు ఒప్పుకొన్నది. ఆ అట్లు ఒక గిన్నెలో పెట్టి మూత పెట్టింది. ఇంటి లోపల గడి వేసుకున్నారు. ఇద్దరూ చెరొక మూలా, పడుకున్నారు.

ఒకరోజు గడిచింది. రెండో రోజూ గడచింది మూడురోజులు పూర్తి అయినాయి ఇద్దరూ వారి వారి పట్టుదలను వదల్లేదు. అలాగే పడుకున్నారు మూడు రోజులూ అతడు భిక్షానికి రాకపోయేటప్పటికి, ఆ గ్రామంలో వాళ్ళకు ఆశ్చర్యమేసింది. కొందరు వంట్లో బాగా లేదేమో ననుకున్నారు. కొందరు ఊరుకెళ్ళారేమో ననుకున్నారు. అలా రకరకాలుగా అనుకుంటూ, బాగా తెల్సినవాళ్ళు, వాళ్ళ యింటికి వచ్చారు. "తలుపులకు బైట తాళం పెట్టిలేదు. కాబట్టి ఎక్కడకీ వెళ్ళుండరు." అనుకొని తలుపు తట్టారు. లోపల గడి వేసుందని తెల్సుకున్నారు. ఈ బైట సందడికి కూడ, ఆ భార్యాభర్తల యిద్దరిలో ఎవ్వరూ కదలేదు, మెదల్లేదు.

అక్కడ గుమిగూడిన వారికి ఆశ్చర్యమేసింది. లోపల వాళ్ళకేమైనా అఘాయిత్యం జరిగిందేమోనని కొందరు భయపడ్డారు కూడాను. అందరూ కూడ బలుక్కొని తలుపు బలవంతంగా తెరచారు. లోపలకు వెళారు. చూస్తే యిద్దరూ చెరొక పక్క శవాలలా పడుకున్నారు. కదలరూ, మెదలరూ.


వాళ్ళంతా వాళ్ళు చనిపోయారనే నిర్ణయానికొచ్చారు. ఇద్దరూ ఒకేసారి పోయినందుకు వారిని పుణ్యదంపతులుగా పరిగణించారు. వారిద్దరకూ, ఎవ్వరూ లేరు కాబట్టే, అందరూ కల్సి దహన సంస్కారాలు చేయాలనుకొని చందాలు పోగుచేసారు. దానికి కావల్సిన సామగ్రి అంతా కొనుక్కొచ్చారు.

ఇద్దర్నీ, చెరొక పాడిమీద ఉంచి శ్మశానానికి మోసుకెళ్ళారు. చితిపేర్చి, చితిపై పెట్టి దహనం చెయటానికి అగ్నిని అంటించారు. వేడికి తట్టుకోలేక, ముందుగా అతడు "నాకు రెండు చాలు ... నాకు రెండు చాలు" అంటూ అరిచాడు. వెంటనే ఆమె "నాకు మూడు ... నాకు మూడు .." అంటూ లేచింది.

ఆ అరుపులకు, చచ్చిన వీళ్ళు దెయ్యాలయ్యారని భయపడి శ్మశానానికి వచ్చిన వారు పారిపోయారు. ఒకడు మాత్రం భయపడక, వాళను "నీకు రెండు... నాకు మూడు... ఏమిటిదంతా" అని అడిగాడు. ఆ భార్యభర్తలు అంతా వివరంగా చెప్పారు.

అందరూ తిరిగి ఆ గ్రామంలోకి వెళ్ళారు. అసలువిషయం తెల్సి అందరూ నవ్వుకున్నారు. వాళ్ళకు "నీకు రెండూ...నాకు మూడూ" భార్యభర్తలని పేరు పెట్టారు.

— పద్మావతి గంగాధర్



అవీ.........ఇవీ.........అన్నీ

పాకిస్తాన్ క్రికెట్ జట్టుతో ఆడే టెస్టు పోటీలలో భారత జట్టుకు నాయకునిగా ఎన్నికైన సునీల్ మనోహర్ గవాస్కర్.

చక్రపాణి అవార్డు

హైదరాబాద్ 'యువ' పబ్లికేషన్సు వారుఏర్పాటు చేసిన ఉత్తమకథకు చక్రపాణి అవార్డు తెనాలి యువలేఖ్వరరు, రచయిత అయిన ఎస్. డి. సౌజన్య 'శిలాక్షరాలు' అన్న కథకు లభించింది. యువసంస్థ వారు యీ ఏడాది యీ ప్రథమ బహుమతితో పాటు 5 కథలకు బహుమతులు యిచ్చారు. సౌజన్య అసలు పేరు ఎస్. డి. నఫీజుద్దీన్—నవలలు, నాటకాలు, కథలు అనేకం సౌజన్యపేరుతోనే వ్రాశారు.

[అం. ప. వి.]

సాయీబాబాకూడా దేవుడేనా ? ఉన్నదేవుళ్ళు చాలకనా? (సందేహ నివృత్తి)

రచన: కీ. శే. బాపట్ల హనుమంతరావుపంతులు గారు. 48 పేజిలు, వెల రు. 8 లు. ప్రతులకు: శ్రీ బాపట్ల వెంకటపార్థసారథి, సాయీనిలయం, చెరుపు [పోస్టు], గుంటూరు జిల్లా—522173

మహిళ

రెండువందల పేజీలకు పైగా వున్న 'మహిళ' స్త్రీల మాసపత్రిక దీపావళిసంచిక మా కార్యాలయం చేరింది. ఇందులో కథలు, రంగుల బొమ్మలు యితర శీర్షికలతోపాటు శరత్‌బాబు కోరల్ నవల అనువాదం కూడావున్నది. వెల: 7 రూపాయలు. ప్రతులకు: 329, నేతాజీరోడ్, తిరుపతికి వ్రాయ వచ్చును.

ఈతరం పాటలు

నటరాజ కళా నికేతన్, ఎల్లారెడ్డి పేట—505303 వారు అంతర్జాతీయ బాలల సంవత్సరం సందర్భంగా ప్రచురించిన ఈ పుస్తకం 12 పేజిలు, వెల రు. 25 పైసలు. ప్రతులకు ప్రచురణకర్తకు వ్రాయాలి.

చెత్తకుండి

నాటిక. రచన: శ్రీ ఎం. బాష. 16 పేజిలు. అమూల్యము. ప్రతులకు, వివరాలకు రచయిత పేర, నవీన భారతి నిలయం, జనతా లేబరేటరీ, పిడుగురాళ్ళ—522413 కి వ్రాయవచ్చు.

ఆత్మవంచన

స్త్రీ పాత్ర లేని నాటిక: రచన: శ్రీ మద్ది బోయిన పార్థసారథి. 36 పేజిలు, వెల రు. 2.50. ప్రతులకు: రచయిత పేర, ఇం.నెం. 5—4—26, తహసీలు ఆఫీసు దగ్గర, నిజామాబాద్— 503001.

నడిరేయి నగరం

కవితాసంపుటి. రచన: శ్రీ శాంతినారాయణ. 66 పేజిలు, వెల నాలుగు రూపాయలు. ప్రతులకు: శ్రీమతి ఎస్. విమల, ఉడేగోలం [పోస్టు] రాయదుర్గ్ తాలూకా, అనంతపూర్ జిల్లా, లేక రాయలకళాగోష్ఠి, చౌడేశ్వరి స్ట్రీట్, అనంతపురం.

రసమంజరి

సాహిత్య వ్యాస సంపుటి అయి రసమంజరి 106 పుటలు మా కార్యాలయం చేరింది. రచయిత అకుల వెంకటసానకేశ్వరరావు. ప్రతులకు రచయిత పేర నగరం రేపల్లె తాలూకా, గుంటూరు జిల్లాకి వ్రాయాలి. వెల ఏడున్నర రూపాయలు.

పోస్టు అండ్ టెలిగ్రాఫ్స్ శాఖ వారు విజయవాడలో జరిపిన నాటికల పోటీలో ప్రదర్శించిన 'ప్రభంజనం' అన్న నాటికకు రచనతోపాటు మూడు బహుమతులు లభించాయి. అంతేగాక దీని రచయిత ఇ. ఆర్. డి. రాములు యిందులో విలన్‌గా నటించి దానికికూడా ఉత్తమ బహుమతి పొందడం విశేషం.

పంచాంగ దర్పణం

శ్రీ తనికెళ్ళ వెంకటసూర్య నారాయణ సిద్ధాంతి రచన. వెల రెండున్నర రూపాయలు. పుటలు 104. ప్రతులకు రచయితపేర కొత్తపట్నం. పార్వతీపురం తాలూకా, విజయనగరం జిల్లాకి వ్రాయాలి.

Printed and Published by S NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street,

నిరంతర అన్వేషణ. కఠిన పరీక్షలు అతి సూక్ష్మత. ఉత్కృష్టమైన పనితనం – వీటి సమన్వయంతో పాటు చౌకైనవి కూడాను మా వస్త్రాలు. ఇవన్నీ ఉంటే తప్ప మా వస్త్రాలకు ఎస్ కుమార్స్ చిహ్నం లభించదు మా వస్త్రాల ప్రతి మీటరుపైనా ఈ చిహ్నం కోసం, చీరల కొంగు కోసం, మా సంతకం కోసం తప్పక చూడండి. ఇవే మీ నమ్మకానికి దృష్టాంతం మీరు ఎస్ కుమార్స్ వస్త్రాలు కొంటే నాణ్యతకు నాణ్యత, లాభానికి లాభం మరి!



ఎస్.కుమార్స్®

'టెరీన్' సూటింగ్స్, షర్టింగ్స్, చీరలు మరియు 'టెరీన్' వోర్స్టెడ్ సూటింగ్స్.

"నిరంజన్," 99, మెరీన్ డ్రైవ్, బొంబాయి 400 002

అతి ఉన్నతమైన నాణ్యత అతి తక్కువ ధరకు

మా వస్త్రాల్లో ప్రతి మీటరూ ఈ ఉత్కృష్టమైన గౌరవ చిహ్నానికి ప్రతీక!



Sista's-SK-846 B/79 Tel

ప్రశాంతతకి సమయం... విశ్రాంతికి సమయం. వాటి ప్రతిరూపమే

హెచ్ ఎమ్ టి గడియారాలు

హాయిగా గడిచే ఆ క్షణాలు. మీ అంతట మీరే, ఒంటరిగా. మీవే అనిపించే ఆ అమూల్య క్షణాలు. అందమైన ఆభరణాలలా మలచబడ్డ హెచ్ ఎమ్ టి గడియారాలతో. సునిశితంగా రూపొందించబడ్డవి. ప్రతి క్షణం మధురంగా నడుస్తుంది. సంవత్సరాల తరంబడి మీకు అండగా నిలుస్తాయి.

హెచ్ ఎమ్ టి గడియారాలు.

* 17 మరియు 21 జ్యూవెల్స్
* జల-నిరోధకాలు
* పారాషాక్
* యాంటీ-మాగ్నెటిక్



మార్కెటింగ్ డివిజన్



రాష్ట్రమునకు టైమును సూచించువారు

మీకోరికకై నిరీక్షిస్తూ వుంటాం
మాగడియారాల శ్రేణితో ప్రతిక్షణం